

JYOTI MAY 1984
Regd. No. H/S 73
With a new exclus
Super Silky fin
VIMAL
A RELIANCE PRODUCT
అందమైన ఖాషలు ఎన్నెన్నో
కటి.
చీరలు
జార్జెట్ • షిఫాన్



పరీక్షల సమయమా? కష్టపడి చదివే సమయం...

పూర్తిగా ఆరోగ్యంగా ఉండాల్సిన సమయం,
కాంప్లాన్®
తీసుకోవలసిన సమయం.

కేవలం కాంప్లాన్®లోనే అతనికి అవసరమయ్యే అధిక పోషణనిచ్చే 23 కీలక ఆహార పదార్థాలున్నాయి.

పిల్లలు బాగా ఆరోగ్యంగా ఉండటం అవసరం, అది మరి వాళ్ళు పరీక్షలకి చదువుతున్నప్పుడు మరీ అవసరం. అందుకే మరి తల్లులకు తెలుసు పరీక్షల సమయం అంటే కాంప్లాన్ తీసుకోవలసిన సమయం అని.

ప్రోటీన్లు, హుటా హుటీగా పెరుగుదలకు తోడుపడే పోషక పదార్థాలు. కాంప్లాన్ పాళ్ళకి సర్వోత్తమమైన ప్రోటీన్లతో బాటే 22 అత్యావశ్యకమైన యితర పోషక పదార్థాలు యిస్తుంది–పెరిగే వయస్సులోని పిల్లలకి యివి అవసరం అవుతాయి.

గుర్తుంచుకోండి. కాంప్లాన్, డాక్టర్లు ఎక్కువగా సిఫార్సుచేసే ఆరోగ్యబద్ధమైన ఆహారం.

కాంప్లాన్, చాక్లెట్, ఏలక్కాయ-కుంకుమ పువ్వు, స్ట్రాబెరీ సువాసనలలోనూ, ప్లెయిన్ (సాదా)గా కూడానూ దొరుకుతుంది.



కాంప్లాన్®—సంపూర్ణంగా ఆరోగ్యబద్ధమైన ఆహారం

స్థాపకుడు
వి.వి. రాఘవయ్య

జ్యోతి

మేనేజింగ్ ఎడిటర్
లీలావతి రాఘవయ్య

సంపుటి 22 మే 84 సంచిక 4


ఇదీ వరస...

ఈ నెల నవలానుబంధం

వెన్నెల ముగ్గు

ఎమ్. హరా

జ్యోతి. పి.బి.నెం. 1824, హైదరాబాద్-20. ఫోన్. 61180





ఉత్తరాలు

రక్తాక్షిలో 'రాక్షసుడు' పాఠకులు పలుకుతున్న స్వాగతం

ఎడిటర్ గారికి,

ఈనెలనుంచీ ప్రారంభమయిన మా అభిమాన రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌గారి సీరియల్ "రాక్షసుడు" పేరుకు తగ్గట్లుగా భయంకరంగా ప్రారంభమయింది. ఆ రాక్షసుడి వర్ణన నిజంగా రాక్షసత్వాన్ని కళ్ళముందు కనిపించేలా చేస్తూంది.

"కష్టాలూ-చుట్టూ ఉండే రాక్షస మనస్తత్వాలూ-మోసం చేసిన మిత్రులూ, ఆఖరి క్షణంలో ఆదుకున్న శత్రువులూ-వాళ్ళవల్ల అంగుళం దూరం వరకూ వచ్చి వెళ్ళిపోయిన అపాయాలూ- పస్తు లున్న రోజులూ, నిద్రలేని రాత్రులూ-అన్నీ కలిసి ఆతడి కాఠిన్యాన్నిచ్చాయ్!"

ఎంత చక్కని కారక్టరైజేషన్!

అలాగే నిజాల్ని పచ్చిగా రాయటంలో వీరేంద్రనాథ్ సాటిలేనివారని ఈ వాక్యాలు ఋజువు చేస్తున్నాయ్.

"తుడవకు ఆ పక్కు! వంటిమీద ఆ రక్తం అంటుకుని వుంటేనే మంచిది-"

"దీనికసలు బుద్ధిలేదు. అంత పట్టిగ్గా తిరగటం ఎందుకు?"

"నీ చెల్లెలు ఎవడితోనో హోటల్లో-"

నవల మొదట్లోనే రకరకాల పాత్రలూ, వివిధ మనస్తత్వాలూ. ఈ నవల మరొక "డబ్బు డబ్బు డబ్బు"లా విజయవంతం అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అద్భుతమైన రచనలందిస్తున్న జ్యోతికి యండమూరికి నా హృదయ పూర్వక అభినందనలు.

శారద, హైదరాబాద్.

జ్యోతి ఏప్రిల్ నవలానుబంధం 'హోరు' చదివాను.


నగ్న జీవితం - మనుష్యుల్నేకాదు మన సుల్ని, మల్లెల్ని-మంటకలుపుతున్నది. సుభద్ర తాలూకు స్త్రీత్వం సముద్రపు అంచుల్లో-వెన్నెల నురగల్లో రెక్కలు విప్పుకునీ, సుధాకరం సమక్షంలో చలనం మరిచిపోయిన చక్రంలా తుప్పుపట్టి, అస్తిత్వం కోల్పోయి జీవితాన్ని ఎండ తాకని కల్పనలో......

బావుంది! అద్భుతంగా సుభద్రను, ఆమె మనస్థితినీ అద్దం పట్టిన శాస్త్రిగారూ- మీనుంచి మరిన్ని మంచి రచనలు ఆశించకూడదా నాలాంటి పాఠకులు?

చంద్ర (ఆర్టిస్ట్) హైదరాబాద్

డియర్ సర్,

థీర్స్ టు అవర్ ఫేవరేట్ రైటర్ శ్రీ యండమూరి. ఆయన నూతన రచన ప్రచురిస్తున్నందుకు మీకు మా అభినందనలు! ఎన్నో రోజులనుంచీ మమ్మల్నందర్నీ ఊరిస్తూ ఊరిస్తూ ఇప్పటికి ప్రచురణ మొదలు పెట్టేరు. మాలాటి



దాహం తీర్చే
తీరైన ఆతిథ్యం
దాహం వేస్తే
నేను కోరేది లిమ్కా
మనసైన నిమ్మలోని ఆ సువాసన
లిమ్కాలోని ఐసోటానిక్ లవణాలు దాహం తీరుస్తాయి
లిమ్కా పానం బలే మజా
కారణాలెన్నో
ఉన్నాయి తెలుసా
దాహంతో
యిక-సంతోషం
లిమ్కా, సూక్ష్మక్రిములేమీ లేని పానీయం. ఎంతో శుభ్రం
దాహంతో
యిక-ఆరోగ్యం
లిమ్కా
నిమ్మ కాయ నీరులా మజా నివ్వగల పానీయం
లిమ్కాలో వుంది విటమిన్ సి
ADEUS/PE/L/4-84

పాఠకులకి ప్రతివిషయాన్ని విపులంగా వివరించే రచనలంటే మా కిష్టం. ఈ 'రాక్షసుడు' మాకేం చెప్పబోతున్నాడో! వెల్‌కం టు ది సీరియల్! ఐతే మా యింటికి యండమూరి వ్రాసే మరో నవల చేరబోతోందన్నమాట! ఈసారి రచన మానవతా విలువల గురించి రాస్తున్నట్లుగా అనిపిస్తోంది. ఆయన కలానికి లొంగనిది లేదేమో! సార్-ఈ నెలనుంచీ నేను మీ సబ్‌స్క్రైబర్‌గా చేరదలిచాను. దయచేసి ఏం చెయ్యాలో, వివరాలు పంపగలరా? శ్రీ యండమూరి వీరేంద్రనాథ్‌కి మా ఫామిలీ అందరి శుభాకాంక్షలు తెల్పండి.

ఆర్. వసుంధరా శ్రీనివాస్,
రాజమండ్రి.

జ్యోతికి మా థాంక్స్...ఈ మధ్య శ్రీ వీరేంద్రనాథ్ రచనలలో మాకు అన్నిటి కన్నా నచ్చిన "డబ్బు టు ది పవరాఫ్ డబ్బు" తరువాత మళ్ళీ "రాక్షసుడు" విపరీతంగా ఆకట్టుకుంది ఆరంభంలోనే. అని రాయడానికి ఏ మాత్రం సందేహం లేదు. సీరియల్ ఆసాంతం పాఠకులలో ఉత్సుకత రేకెత్తించడం వీరేంద్రనాథ్ విశిష్టత! 'డబ్బు' నవలని మించిన నవల అవుతుందని నా హామీ! మీరే మంటారు? దేశం, సంఘం అంటూ గుండెలు బాదుకునే రచనలన్నిటికన్నా కంటిముందున్న పచ్చి నిజాల్ని రంగులు రుడిచేసి మన కంటిముందు చూపగల ఆయన కొత్త సీరియల్ ఇది వరకటి రచనలకన్నా ఎన్నో అంతస్తులు పై దగగలదని నా విశ్వాసం. మరోసారి నా ప్రగాఢ అభినందనలు అందుకోండి సార్.

సి. హెచ్. విజయ్‌భాస్కర్, విశాఖ-2.

ఉత్తర రైల్వే జంక్షన్

ఎడిటర్‌జీ,

"జ్యోతి" (మంత్లీ)లో మీరు ప్రచురించే "రైల్వే జంక్షన్" రచన శ్రీ "ఘండి కోట బ్రహ్మాజీరావు" గారిది ఆయన వృత్తిరీత్యా రైల్వే ఇంజనీర్ కాబట్టి రైల్వేకి సంబంధించిన సాంకేతిక మాటలు వాడడం జరిగింది. ఈయన వ్రాసిన చాలా రచనలలో రైల్వే వాడుక పదాలు చాలా కనపడుతూండడం వలన "రైల్వే జంక్షన్" నవల కూడా ఘండి కోట బ్రహ్మజీరావుగారిదే అని నా భావన! వి. సీతాదేవి, బి.ఏ, ఖమ్మం.

ఎడిటర్‌గారికి,

రైల్వే జంక్షన్ సీరియల్ రచయిత శ్రీ చందు సోంబాబు. సీరియల్‌లో కొంచెం సెక్స్ ఎక్కువగా ఉన్నదనిపిస్తుండటం వలన అలా అనుకొంటున్నాము.

కుమార్, ఆసిఫాబాద్.

డియర్ ఎడిటర్,

మన మాస పత్రికలో ప్రచురితమవుతున్న రైల్వే జంక్షన్ రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తిగారు. ఈ తరహా నవల్లో ఆయన బాగా రాయగలరు.

శైలజ, గన్నవరం.

జ్యోతి సంపాదకులకు,

"రైల్వే జంక్షన్" సీరియల్ రచయిత-ప్రసిద్ధ కథా రచయిత శ్రీ రాజారామ మోహనరావు. ఆయనకు రైల్వేలో ఉద్యోగం. నవలలో ఆ రైల్వే వివరాలు

ఆయన కర్తృత్వాన్ని పట్టిస్తున్నాయి.

ఆర్. కృష్ణచైతన్య, రాజమండ్రి-లీ,

డియర్,

రైల్వేజంక్షన్ సీరియల్ రెండోభాగం చదివాను. ఇది తప్పకుండా మా అభిమాన సంచలన రచయిత శ్రీ యండమూరి వీరేంద్రనాథ్ రచన. ఒక కొత్త విషయాన్ని శ్రీ వీరేంద్రనాథ్ చర్చించినంత కూలంకషంగా తెలుగులో మరే రచయితా వ్రాయలేరని మా నమ్మకం.

లక్ష్మణరావు, సుశీల, సురేంద్ర, ఆదోని.

సంపాదకులకు,

మా అభిమాన పత్రిక జ్యోతిలో వస్తున్న "రైల్వేజంక్షన్" రచయిత్రి శ్రీమతి సి. ఆనందారామం.

కె. రామకృష్ణారావు, గుంటూరు.

డియర్ మేడమ్,

మీ మాస పత్రికలో "రైల్వేజంక్షన్" సీరియల్ రాసినవారు మా అభిమాన రచయిత శ్రీ ఎన్. ఆర్. నంది. (నంది నాగేశ్వరరావుగారు) అని అనుకుంటున్నాను.

ఎందుకంటే ఆయన రైల్వేలో పని చేశారు. అందువల్లనే కథలో వాడిన రైల్వేలకు సంబంధించిన పదాలు సరిగ్గా వాడారు.

శ్రీమతి ఎ. సావిత్రి, విశాఖపట్నం.

మీ (మా) జ్యోతిలో వస్తున్న రైల్వే జంక్షన్ రచయిత ఎర్రంశెట్టిశాయి. ఆయన రైల్వేలో పనిచేస్తున్నారు కనుక ఆయనే వ్రాస్తున్నారని నా నమ్మకం.

వెంకటేశ్వరరావు, ఖమ్మం.



శ్రీ కె వి భాస్కరరావు


ఆంధ్రా బ్యాంక్ పి. ఆర్. ఓ.గా ఇంతవరకూ వ్యవహరిస్తున్న శ్రీ కె. వి. భాస్కరరావు అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా పదవీ బాధ్యత స్వీకరించారు.

ఆంధ్రాబ్యాంక్‌లో చేరడానికి ముందు శ్రీ భాస్కరరావుగారు స్టేట్ ఇన్‌ఫర్మేషన్ డిపార్టుమెంటు డిప్యూటీ డైరెక్టర్‌గానూ, ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఫర్మేషన్ ఇన్ ఛార్జిగానూ, ఆల్ ఇండియా రేడియోలో ప్రెస్ఇన్‌ఫర్మేషన్ బ్యూరోలోను, మినిస్ట్రీ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్‌లో ప్రెస్ సెన్సారింగ్ యూనిట్‌లోనూ పనిచేశారు.

వివిధ సాంస్కృతిక సంస్థలకి ఆయన ఆత్మీయుడు, అనర్గళ వాగ్ధాటి పటిమకి సభాసమ్రాట్ బిరుదు పొందేరాయన.



నోటి దుర్వాసన పోగొట్టుకోండి...
దంత క్షయాన్ని ఎదుర్కోండి.
Colgate
DENTAL CREAM
Colgate
STOPS B
కోల్గేట్ తాలూకు నమ్మకమైన
ఫార్ములా మీ నోటి శ్వాస
శుభ్రంగా, తాజాగా వుండేలా
చేస్తుంది...
మీ పళ్లు ఆరోగ్యంగా,
దృఢంగా వుండేలా చేస్తుంది.
ఎలాగో చూడండి:
మీ పళ్లలో ఇరుక్కుపోయిన ఆహారపు తునకల్లో దుర్వాసన
దంతక్షయం కలిగించే సూక్ష్మజీవులు పెరుగుతాయి.
కోల్గేట్‌లోని అద్వితీయమైన శక్తి గల నురుగు లోతుగా
చొచ్చుకుపోయి, హానికరమైన ఆహారపు తునకలనీ,
సూక్ష్మజీవులనీ తొలగిస్తుంది.
ఫలితం: ఆత్మవిశ్వాసాన్నిచ్చే తాజా శ్వాస, దంతక్షయం
నుండి రక్షణ, ఆరోగ్యమైన గట్టి పళ్లు.
గుర్తుంచుకోండి, ప్రతిసారీ భోజనం కాగానే కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో పళ్లు బ్రష్
చేసుకోండి. నోటి దుర్వాసన పోగొట్టుకోండి...దంతక్షయాన్ని ఎదుర్కోండి.



ఆరుద్ర గళ్ళనుడికట్టు

ఆధారాలు

అడ్డము


1. సదరు మనికిలో వసంతం ప్రారంభం 3. పొట్టి సంపాదకుని ఆలోచన దక్షిణ 5. అనవుగ వాగముట, 6. రచన కడపద వెళ్ళమంటారు 8. నీటి ఒడ్డున పల్లెకాదు 10. విరసం చిరునామాగల వాడి నామంలో అర్థం 12. పూల మాలికలో లక్ష పోయినా అనర్థం కాదు 15. బ్రతికున్న వాటిని వధించకురా అని నిషేధం 16. ఈ బిళ్ళ తీపి మందు కాదు. 17. చూడు యిదో కలిపితే కళ్ళ జత. 18. తాము దురుసుతనంలో గిడస బారడం చూడొచ్చు.

నిలువు

1. ఆడ పగ మేఘంగా మారుతుంది 2. దుంపతెంపి అల్లవాని రణమునుండి ఆపడం సాధించవచ్చు 3. సంకరము కాగా అయిన యుద్ధము 4 ఇది ఎంత మాత్రం లాభము కాదు 7. కనుగొనర బలిచక్రవర్తి మధ్యలో పురుష మేధము కన్పట్టును 9. కట్ట కడపటా! ఆద్యంత రహితమై అక్కటా పోయింది. 10. ఇదే నంబరు అడ్డమైన వాడి పేరులో ఇంకో అర్థం 11. ఇందిరాగాంధి గుర్తు సగం కావించు (ఇందులో స్వర్గం చూపెడతారు). 13. ఇదిగో ఇవి పోయి మిగతా జారబడి నాక మా వంశం ఈ ఋషిదే! 14. శ్రీమంతులు స్వాత్న వంతులా? 15. వెన్నెల చంద్ర శబ్దానికి ఇక కలపండి.

పాఠకులకు సుస్వాగతం

శ్రీ ఆరుద్ర గళ్ళ నుడికట్టుని పూరించండి



గ మ ని క

1 ప్రతి నెలా పూరించిన గళ్ళ నుడి కట్టు మా కార్యాలయానికి 20 వ తేదీకి చేరాలి.

2 సంచికలో గడినే వాడాలి. విడి కాయితాల పై గళ్లుగీసి నింపరాదు.

3 గళ్ళ నుడిపై మీ చిరునామా రాయడం మరవకండి.

4 నుడి కట్టు పంపే కవరుపై "ఆరుద్ర గళ్ళ నుడి కట్టు" అని విధిగా రాయాలి.


నుడి కట్టు విజేతలకు

ఆకర్షణీయమైన బహుమతి !

ఐతే వివరాలు మాత్రం వచ్చే సంచికలో తెలియజేస్తాం!

సెనగపిండి వాడినా, పసుపు వంటికి రాసినా
శరీరం తెల్లబడేనా—ఏమంటావు ఓ మనసా!

పసిమి ఛాయ ఎందులో వుంది? సెనగపిండి, నిమ్మరసం-గ్లిసరీన్, పసుపు, పాల మీగడ, దోసరసం.... ఈ పారంపరిక చిట్కాలు మహాయిస్తే చర్మానికి కాస్త నిగారింపు ఇస్తాయి అంతే. కాని వంటి ఛాయని నిజంగా తెల్లబరుస్తాయా?



పాలిట్రిక్స్

అధికార పక్షం, ప్రతిపక్షాలు ప్రజలకోసం ఏమేం కార్యక్రమాలు చేపడుతున్నారో సర్వే చేద్దామని బయల్దేరాను.

మా వీధి చివరే ఓ తెలుగుదేశం ఫ్రెండ్ ఇల్లు.

"మీ పార్టీ ప్రజల కోసం ఏం చేస్తుందో తెలుసుకుందామని" అంటూ గొణిగాను.

అతను కాసేపు ఆలోచించి అకస్మాత్తుగా "ఛలో గుంటూర్!" అంటూ అరిచాడు.

నేను అదిరిపడ్డాను.

"ఛలో గుంటూరా?"

"అవును! వచ్చే ఎలక్షన్లలో సంఘటితంగా పోరాడడానికి ప్రతిపక్షాల వాళ్ళందరం అక్కడ సమావేశమవుతున్నాం!"

"అంటే ఇది కేవలం రాజకీయం అన్నమాట! ప్రజలకోసం నిర్వహించే కార్యక్రమం కాదు!"

అతను నా వంక చిరాగ్గా చూసేడు.

"ప్రజలంటే ఎవరయ్యా? మేమే! మేమేం జేస్తే అది ప్రజలకోసం చేసినట్లే!"

అక్కడినుంచి బయల్దేరి కాంగ్రెస్(ఐ)కి చెందిన మరో ఫ్రెండ్ని కలుసుకున్నాను

"ప్రజలకోసం మీరు చేపడుతున్న కార్యక్రమాలు..."

"ఛలో గుంటూర్!" అంటూ అరచాడతను.

నేను మళ్ళీ అదిరి పడ్డాను.

"ఛలో గుంటూరా!"

"అవును?"

"ఎందుకు ఛలో గుంటూరు?"

"ఎందుకేమిటి? మా ప్రియతమ నాయకురాలు గుంటూర్లో ఓ మహాసభలో ప్రసంగించాలి కనుక..."

"కానీ నేను అడిగింది ప్రజల కోసం మీరు చేపట్టిన కార్యక్రమాలు"

"అవునయ్యా! ఇది మాత్రం ప్రజల కోసం కాదూ-విజయవాడలో టి. వి. రిలే కేంద్రం కేవలం ప్రజలకోసమే కదా ఏర్పాటు చేసింది? కేవలం ప్రజలకోసమే దానిని మన ప్రధానితో ప్రారంభోత్సవం చేయించాలని సంవత్సరంనుంచి పెండింగ్లో పెట్టాం! ఇలాంటివన్నీ ప్రజల కార్యక్రమాలు కాదని ఎవరంటారు?"

నేను ఇంటికి వెళ్లేసరికి ఫోన్ మ్రోగుతోంది

"ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చెప్పమన్నారుకదూ? మీరు వెళ్ళాక గుర్తొచ్చింది.! రాసుకోండి! లెజిస్లేటివ్ కౌన్సిల్ను రద్దు చేయమని కేంద్రం మీద వత్తిడి తెచ్చేందుకు గాను మేము నిరాహార దీక్ష ప్రారంభించాలనుకున్నాం!"

నిర్వహించే కార్యక్రమాల గురించి" అతను ఫోన్ పెట్టేశాడు.

మరుక్షణం ఫోన్ మళ్ళీ మోగింది. ఈ సారి కాంగ్రెస్ (ఐ) ఫ్రెండ్ లైనులో కొచ్చాడు.

"ప్రజలకోసం నిర్వహించే కార్యక్రమాలు చెప్పమన్నారు కదా! రాసుకోండి! లెజిస్లేటివ్ కౌన్సిల్ ని రద్దు చేయడానికి మేము వ్యతిరేకిస్తున్నాం! కావాలంటే అసెంబ్లీని రద్దు చేసుకోమనండి!"

"కాని నేను అడిగింది ప్రజలకు సంబంధించిన'...

"ఇది మాత్రం ప్రజలకోసం చేపట్టిన కార్యక్రమం కాదని ఎవరన్నారయ్యా! మేము మాత్రం ప్రజలు కాదా?" అంటూ ఫోన్ పెట్టేయబోతూ

"ఆగండాగండి! ఇప్పుడే హైకమాండ్ నుంచి అందిన వార్త! ప్రజా ప్రతినిధులు ఏంచేసినా అంటే మర్డర్లు, రేప్‌లు కోట్లకొద్దీ లంచాలు తీసుకున్న వాళ్ళను విచారించే అధికారం కోర్టులకు ఉండకూడదని మాపార్టీ వొక శాసనం చేయబోతోంది". "కాని అలా చేయడంవల్ల ప్రజల్లో సమానత్వం అనేది పోతుంది. కదా" "మేమువేరు, ప్రజలు వేరూను! ప్రజాప్రతినిధులకు ఆమాత్రంసౌకర్యాలు ఫోన్ డిస్కనెక్ట్ అయింది.

నేను ఆవిషయం న్యూస్ రాయబోతుండగానే మళ్ళీ ఫోన్ మోగింది

"మేమూ, ప్రజలూ అంతా వొకటేనని మాకు ప్రత్యేకంగా ఆసౌకర్యాలు అక్కరలేదనీ మా హైకమాండ్ వాళ్ళుఇప్పుడే చెప్పారు, కనుక ప్రజల కోసం మేము ఆ కార్యక్రమాన్ని రద్దుచేసుకుంటున్నాం రాసుకోండి!" మరుక్షణంలో తెలుగుదేశం ఫ్రెండ్ లైనులో కొచ్చాడు.

"ప్రజల కోసం మేము నిర్వహించబోతున్న అద్భుత కార్యక్రమం! నక్సలైట్లను ఏరి పారవేయబోతున్నాం!"

"మరి మీ మంత్రివర్గంలోనే నక్సలైట్లు ఉన్నారని అంటున్నారుగా?"

"నేను మాట్లాడేది బయటివాళ్ళగురించి" అంటూ ఫోన్ పెట్టేశాడతను.

ప్రజలకోసం చిత్తశుద్ధిగా ప్రభుత్వం అపోజిషన్ పార్టీలు చేపట్టిన కార్యక్రమాలేమి రాయాలా అని ఆలోచించాను గానీ ఏమీ తట్టక వదిలేశాను. *

అరణ్యఘోష్

రాక్షసుడులో దొర్లిన తప్పు

రూ 500 పోటీ

మొదటి బహుమతి 250 రూ

రెండవ బహుమతి 150 ,,

మూడవ బహుమతి 100 ,,

రాక్షసుడు సీరియల్‌లో రచయితవల్ల ఒక దారుణమైన తప్పు దొర్లిందని మేము భావిస్తున్నాం. అది ప్రారంభ సంచికలోనో - ఈ సంచికలోనో మీకు చెప్పం. ముద్రణ అయిపోయిన తరువాత తెలిసింది కాబట్టి మేము ఏమీ చేయలేకపోయాము.

దీని మీదే ఒక పోటీ ఎందుకు నిర్వహించకూడదు - అన్న ఆలోచన జ్యోతికి వచ్చింది.

ఈ తప్పు ప్రారంభ సంచికలో వచ్చిందా - ఈ సంచికలో వుందా మీరు కనుక్కోవాలి. అదేమిటో నాలుగు వాక్యాలు మించకుండా కార్డు మీద వ్రాయండి. ఒకవేళ ఏ తప్పులేదని భావిస్తే ఆ విషయమే వ్రాయండి.


ఒకరికన్నా ఎక్కువ మంది సరి అయిన సమాధానం పంపిస్తే, క్లుప్తంగా నిర్దిష్టంగా సూచించిన వారికి బహుమతి ఇవ్వబడుతుంది.

మరొక ఆకర్షణ

ఈ పోటీలో పాల్గొన్న మిగతా విజేతలందరికీ వీరేంద్రనాథ్ నవల - రచయిత ఆటోగ్రాఫ్‌తో పంపబడుతుంది.

(మీకుగాని బహుమతి వస్తే వీరేంద్రనాథ్ నవల ఏది కావాలో కార్డ్ వెనుక వ్రాయటం మర్చిపోకండి)

షరా : ముద్రా రాక్షసాలు రచయిత తప్పుకాదు.



యండమూరి వీరేంద్రనాథ్

రాక్షసుడు

జరిగిన కధ

అర్ధరాత్రి వర్కింగ్ వుమెన్స్ హాస్టల్ రెండవ అంతస్తు నుంచీ చెత్త కుండీలోకి విసిరి వేయబడిన **ఒక** బొడ్డూడని పసికందు...

...**ఈ** ప్రపంచంలో అతడి పోరాటం - **ఊ**పిరి తీసుకున్న మొదటి క్షణం నుంచే ప్రారంభ**మ**యింది.

అతడు !

అతడి తండ్రి అతడినో కోరిక కోరా**డు**. శత్రువైన లోహియాకు **ఒక** పనిచేసి పెట్టమని. కారణం లోహియా దగ్గర ఫోటోలున్నాయ్. అతడి చెల్లెలు హోటల్ రూంలో నగ్నంగా వున్నట్టు**తీ**సిన ఆఫోటోలు మరుసటిరో**జు** పేపర్లో రాకుండా వుండాలంటే **అతడా** పనిచేయాలి. ఏమిటా పని?

— ఇక చదవండి —

అతడు చేరవలసిన చోటుకి చేరే సరికి సరిగ్గా మూడయింది.
కారు శబ్దానికి వీధి కుక్క నిద్రలేచి మొరగటం ప్రారంభించింది.
అతడి కారు రావటం చూసి, దాని కోసమే వేచి వున్నట్టు గూర్ఖా తలుపుతీసి నిలబడ్డాడు. అతను కారుని పోర్టికోలో నిలిపాడు—వెంటనే దిగలేదు.
తమ ఇంటి పోర్టికోలా లేదు ఇది. కాస్త విశాలంగా వుంది. పూర్వీకులు కట్టించినట్టు ఎత్తుగా ఉంది. మెట్లు కూడా ఎత్తుగా వున్నాయి.
అంతలో లోపల్నుంచి ఎవరో రావటం కనిపించింది. లోహియా తాలూకు బాడీ గార్డు. దగ్గరగా వచ్చి తలుపు తెరవగానే అతడు కారు దిగాడు. బాడీ గార్డు చెయ్యిచాచి "పిస్టల్ ప్లీజ్" అన్నాడు.
లేదందామనుకున్నాడు. ఇవ్వకపోతే ఎలాగూ వెతుకుతారు. అందుకని మాట్లాడకుండా తీసి ఇచ్చేసాడు.
"ఆయియే సాబ్"
నవ్వొచ్చింది. ప్రాణాలు తీసుకునే శత్రువుల మధ్య కూడా గౌరవ మర్యాదలు. ఇతడి యజమానేగానీ ఆజ్ఞాపిస్తే "మాఫ్‌కీజియే సాబ్" అంటూ గుండెల్లో పొడుస్తాడు.
మౌనంగా అతడి వెనకే నడిచాడు. ఇద్దరూ ఒక విశాలమైన హాలులోకి ప్రవేశించారు. మధ్య సోఫాలో కూర్చుని ఉన్నాడు లోహియా. అతడి చేతిలో పిస్టల్ వుంది.
"గుడ్ ఈవినింగ్" అన్నాడు.
"గుడ్ మార్నింగ్"
లోహియా వాచీ చూసుకుని నవ్వుతూ "సారీ. గుడ్మార్నింగ్" అన్నాడు. అతడు మాట్లాడకుండా ఎదుటి సోఫాలో కూర్చున్నాడు. లోహియా బాడీగార్డు వైపు తిరిగి "నువ్వు వెళ్ళొచ్చు" అన్నాడు హిందీలో. "....బాబుగారు పిస్టల్ ఇస్తారు. వెళ్ళేటప్పుడు తిరిగి ఇద్దుగానీ, తీసుకో"
"ముందే తీసుకున్నాను సాబ్" అన్నాడు వాడు తన తెలివి తేటలు ప్రదర్శిస్తూ.
"అదికాదు. ఇంకొకటి"
వాడి మొహం ఖంగుతిన్నట్టు మారింది. అయోమయంగా చూసాడు.
లోహియా తెలివి తేటలకి ఆశ్చర్యపడుతూ అతడు తన మేజోడులోంచి రెండోది తీసి ఇవ్వగానే, లోహియా తనదికూడా ఇచ్చేస్తూ, "మనం ఇక స్నేహ సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరపవచ్చుననుకుంటా" అన్నాడు నవ్వుతూ.
అతడు దానికి సమాధానం చెప్పలేదు. లోహియా అతడి దగ్గరగావస్తూ "ఎందుకు నన్ను చంపాలనుకుంటున్నావో చెపుతావా" అన్నాడు.
"ఆ అవసరం నాకులేదు. నేను దాన్ని తెచ్చుకున్నది-మీరు చిత్రహింసలు ప్రారంభిస్తే నన్ను నేను చంపుకోవటానికి" అన్నాడు.

సాంఘిక జీవన ప్రతిబింబం

లోహియా మొహంలో ఆశ్చర్యం గోచరించింది. "నిన్ను చిత్రహింసలు పెట్టటమా? ఎందుకు?...నువ్వు మా అందరికీ కావల్సిన వాడివి" అన్నాడు.

అవును అందరికీ కావల్సిన వాడివి. దేశపు లార్జెస్ట్ సర్క్యులేటెడ్ ఇంగ్లీషు దినపత్రికమీదవటంవల్ల కేంద్రం మీతో కోరుకుంటూన్న "సత్సంబంధాల"ని అడ్డుగా పెట్టుకుని దేశపు రాజకీయాల్ని ఒక ఆట ఆడిస్తున్న మీకూ; రాష్ట్రస్థాయిలో సంతృప్తి చెంది, అంతలోనే లక్షలు గడిస్తున్న నా తండ్రి జి.కే.కీ మీ ఇద్దరితో సంబంధం లేకుండా కేవలం ప్రజలు మూర్ఖత్వంమీద-అంటే రేసులూ, లాటరీలూ, బలహీనతలమీద-అంటే తాగుడూ, జూదమూ, వీటిమీద కోట్లు గడిస్తున్న వంక వెంకట రామ్మూర్తికీ-అందరికీ కావల్సిన వాడినే.

అంతలో బేరర్ ట్రేతో రాయల్ సెల్యూట్ బాటిలూ, రెండు గ్లాసులూ తెచ్చాడు.

"తీసుకో! ఉదయం చాలా ఫ్రెష్‌గా ప్రారంభమవుతుంది"

"వద్దు. రాత్రి ఫ్రెష్‌గా నిద్రపోవటానికి మాత్రమే తీసుకుంటాన్నేను."

"నేను నీకు శత్రువుని కాను. మనం తాగుతూ మాట్లాడుకోవచ్చు."

"అంత టైమ్ లేదనుకుంటాను. మీకు మీ డైలీకి ఈ ఫోటోలు ప్రచురించటానికి టైమ్ అయిపోతుంది. అప్పుడే మూడున్నర కావొస్తూంది. మీరిచ్చిన గడువు నాలుగింటి వరకే."

"ఈ రోజు కాకపోతే రేపు ప్రచురించవచ్చు"

"ఏమో. రేపు మీ పత్రిక రాకపోవచ్చు"

లోహియా మొహంలో నవ్వు మాయమైంది. "ఎలా ఆగిపోతుంది?" అని అడిగాడు.

"ఫైర్ ఆక్సిడెంట్ జరగవచ్చు. లేబర్ స్ట్రయిక్ జరగవచ్చు" అంటూ అతడు లేచాడు. "లేకపోతే లోహియా మరణానికి సంతాప సూచకంగా ఒకరోజుపాటు పత్రిక ఆగిపోవచ్చు" అన్నాడు.

లోహియా బిగ్గరగా నవ్వి "గుడ్ గుడ్" అన్నాడు. "అందుకే నువ్వంటే నా కిష్టం. మీ నాన్న నిన్ను సరిగ్గా ఉపయోగించుకోవటంలేదు. నా దగ్గిరకి వచ్చెయ్యకూడదూ మీ నాన్నయితే ఏముంది? రాష్ట్రస్థాయే. నాతో అయితే దేశం అంతా నీ పేరు మార్మోగేలా చేస్తాను."


"మిస్టర్ లోహియా. ఇదంతా ఆప్యాయత అని నమ్మటానికి నేను భరత్‌ని కాను. సమయం దొరికితే నన్ను ఖండ ఖండాలుగా నరికి పోగులు పెట్టటానికి మీరు వెనక్కి తగ్గరని నాకు తెలుసు. అలాగే మా నాన్న తరఫున మిమ్మల్ని సర్వనాశనం చేయటానికి నేను ప్రతిక్షణం ఆలోచిస్తూ వుంటానని మీకూ తెలుసు. మనం ఇక ఈ హిపోక్రసీ మానేసి అసలు విషయానికి వద్దామా"

లోహియా వెంటనే మాట్లాడలేదు. అతి కష్టంమీద తనని తాను కంట్రోల్ చేసుకుంటున్నాడని స్పష్టంగా తెలుస్తూంది. కాస్సేపటికి "వెల్" అన్నాడు. "ఆ



లైఫ్‌బాయ్ ఎక్కడో ఆరోగ్యం అక్కడ

రోజంతా పని చేసిచేసి అలసిపోయినప్పుడు, బాగా ఆటలాడినప్పుడు లైఫ్‌బాయ్‌తో స్నానాన్ని మించినది లేదు. మీ అలసట పోగొట్టి మీకు మళ్లీ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉన్న అనుభూతినిస్తుంది లైఫ్‌బాయ్.





లైఫ్‌బాయ్ మురికిలోని క్రిములను వదలగొడుతుంది

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

ఫొటోలు నెగెటివ్‌లతోసహా తిరిగి ఇచ్చేయటానికి నా షరతుగా నేను "నిన్ను శాశ్వతంగా కావాలనన్నాననుకో. మీ నాన్న ఏమంటాడు?"

అతడు కూర్చుంటూ తాపీగా సిగార్ వెలిగించి "కూతురి ఫోటోలు మీ పత్రికలో వేసుకోండి అంటాడు. కావాలంటే మరిన్ని న్యూడ్ ఫొటోలు విదేశీ పత్రికలకి కూడా పంపమంటాడు" అన్నాడు.

"అంతేకానీ నిన్ను వదులుకోడంటావ్... కరెక్ట్! కరెక్టుగా చెప్పావ్"

"ఈ మాత్రం మీరు ఆలోచించివుండరని నేను అనుకోను. కాబట్టి అసలు విషయం చెప్పండి."

కొంచెంసేపు నిశ్శబ్దం. లోహియా లేచి వచ్చి అతడి పక్కన సోఫాలో కూర్చుంటూ "సరే. అసలు విషయానికి వద్దాం" అన్నాడు.

"నీకు తెలుసు కదా. కేంద్రానికీ, రాష్ట్రానికీ మధ్య సంబంధాలు అసలు బాగాలేవని! మన ముఖ్యమంత్రయితే కేంద్రంలో వున్న పార్టీని తిట్టటం మానేసి, కేంద్ర ప్రభుత్వాన్నే ఏకంగా తిడుతున్నాడు. కేంద్రంపట్ల రాష్ట్ర ప్రజలకి అయిష్టత పెరిగేలాగాను, కేంద్రం అంటే తమ నుంచి వేరే ఏదో - అన్న భావన కలిగేలాగానూ ప్రవర్తిస్తున్నాడు. దేశ సమైక్యతకు..."

"మిస్టర్ లోహియా. హిపోక్రటిక్‌గా మాట్లాడవద్దని నేను ముందే చెప్పాను. అయిదు రూపాయలు లాభం వస్తుందంటే మీరు దేశం కాదుకదా ప్రపంచ విచ్ఛిన్నానికి కూడా వెనుదీయరన్న సంగతి నాకు తెలుసు. నాకే కాదు. ఆ విషయం మీకూ తెలుసు. కాబట్టి ఉపోద్ఘాతం మానెయ్యండి."

"నువ్వు మరీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నావ్" కోపంగా అన్నాడు.

"నేనా?...నేను సరిగ్గానే మాట్లాడుతున్నాను. ఉదాహరణకు మొన్నమొన్న జరిగిన సంఘటననే తీసుకోండి. ఒక పట్టణంలో శాంతిభద్రతలు నెలకొల్పటం కోసం ఒక పోలీస్ ఇన్‌స్పెక్టర్ కంకణం కట్టుకుంటే అదిరౌడీలకు సింహస్వప్నమై ఆ సి.ఐ.ని ఎలాగైనా కదపాలని వారు ప్రయత్నిస్తే, దానికి మీరు రాజకీయపు రంగు పులమలేదూ? ఆ రౌడీని సపోర్టు చేయలేదూ? అల్లర్లూ హర్తాళ్ళూ చేసి రాష్ట్రప్రభుత్వానికి వ్యతిరేకంగా అలజడి లేవనెత్తలేదూ? చరిత్రలో ఇంతకన్నా సిగ్గుపడవలసిన విషయం ఇంకొకటి ఉంటుందా? ప్రజలు ఎంతో నమ్మకం పెంచుకున్న ఒక పార్టీ-కేవలం అధికారంకోసం ప్రజల వ్యతిరేకంగా ఒక రౌడీని సపోర్టు చేయటమా? మన రాజకీయాలు ఇంత కలుషితమైపోయాయనీ-మన ప్రజాస్వామ్యం ఇంత హీనంగా ఉందనీ బైట వాళ్ళకి తెలుస్తే మొహంమీద ఉమ్మేయ్యరూ"

"ఓహో అందుకేనా-మా స్ట్రయిక్ ఫెయిల్ చేయించావ్?"

"మిస్టర్ లోహియా! ఈ ప్రజలంటే నాకే విధమైన సానుభూతి లేదన్న సంగతి

మీకూ తెలుసు. పోతే మీలాగా నా ప్రజలు, నా దేశం అని మాట్లాడుతూ పబ్బం గడుపుకోను నేను. ఈ స్ట్రయిక్ వల్ల తన వ్యాపారానికి యాభై లక్షల దాకా నష్టం వస్తుందని వంకచెక్కా రామ్మూర్తి భావించాడు. అందులో అయిదో వంతు నా తండ్రికిచ్చాడు. నా తండ్రి నన్ను చెయ్యమన్నాడు. నేను చేశాను. ఇట్సాల్ బిజినెస్"

"సరిగ్గా చెప్పావ్" అంటూ లేచి ఒక ఫైల్ తీసుకుని దగ్గరికి వచ్చి తిరిగి కూర్చుంటూ "ఇట్సాల్ బిజినెస్! నీకు హత్యలు చేయటం ఎలా బిజినెస్సో, మాకు రాజకీయాలు అలా బిజినెస్సు. నువ్వన్నట్టూ ఇట్సాల్ బిజినెస్" ఆతడు తలూపుతూ క్లుప్తంగా."రాజకీయాల్ని హత్యలతో పోల్చటం నాకు సంతోషంగా వుంది"అన్నాడు. లోహియా ఆ మాటలు విననట్టు నటిస్తూ ఫైలు విప్పాడు. విప్పుతూ అన్నాడు. "నీకు తెలియనిదేముంది. ఈ పార్టీని ఎలాగైనా అధికారంలోనుంచి పడగొట్టటం మా ఆశయం! అది తీరేవరకూ విశ్రమించం.

అందుకే ఇతడేం తప్పు చేస్తాడా అని వేచి వున్నాం ఇంత కాలం. ప్రజలకి మరీ మేలు చేయాలన్న తపన ఇతడిది. సరిగ్గా దాన్నే కాష్ చేసుకోవాలనుకుంటున్నాము"

అతడు వింటున్నాడు.

"కొన్ని రోజుల క్రితం ఒక సభలో మాట్లాడుతూ, డాక్టర్లు మరింత శ్రద్ధతో పని చేస్తే సామాన్య ప్రజానీకం సగం మంది రోగాల నుంచి బయట పడతారని ఒక మాట అన్నాడు. అతడే ఉద్దేశ్యంతో అన్నా ప్రతిపక్షాలు మాత్రం దీన్ని బంబాట్ చేశాయి. డాక్టర్లు ఈ స్టేట్‌మెంట్‌కి సర్వత్రా నిరసన వ్యక్తం చేశారు. దీని మీద చాలా గొడవ జరిగింది. అదంతా పేపర్లో చదివే ఉంటావ్."

"అవును 'మీ' పేపర్లో పడినదంతా చదివాను" అక్షరాన్ని పత్తుతూ అన్నాడు.

"దీని నుంచి బయట పడటానికి అతడు చాలా కష్టపడవలసి వచ్చింది. సరిగ్గా ఇదిగో ఇక్కడే మేము ట్రిక్ ప్లే చేసాము" అంటూ లోహియా నవ్వాడు. "మన ముఖ్యమంత్రి లంచగొండికాదు. కానీ అందరినీ తనలా వుండమని శాసించలేడు కదా. అతడికి కావలసిన ఒక ముఖ్యమైన వ్యక్తిని మేము కొనేసాము. మీ తెలుగువాళ్ళు భారతం చదువుతారో లేదో నాకు తెలీదు. ప్రతీ వాళ్ళూ తప్పక చదవవలసింది శల్యసారధ్యం. ఇతడి మాట విని - ఒక కమిటీని నియమించాడు. ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టు ప్రకారం గత అయిదు సంవత్సరాల్లో ఆస్పత్రుల్లో అవుట్ పేషంట్ల సంఖ్య మూడు రెట్లయింది. ఈ విషయం అసెంబ్లీలో ప్రకటించి, తను అంతకు ముందు సభలోచెప్పినవ్యాఖ్యని సమర్థించుకుంటున్నాడు ముఖ్యమంత్రి. కానీ ఇక్కడే సరిగ్గా మాట్రాప్‌లో పడ్డాడు." రాయల్ సెల్యూట్ గ్లాసులో వంపుకుంటూ అతను కొనసాగించాడు.

"అభాగ్యులైన ప్రజల్లో ఇంతమంది అనారోగ్యంతో బాధపడుతూ వుంటే ప్రభుత్వం ఏం చేస్తూంది అని ప్రతిపక్షాలు నిలదీసాయి"

"ప్రజల అనారోగ్యానికి ప్రభుత్వానికీ ఏమిటి సంబంధం" - మీ ప్రశ్న సూచిస్తూంటే

ప్రతిపక్ష నాయకుడికి మనడు పుట్టటం ఆలస్యమైన దానికి కారణం పాలకపక్షమ అనేట్టు వున్నారే"

"నిజానికి ఇది ఇంత నవ్వుకోవలసిన విషయంకాదు. ప్రజల అనారోగ్యానికి కారణం పాలక పక్షమే అన్న ఒక అనూహ్యమైన విషయాన్ని లిమ్నాలజీ డిపార్ట్‌మెంట్ బైట పెట్టింది. వాళ్ళు చెప్పిందే నిజమై ప్రభుత్వంగానీ ఏ చర్య తీసుకోకపోతే, హైదరాబాద్‌లో యాభై సంవత్సరాల తరువాత మనిషంటూ మిగలడు"

వింటున్న అతడు ఉలిక్కి పడ్డాడు.

లోహియా ఫైలు ముందుకుతోస్తూ చెప్పాడు.

"ప్రతీపట్టణం - అది విజయవాడగానీ, విశాఖపట్టణంగానీ, కడపగానీ - మంచినీటి సరఫరా మీదే దాని ఎదుగుదల ఆధారపడి వుంటుంది. ఇక్కడ ఈ చర్చలో మనం హైదరాబాద్‌ని తీసుకుందాం. భారతదేశంలో పైప్ వాటర్ సప్లయి మొదలు పెట్టిన నగరాల్లో హైదరాబాద్ రెండోది. (మొదటిది బొంబాయి) హుస్సేన్ సాగర్ అన్నిటి కన్నా పురాతనమైనది. దీనిలో స్లిట్ ఇలాగే చేరటం మొదలుపెడితే, చాలా కొద్ది సంవత్సరాల్లో ఇది మాయమైపోతుంది. రైళ్ళు, గణపతి విగ్రహాలూ, పరిశ్రమల తాలూకు రసాయనాలూ ఈ నీటిని ఏఏటి కాఏడు విపరీతంగా కలుషితం చేస్తున్నాయి. లిమ్నాలజీ గురించీ, ఎకాలజీ గురించీ తెలిసిన వాళ్ళకి మనం ప్రమాదానికి ఎంత దగ్గరలో వున్నామో తెలుస్తుంది.

నెహ్రూ పార్క్, ముషీరాబాద్, దోమల్‌గూడా, నల్లకుంట, అంబర్‌పేట ప్రాంతాల్లోంచి బావుల్లో నీటిని సేకరించి ఈ రిసెర్చి కమిటి జరిపిన పరీక్షలో, ఆర్గానిక్ సాల్ట్స 950 ఎమ్. జి., సల్ఫేట్స్ 215 ఎమ్. జి., నైట్రేట్స్ 1.1 ఎమ్.జీ వున్నాయి. పచ్చని పైరులోకి ఈ నీరు ప్రవహిస్తే అది 'కాలి' పోతుందన్నమాట. అంత ప్రమాదకరమయిన నీటిని మనం కాస్త శుభ్రపరుచుకుని తాగుతున్నాం. చాలా మామూలుగా.

ఇక బ్లూ-గ్రీన్ ఆల్గే సంగతి సరేసరి. హుస్సేన్ సాగర్‌లో 88 శాతం వుంది. మీర్ ఆలాం టాంక్‌లో 80 శాతం వుంది. సూక్ష్మక్రిముల సంగతి తీసుకుందే లీటర్ నీటిలో 15,500 రకాల క్రిములు వున్నాయని తేలింది. ఇక లోహాల సంగతి చెప్పనక్కర్లేదు. మెదడు మీద, నరాలమీద విషంలా ప్రభావంచూపే పాదరసం, మూత్ర పిండాల్ని నాశనంచేసే లెడ్, కాలేయాన్ని దహించివేసే జింక్, పరిశ్రమల పుణ్యమా అని ఈనీటిలో విపరీతంగా పెరిగిపోతూంది ఏఏటికాయేడు.

ఇదంతా ఏదో వాతావరణం కాలుష్య సంఘం రిపోర్టులా వుంది కదూ. ముందు మేమూ అలాగే అనుకున్నాం. ఇదిగో ఈ చివరి పారాగ్రాఫే బాంబులా పచ్చిపడింది" అంటూ ఆగాడు లోహియా.

వక్రించిన సంఘరూపం

అతడు ఉత్సుకతతో ముందుకు వంగాడు.

హైద్రాబాద్ ఫీవర్ హాస్పిటల్‌కి ఒక సంవత్సరంపాటూ వచ్చిన రోగుల్ని పరిశీలిస్తే, అందులో 90 శాతం ఈ క్రింది వ్యాధుల్తో బాధపడుతూ ఆస్పత్రికి వచ్చారు.

టైఫాయిడ్.

కలరా.

డయేరియా.

మలేరియా.

ఫైలేరియా.

వీటన్నిటికీ కారణం ఒకటే...నీళ్ళు! విజయవాడలో అయితే జాండిస్! తెలంగాణాలో అయితే ఫ్లోరోసిస్!! సంవత్సరంమీద సంవత్సరం ఈ రేటు దారుణంగా పెరిగిపోతోంది, యుద్ధ ప్రతిపాదికమీద దీన్ని ఎదుర్కొనకపోతే మనుష్యులు-ముఖ్యంగా బీదవాళ్ళు నల్లుల్లా మాడిపోతారు...''

ఇలావుంది ఆ రిపోర్టు.

...ఇదంతా చూసి మన ముఖ్యమంత్రికి హృదయం ద్రవించింది. ఎంత ఖర్చు అయినా సరే తన ఆంధ్రుల్ని రక్షించుకుంటానని నిండు సభలో వాగ్దానంచేసాడు. ఈ సమస్యని కూలంకషంగా పరిశీలించటం కోసం అమెరికానుంచి డాక్టర్ ఫాస్టస్ వస్తున్నాడు. దీన్ని ఎలా ఎదుర్కొనాలో అతడు మన ప్రభుత్వానికి సలహా ఇస్తాడన్న మాట'' అంటూ లోహియా లేచాడు. కిటికీ దగ్గరకు వెళ్ళి బైట చీకటిలోకి చూస్తూ తాపీగా అన్నాడు.

'ఇక్కణ్ణుంచే నీ పని ప్రారంభం అవుతుంది. మిస్టర్ గాడ్‌ఫాదర్! అతడు మన ప్రభుత్వానికి వారంరోజులు అతిథిగా ఉండి ఇచ్చే రిపోర్టుకి బదులు ఇదిగో ఈ రిపోర్టు ప్రభుత్వానికి చేరాలి' అంటూ వెనక్కి వచ్చి కవరు అతడిముందుకు తోసాడు. అతడు దాన్ని అందుకోకుండా "ఇందులో ఏముంది" అన్నాడు.

"ఈ నీటిలో డి-ఆలమ్ (ఒక రకమైన పటిక-చాలా ఖరీదైనది) కలపటం ఒక్కటే దీనికి పరిష్కారం అని చెప్పే రిపోర్టు ఇది."

"కానీ డి-ఆలమ్ నీటిని కొంతవరకే శుభ్రపరుస్తుంది తప్ప పూర్తిగా కాదే..."

"కానీ నాకున్నది అదొక్క ఫాక్టరీయేనే" అంటూ లోహియా నవ్వేడు.

అతడికి అర్థమైంది.

దారుణం. ఇది మహాదారుణం. కేవలం తన ఉత్పత్తి పెంచుకోవటానికి ఇంత పెద్ద నాటకం ఆడి పబ్బంగడుపుకోవటం...ఇది ఎక్కడ మునిగి ఎక్కడ తేలుతుంది? మనిషిని ఎక్కడికి తీసుకువెళ్తుంది.

"డాక్టర్ ఫాస్టస్ బలహీనతలు ఏమిటో మనకు తెలీదు. అతడు ఇక్కడ ఉన్న పదిరోజుల్లో ఎలా నువ్వు మానేజ్ చేస్తావో నీ ఇష్టం. నాక్కావల్సిందల్లా అతడు తన స్వహస్తాల్తో ఈ రిపోర్టు సంతకం పెట్టి ఇవ్వటం''

"కానీ డి-ఆలం కలపటం ఒక్కటే సమస్యకి పరిష్కారం అవుతే..." అంటూ అతడేదో చెప్పబోయాడు...అతడి ఉద్దేశ్యం ఇలాంటి ఫ్యాక్టరీలు చాలా రావొచ్చు కదా అని! అతడి అభిప్రాయం గ్రహించినట్టు లోహియా-" అదొక్కటే పరిష్కారంకాదు. వేరే ఇంకొకటికూడా ఉంది. లాకుల తలుపులు ఊడగొట్టించటం, గుర్రం డెక్క తీయించటం, నీటిని పాడుచేసే పరిశ్రమలకి లైసెన్సులు ఆపుచేసి, ప్రత్యామ్నాయ పరిస్థితుల్ని సృష్టించడం-దీనంతటికి 200 కోట్లరూపాయల ఖర్చవుతుంది" అన్నాడు.

"మన ముఖ్యమంత్రి ఈ రెంటిలో ఏదో ఒక మార్గాన్ని నిర్ణయించుకోవాలి. మొదటిదయితే నాకు వ్యక్తిగతంగా లాభం. రెండోదైతే...అంతడబ్బు రాష్ట్రప్రభుత్వానికి లేదు. కేంద్రం సాయం చెయ్యదు. ఈ లోపులో ఎలక్షన్లొస్తాయి. వచ్చే సంవత్సరమే ఎలక్షన్లు.

డాక్టర్ ఫాస్టస్ రిపోర్టు మాపత్రికలన్నీ ప్రముఖంగా మొదటి పేజీలో ప్రచురిస్తాయి, బాగా పబ్లిసిటీ ఇస్తాయి. తరువాత ఏమవుతుందో తెలుసా?"

"తెలుసు" అన్నాడతను. "...ప్రజలకి ఆరోగ్యం సమకూర్చలేని ఈ ప్రభుత్వానికి తిరిగి ఓటు వేస్తారా? ప్రజలకోసం డబ్బు ఖర్చుపెట్టలేని ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావటం మీ కిష్టమేనా? వగైరా స్లోగన్స్ ఇస్తారు. మలేరియా వచ్చిన ప్రతివాడూ, జాండిస్ వచ్చిన ప్రతి కుటుంబం ఓటు వేసేముందు ఒక్కసారి ఆలోచించండి....ఇదీ మీ ఎలక్షన్ కాంపైన్. బ్రహ్మాస్త్రంకన్నా బాగా పనిచేస్తుంది. ముఖ్యమంత్రి డి-ఆలమ్ కొనుగోలు నిర్ణయం తీసుకుంటే మీకు వ్యక్తిగతంగా లాభం. క్యాపిటల్-కాస్ట్ నిర్ణయం తీసుకుంటే మీ పార్టీకి లాభం. అదెలాగూ పూర్తిచేయలేదు. ఎలాగైనా మొత్తంమీద మీకే లాభం."

"గుడ్. సరిగ్గా అర్థం చేసుకున్నావ్."

"అర్థం చేసుకుని సిగ్గుపడుతున్నాను."

"ఓహో! అందుకేనా ధర్మం నాలుగు పాదాలా నిలపటంకోసం వంకచెక్క రామ్మూర్తికి సాయంచేసి, రౌడీల స్ట్రయిక్ ఫెయిల్ చేయించావ్?"

"నా వ్యక్తిగత అభిప్రాయాలు అనవసరం. వంక చెక్క రామ్మూర్తి నా తండ్రికి డబ్బు ఇచ్చాడు. నేనాపని చేశాను. అంతే."

"కానీ నీకు తెలుసా? నువ్వు ఏ ఇన్‌స్పెక్టర్నయితే రక్షించావో, ఆ ఇన్‌స్పెక్టర్ నీ చేతులకి ఎప్పుడు బేడీలు వేద్దామా అని వువ్విళ్ళూరుతున్నాడు."

"తెలుసు. అంతేకాదు ఆ ఇన్‌స్పెక్టరే వంకచెక్క రామ్మూర్తి కొడుకు అనికూడా తెలుసు."

"కొడుకుని రక్షించటానికి రామ్మూర్తికి సాయపడ్డావన్నమాట."

అతడు లోహియావైపు కన్నార్పకుండా చూసాడు. ''మీరూ, నాతండ్రీ, రామ్మూర్తీ-మీ అందరికీ కొడుకులమీద అంత ప్రేమ ఉందంటే నేను నమ్మను. కేవలం తన బిజినెస్‌కి అడ్డు వస్తున్నారు కాబట్టే ఆ రౌడీలని అంతక్షమొందించటా నికి రామ్మూర్తి లక్షలు ఖర్చుపెట్టాడు తప్పితే, అదే ఇన్‌స్పెక్టర్ తన వ్యాపారానికి ఏమాత్రం అడ్డుపచ్చినట్టు తెలిసినా, స్వంత కొడుకుని అడ్డు తొలగించుకోపటానికి కూడా మీరుగానీ, నా తండ్రిగానీ-ఈ రామ్మూర్తిగానీ సంశయించరని నాకు తెలుసు. దానికికూడా నన్నే ఉపయోగిస్తారు.''

లోహియా ఈ మాటలకి దెబ్బతిన్నట్టు చూసాడు మాట్లాడలేదు. అతడు లేచాడు.

"ఫాస్టస్ ఎప్పుడొస్తున్నాడు?"

"పదిహేను రోజుల్లో."

అతడు లేచాడు. ''నేను వెళ్లొస్తాను."

"మరి ఈ పని."

"పూర్తి చేయటానికి ప్రయత్నిస్తాను"

లోహియా మొహం విప్పారింది. జేబులోంచి కవరుతీసి ఇస్తూ "ఇదిగో నెగెటివ్‌ల కవరు" అన్నాడు "నీ చెల్లెలిది"

''అప్పుడే ఎందుకు?"

"నువ్వు ప్రయత్నిస్తే అది పూర్తికాకుండా వుండదు. నాకా నమ్మకం వుంది."

''థాంక్స్. ఆ కవర్ నాకవసరం లేదు. పని పూర్తి కాగానే మీరే చింపెయ్యండి. నాకూ ఆ నమ్మకం ఉంది," అంటూ అతడు బయటకు నడిచాడు.

గడియారం నాలుగు కొట్టింది. చల్లటి గాలి రివ్వున వీస్తూంది.

కారు స్టార్టు చేసేడు. జరిగినదంతాచేప్తే చెల్లిసంతోషిస్తుంది. తండ్రి సంతోషిస్తాడు.

2

ఆ గదిలో నలుగురు వున్నారు.

అందులో అతనొకడు-మిగతా ముగ్గురూ అతడి అసిస్టెంట్లు.

అసిస్టెంట్లు అన్న పదం ఇక్కడ సరికాదేమో. వాళ్ళు సలహాదార్లు. కొన్ని కొన్ని విషయాల్లో గైడ్స్. అన్నీ-

కుడివైపు చివరి కుర్చీలో కూర్చొని రిపోర్టు పరిశీలిస్తున్నది సింహం. నోట్లో పైపు తీయకుండా, రిపోర్టు చదువుతున్నాడు. అతడొక గొప్ప సంభాషణా చతురుడు. డిప్లొమాట్. ఎటువంటి విపరీతమైన పరిస్థితి వచ్చినా తొణకడు. అతడిలో ఒకే ఒక బలహీనత స్త్రీ. ఏదైనా ఒక పెద్ద అసైన్‌మెంట్ పూర్తి చేయవలసి వచ్చినప్పుడు నూటికి తొంభై తొమ్మిది పాళ్ళుచేసి, ఒక పాలు స్త్రీ దగ్గర ఫెయిల్ అవుతుంటాడు ఆ ఒక్క పాలు మిగతా ఇద్దరూ సాయం పట్టాల్సిందే. అతడిలో గొప్ప కాంట్రాస్ట్ ఏమిటంటే ఏ రోజైనా, ప్రొద్దున అయిదింటికి లేచిగంటసేపు పూజచేసిగాని దినచర్య ప్రారంభించడు.

అతడి రెండో అసిస్టెంటు వాణి. వాళ్ళందరికీ ఆమె ఒక గొప్ప అసెట్. అత్యంత ఆధునిక మారణాయుధాల దగ్గర నుంచీ, లేటెస్ట్ ఎకనమిక్ డెవలప్‌మెంట్స్ వరకూ ఆమె దగ్గర స్థిరంగా వుంటుంది. ఆమె ఒక పెద్ద ఎన్‌సైక్లోపీడియా. ఒక పెద్ద లైబ్రరీ ఎంతో అవసరమైతే తప్ప ఆమె బైటికి కదలదు. రాజకీయాల నుంచి స్టాక్ మార్కెట్ వరకూ ఆ హాలులో కూర్చుని ఎపుడూ చదువుతూ ఉంటుంది. కావల్సినప్పుడు కావల్సిన రీతిలో విషయాన్ని 'అతడికి' అందజేస్తూ వుంటుంది. ఒక రెడీ రికనెర్‌లాగా. సింహాన్ని చూస్తే ఆమెకి భయం. ఒంటరిగా దొరికితే సింహంలాగానే మీద పడతాడు. ఆ భయంలో కాసింత ఇష్టం కూడా ఉందని అతడు నాలుగు సంవత్సరాల క్రితమే గ్రహించాడు. అప్పట్నుంచీ ఆమె ఒంటరిగా దొరకాలనే కోరుకుంటూంది.

మూడో వాడు రాబోట్. అసలు పేరు అందరూ మర్చిపోయారు. కేవలం రాబోట్ గానే వ్యవహరిస్తారు. అతడికా పేరు సరిగ్గా సరిపోతుంది. సంవత్సరానికి తొమ్మిది నెలలు జైలులో ఉంటాడు. బయటకొచ్చాక మళ్ళీ జైలుకి వెళ్ళే పని ఒకటి అతడికి చెప్తారు. చేస్తాడు. తిరిగి వెళ్తాడు. అతడంటే రాబోట్‌కి గౌరవం. ఏం చెప్పినా చేస్తాడు. ఇప్పటికి నాలుగు మర్డర్లు, అత్యవసర పరిస్థితిలో ఒక రేపూ చేసాడు. నాలుగుసార్లు మృత్యుముఖంలోకి వెళ్ళి తప్పించుకున్నాడు. ఒకసారి ఉరిశిక్ష పడబోయి కొద్దిలో తప్పిపోయింది. అతడికి సెక్స్ అంటే ఉత్సాహం లేదు. మిగతా రౌడీల్లాగ తాగడు. సిగరెట్ కూడా తాగడు. అన్నిటికన్నా చిత్రం ఏమిటంటే అతడికి మెదడు అనే పదార్థం వుందో లేదో అన్నది అనుమానమే. చెప్పిన పని చేస్తాడు. లేకపోతే అలా ఆ చెక్క బల్ల దగ్గర కూర్చొని ఉంటాడంతే. ఏపని లేకుండా అలా ఒక మునిలా వున్న అతడిని చూసి, అతడో జడుడు అని ఎవరైనా పొరపడితే ప్రమాదమే. మెరుపుకన్నా వేగంగా పిస్టల్ కాల్చగలడు. వెంట్రుక వాసి గురి తప్పకుండా కత్తి విసరగలడు అతడి శరీరం మీద ఇరవయి ఆరు చోట్ల కత్తిపోట్లు వున్నాయి. ఒక ప్రమాదంలో కుడి కన్ను పోయింది. అతడికి ఇంకా చాలా అవయవాల అవసరం లేదని వాణి అప్పుడప్పుడు ఏడిపిస్తుంది కూడా.

ఆ ముగ్గురి సాయంతో 'అతడు' రాష్ట్రాన్ని ఏలుతున్నాడు. అతడంటే అతడు కాదు. అతడి సాయం తీసుకుని మిగతా వాళ్ళు.


తన తండ్రి అయిన జి.కే. ఏంచెప్తే అది చేస్తాడు అతడు. అందువల్ల పనికావల్సిన వాళ్ళు జి. కే.ని పట్టుకుంటారు. అతడి కూతురు ఎవడితోనో ఉండగా ఫోటోలు తీసి, మాకీ పని కావాలంటారు. కొడుకుని కిడ్నాప్ చేసి పనులు చేయించుకుంటారు.

జి. కే. చెప్తే మారుమాట్లాడకుండా అతడు చేస్తాడు.

ఇంకెంత కాలం చేస్తాడు?

మరో రెండు సంవత్సరాలు!

స్వప్రహతప్పిన సమాజ బింబం



సరిగ్గా రెండు సంవత్సరాల తర్వాత అతడికో వ్యక్తి ఆచూకీ దొరుకుతుంది. ఆవ్యక్తి దొరగ్గానే...

చిత్రహింస చేస్తాడు. ఆదే జీవితాశయం.

....అందుకే ఇదంతా.

o o o o o o o

“చాలా దారుణం” అన్నాడు సింహాంతలెత్తి “ఈరిపోర్టుగానీ ప్రజల్లోకి వెళ్తే ప్రభుత్వం పడిపోవటం ఖాయం. అంత దారుణంగా ఉంది.”

“నేనూ అదే అనుకున్నాను” అంది వాణి. తిండి, భోజన పథకాలు, ఇల్లు గృహ వసతి-అన్నీ అయిపోయాక ఇది మొదలైంది. మిగతా వాటికన్నా ఇది బలమైన ఆయుధం. “మీ అనారోగ్యానికి కారణం ఎవరు? ఈ ప్రభుత్వమే-మళ్ళీ దీనికే ఓటు వేస్తారా?” - చాలా గొప్ప స్లోగన్ ఇది. తనకి వచ్చిన అనారోగ్యానికి కారణం ఈ ప్రభుత్వమే అని అతడి సబ్-కాన్షస్ మీద ముద్ర పడిపోతుంది. లోహియా గ్రూపు పేపర్లన్నీ ఆ విధంగా చిత్రీకరిస్తాయి.”

“కొంతవరకూ ఇది నిజమే. ప్రభుత్వం లిమ్నాలజీ డిపార్టుమెంట్ వాళ్ళ సలహాలకి ఏమాత్రం ప్రాముఖ్యత ఇవ్వటంలేదుగానీ, లేకపోతే కేవలం శుభ్రమైన నీళ్ళు సప్లయ్ చేయటంద్వారా నూటికి తొంభైశాతం రోగాల్ని తగ్గించవచ్చు. ఈనిజాన్ని కూడా మనం కాదనలేం_”

“అప్పుడు డాక్టర్ల రిట్రెంచ్‌మెంట్ జరిగి, అదో గొడవ.”

అతడు తప్ప మిగతా అందరూ నవ్వేరు.

“ఒకవేళ లోహియా సపోర్టు చేస్తున్నపార్టీ అధికారంలోకి వచ్చినా “మంచినీటి”

మీద ఇంత ఖర్చు పెడుతు దనుకోను."
"అందుకే గి-ఆలమ్‌ని పక్కన రెండోమార్గ గా పెట్టుకున్నాడు. ఏమైనా లోహియా తెలివైనవాడు. అతడు చేస్తున్నదల్లా లిమ్నాలజీ వాళ్లు ఇచ్చిన రిపోర్టులోని అంశాలని భూతద్దంలో మరింత భయంకరంగా చూపటమే. దున్నపోతుల్లాటి ప్రజలు పట్టించుకోవటంలేదుగానీ. పరిస్థితి నిజంగా ఇంత భయంకరంగానూ వుంది. చిత్రమేమిటంటే, ఎలక్షన్స్ పూర్త వగానే ప్రజలీ విషయం మర్చిపోతారు. లోహియా గ్రూపు పేపర్లు ఈ విషయాన్ని మరుగున పరుస్తాయి. మరొక సంచలన వార్తని తీసుకుంటాయి."
"మనం ఈ చర్చ ఆపి, జరగవలసిన విషయం ఆలోచిద్దామా" అని అతడనేసరికి అందరూ మౌనం వహించారు. కొంచం నిశ్శబ్దం తరువాత వాణీ కదిలింది. "డాక్టర్ ఫాస్టస్ ఇచ్చిన రిపోర్టు తీసేసి, దాని స్థానంలో ఇది పెట్టటమే" అంది.
"సంతకం?"
"ఫోర్జరీ!...మనకి అది చాలా సులభం."
"కష్టం" అన్నాడు అతడు. "ఒకసారి ఆ రిపోర్టు నాలుగో పేజీ చూడు."
ఆమె గబగబా నాలుగో పేజీ తిప్పింది, ఆమె చూస్తూ వుంటే అతడు చెప్పాడు.
"ఏమని వ్రాసి వుంది? **bacterial populations in hussain sagar in the vicinity of periphyton were also extraordinarly dense to the extent of** 1,62000/ఎమ్.ఎల్. అనిలేదూ. నిజానికి వుండాల్సింది 62,000/ఎమ్.ఎల్. అని."
అక్కడ వున్న ముగ్గురూ స్తబ్దులై అతనివైపు చూసారు. తెల్లవారుఝామున నాలుగింటికి లోహియా అతడికి రిపోర్టు ఇచ్చాడు. ఇప్పుడు ఎనిమిదైంది. ఈ నాలుగ్గంటల్లో, నిద్రలేకుండా-ఒకసారి రిపోర్టు అంతాచదివి-దాదాపు కంఠతా పట్టేసాడు. అంతేకాక అసలు రిపోర్టుకీ దీనికి తేడాలుకూడా మనసులో నోట్ చేసుకున్నాడు. అంత వేగంగా, తొందరగా రియాక్ట్ అవగలడు కాబట్టే అందరూ అతడిమీద ఆధారపడుతున్నారు.
"చాలా కొద్ది మార్పులు చేసాడు లోహియా. కానీ తరువాత ఆ మార్పుల గురించి డాక్టర్ ఫాస్టస్‌కి తెలుస్తే ఈ ఫోర్జరీ బయట పడుతుంది. అందువల్ల అలావద్దు" అని సింహం వైపు తిరిగి, "నాకు భారతదేశంలో డాక్టర్‌ఫాస్టస్ ప్రోగ్రాం కావాలి" అన్నాడు.
సరిగ్గా గంట తర్వాత సింహం ఆ రిపోర్టు తీసుకొచ్చాడు.
"ఫాస్టస్ ఎంకెక్కడా ఆగకుండా సరాసరి హైదరాబాద్ వచ్చేస్తున్నాడు. రెండో తారీఖు-అంటే ఇప్పటికి సరిగ్గా పధ్నాలుగురోజులు వుంది. మధ్యాహ్నం రెండింటికి ఫ్లైయిట్‌లో దిగుతున్నాడు. అదేరోజు అతడి గౌరవార్థం ముఖ్యమంత్రి విద్యాభవన్‌లో టీపార్టీ ఇస్తున్నాడు. అక్కడే ఆ సాయంత్రం ఒక కల్చరల్ ప్రోగ్రాం వుంది.

మరుసటి రోజు నుంచీ అతడు తన పనిలోకి దిగుతాడు."
"టీపార్టీకి నాకు ఆహ్వానం కావాలి".
"తెప్పించగలను"
"కల్చరల్ ప్రోగ్రామ్‌కూడా"
"చాలా సులభం"
"డాక్టర్ ఫాస్టస్ పక్కన కూర్చొని చూడాలి నేను"
సింహం ఇబ్బందిగాచూసి "చాలా కష్టం" అన్నాడు. "ఫాస్టస్‌కి ఇటు వైపు ముఖ్య మంత్రి కూర్చుంటాడు. అదీగాక మొదటి రెండు వరసలూ డాక్టర్లకి ప్రొఫెసర్లకి రిజర్వ్ చేయబడ్డాయి." అన్నాడు.
నిజానికి అతడు సింహానికి చెప్పింది ఫాస్టస్ ప్రోగ్రాం తీసుకురమ్మని. కానీ సింహం ఎంత డిటైల్డుగా ఆ సమాచారం సేకరించాడంటే, కల్చరల్ ప్రోగ్రాంలో ఎవరి పక్కన ఎవరు కూర్చుంటారో కూడా "ఆ ఒక్కగంట"లో సంపాదించి తీసుకు వచ్చాడు. బహుశా సింహంలాంటి వాళ్ళందరూ వెనక ఉండబట్టే అతడు అంత గొప్పవాడయ్యాడేమో!
"మొదటి రోజే ఫాస్టస్‌తో పరిచయం పెంచుకోవాలంటే డాక్టర్‌గానీ, ప్రొఫెసర్‌గానీ అయి ఉండాలన్నమాట"
ఎవరూ మాట్లాడలేదు.
అతడు వాణీవైపు చూసి, "వాణీ! పదిరోజుల్లో నాపేరుముందు డాక్టరు అని రావాలి. పేరు వెనుక పి. హెచ్.డి కావాలి. ఆ ఏర్పాట్లు నువ్వు చూడు"
బాంబుపడ్డట్టు అదిరిపడ్డారు అక్కడివాళ్ళు కొంచెం సేపు పాటు అతడు చెప్పినది వాళ్ళకి అర్థం కాలేదు.
"ఏ యూనివర్సిటీనుంచి ఇప్పిస్తావో నీ ఇష్టం. ఏ సబ్జెక్టులో ఇప్పిస్తావోకూడా నీ ఇష్టమే. నాకు మాత్రం డాక్టరేట్ కావాలి."
ఈలోపులో వాణీతేరుకుంది. నమ్రతగా, "మీక్వాలిఫికేషన్ ఏమిటిసార్" అనిఅడిగింది.
"ఇంగ్లీషులో సంతకం పెట్టగలను. బాగా మాట్లాడగలను తెలుగులో ఓనమాలు వ్రాయగలను. ఒకటోక్లాసు సర్టిఫికెట్ వుంది."
ఆమె లేచి వెళ్ళిపోయింది. తనమీద పెట్టబడింది చాలా పెద్ద బాధ్యత అని ఆమెకి తెలుసు. అందులోనూ పదిరోజుల్లో అంటే ఈ క్షణంనుంచీ దానికోసంపనిచెయ్యాలి. రాబోట్ తనలో తను అనుకుంటున్నట్టు "పదిరోజుల్లో డాక్టరేటా-అందులోనూ ఒకటో క్లాసు పాసయినవాడికి" అన్నాడు.
అతడు రాబోట్ దగ్గిరకి వెళ్ళాడు. ఒక అనూహ్యమైన కసి అతడి మొహంలో కన పడుతూంది, "ఈ ప్రపంచంలో-ముఖ్యంగా భారతదేశంలో ఏదీ అసాధ్యంకాదు! మామూలు సబ్జెక్టు కాదు-పదిరోజుల్లో లిమ్నాలజీలోనో ఏకాలజీలోనో డాక్టరేట్ తీసుకుంటాను చూస్తూవుండు"

ఎప్పుడూ సాధారణంగా కనపడని కసి అతడి మొహంలో కనపడేసరికి రాబోట్ చకితుడై అక్కణ్నుంచి వెళ్ళిపోయాడు. అంతలో వెనుకనుంచి అతడి భుజంమీద చెయ్యిపడింది. సింహం.

అతడిప్పుడు అసిస్టెంట్‌లాలేడు. ఇరవై సంవత్సరాల క్రితం స్నేహితుడిలా ఉన్నాడు. "ఎందుకి ప్రపంచంమీదా, మనుష్యుల బలహీనతల మీదా నీ కింత కసీ, ఉక్రోషం, ఆడుకోవాలన్న తపనా?"

"నీకెందుకు ఆ అనుమానం వచ్చింది.''

"నిజంగా డాక్టర్ ఫాస్టస్ పక్కన ఓ అరగంట కూర్చోవటం కోసం నువ్వీ డాక్టరేట్ సంపాదించటంలేదు. నీకున్న ఈగో తృప్తిపర్చుకోవటానికి, వ్యవస్థ మూర్ఖత్వాన్ని నిరూపించటానికి కసితో ఇది చేస్తున్నావ్. అవునా?

అతడి మొహంలో మునపటి రిలాక్సేషన్ వచ్చింది. ''కొంతవరకూ నువ్వు చెప్పింది నిజమే అయినా, పూర్తిగా కాదు. డాక్టర్ ఫాస్టస్‌తో పదిరోజులు సన్నిహితంగా వుండాలంటే ఆ మాత్రం డిగ్రీ ఉంటే బావుంటుందనుకున్నానంతే. ఒకవేళ ఇందులో నా మానసిక సంతృప్తిఉన్నా అందులో తప్పులేదు. ఈ ప్రపంచం నాకు చేసిన అన్యాయానికి నేను పూర్తి సాడిస్ట్‌గా మారలేదు. అంతవరకూ సంతోషం. అతడు వెళ్ళి కిటికీ దగ్గిర నిలబడి బయటకు చూడసాగాడు. తొమ్మిదన్నర కావొస్తోంది. దూరంగా రోడ్డు మీద జనం ఆఫీసులకి చీమలబారులా కదిలి హడావిడిగా వెళుతున్నారు.

గొప్ప యంత్రాంగం ఇది.

సెక్రెటేరియేట్లలోనూ, ఆఫీసుల్లోను ఈ మధ్య జనం గానుగెద్దుల్లా పని చేస్తారు. అయిదు సంవత్సరాలు గడిచేసరికి మహాసంబరపడిపోతూ ఓట్లు వేస్తారు. మళ్ళీ ఇంకో ప్రభుత్వం వస్తుంది. మళ్ళీ అయిదేళ్ళు పనిచేస్తారు. పనిచేసేవాళ్ళు చేస్తునే ఉంటారు. తెలివైన వాళ్ళు సంపాదిస్తూనే ఉంటారు. అన్నిటిలోకి పెద్ద బిజినెస్ రాజకీయం...

...అరగంటలో వాణి పేపర్లతో వచ్చింది. దాని హెడ్డింగ్ ఈ విధంగా ఉంది- ''ఒకటో క్లాసు కూడా పాసవకుండా డాక్టరేట్ సంపాదించటం ఎలా? – రెండు పద్ధతులు"

(డి-ఆలమ్ అన్నది రచయిత కల్పన) (ఇంకావుంది)

యర్రంశెట్టి శాయి హ్యూమరాలజీ -16

నిరాహారదీక్ష లేక బగారా బైగన్

మా నిర్భయ్ నగర్ కాలనీ ఎప్పుడూ ఏదొక సందడిగా ఉండటం మామూలేకదా!

అందులోనూ అలా వారానికొకసారయినా సందడిగా ఉండేట్లు చేయడం మా కాలనీ ఆర్గనైజింగ్ సెక్రటరీ శాయిరాంకి మరీ సరదా!

వీధికుక్కల్నిపట్టి బండిలో పడేస్తూ వేటాడే మున్సిపల్ బండిలాంటి ఆర్టీసీ బస్సులో పడి అప్పుడే ఆఫీసునుంచి ఇంటికి చేరుకున్నాను.

స్నానం వగైరాలు ముగించి ఇలా 'టీ' తాగి అలా న్యూస్ పేపరు పక్కింటాయనను అడిగి తెప్పించుకున్నానో లేదో శాయిరామ్ హడావుడిగా వచ్చేశాడు.

"త్వరగా పదగురూ! మీటింగుంది!" అన్నాడు గడపకో నిలబడి.


"మళ్ళీ ఏం మీటింగు?" చిరాకుగా అడిగాను,

"మన కాలనీరోడ్డు అధ్వాన్నపు స్థితిని గురించి మనం తీసుకోవాల్సిన చర్యల కోసం మీటింగ్ ఏర్పాటు చేశాంకదా! త్వరగా పద! అందరూ వచ్చేశారు!"

ఇంక తప్పదని లేచి బయల్దేరాను.

అప్పటికే జనార్ధన్ మైక్ ముందు నిలబడి మాట్లాడుతున్నాడు.

"కాలనీవాసులందరికీ నమస్కారం! సోదరులారా! మన కాలనీరోడ్డు వేసి ఎంతకాలమయిందో ఎవరికీ తెలీదు. పాత నైజాం స్టేట్ వాళ్ళు వేసిననాటి రోడ్డని కొంతమందీ, కాదు, శ్రీకృష్ణదేవరాయలు వేయించిన రోడ్డని మరి కొంతమందీ, కాదు, అశోకచక్రవర్తి బాటల కిరువైపులా చెట్లు నాటించే పథకం కింద ముందీబాట వేయించాడని ఇంకొంతమందీ-ఇలా అనేకమంది అనేక రకాల అభిప్రాయాలు వెలిబుచ్చారు. కానీ ఇటీవల మన కాలనీ డిటెక్టివ్ సాహిత్యం రచయిత్రి రాజేశ్వరిగారు పరిశోధించి ఈ రోడ్డుని హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వాళ్ళే వేశారనీ, అయితే అందుకు వాళ్ళు కంట్రాక్టర్ల కిచ్చిన బిల్లులే ఆధారమనీ తేల్చారు. ఎందుకంటే ప్రస్తుతం ఆ రోడ్డు ఉండేచోట దిగుడుబావుల్లాంటి గుంటలు తప్పితే ఇంకేమీ కనిపించటంలేదు. ఈ దారుణమయిన రోడ్డుకి, కనీసం రిపేర్లయినా చేయించమని మనం పెట్టుకున్న అర్జీల గురించి పట్టించుకునేవారే లేరు. అందు



చేత ఇప్పుడు మనం ఏం చేయాలో నిర్ణయించడానిగ్గాను ఇక్కడ సమావేశమయ్యాం!

ఈ విషయంలో అందరూ తమ తమ అమూల్యమయిన సూచనలు అందించవలసిందిగా కోరుతున్నాము-జైహింద్!'' అంటూ ఉపన్యాసం ఆపాడతను. ఎవరూ తప్పట్లు కొట్టలేదు

"ఆమధ్య రామంతపూర్ కాలనీవాళ్ళు ఇలాగే వాళ్ళ రోడ్డు రిపేరుకోసం నిరాహారదీక్ష చేసి, సాధించారు కదా! మనమూ అదేచేద్దాం!'' అన్నాడు గోపాల్రావ్.

"అవును! ఈరోజుల్లో అదొక్కటే ఎఫెక్టివ్ మెథడ్'' అన్నాడు రెడ్డి.

''అవునవును। అదే బెస్ట్-'' అంటూ అరిచారు ఇంకొంతమంది.

అప్పటికప్పుడే గోపాల్రావ్ సూచన ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

''ఇప్పుడు మనలో నిరాహారదీక్ష ఎవరు

చేయాలోకూడా మనం నిర్ణయం తీసుకుంటే రేపే నిరాహారదీక్ష ప్రారంభించవచ్చు!'' అన్నాడు శాయిరామ్ మైక్ ముందుకొచ్చి.

అందరూ మొఖమొఖాలు చూసుకున్నారు పరిస్థితి గమనించి జనార్దన్ మైక్ దగ్గర కొచ్చాడు.

''మనలో ఎవరయినా వాలంటీర్లు నిరాహారదీక్ష కోసం తమ పేర్లు ఇవ్వవలసిందిగా కోరుతున్నాం!'' అన్నాడు చిరునవ్వుతో.

అందరూ ఎవరయినా పేర్లు ఇస్తున్నారేమోనని వెనక్కి తిరిగిచూశారు. కాని ఒక్కడూ నోరుమెదపలేదు.

''కేవలం మగాళ్ళే నిరాహారదీక్ష చేయాలనేంలేదు, స్త్రీలు కూడాపాల్గొంటే బావుంటుంది!'' అన్నాడు రెడ్డి.

అయినా ఎవరూ ముందుకి రాలేదు.

''ఎవరో ఎందుకు? మన కాలనీ కమిటీ కార్యనిర్వాహకవర్గం వారందరూ చేస్తే సరిపోతుంది!'' అనరిచాడు రంగారావ్ వెనుకనుంచి.

నా గుండెలు ఝల్లుమన్నాయ్. గోపాల్రావ్, జనార్దన్, శాయిరామ్‌ల మొఖాలు కూడా పాలిపోయినయ్‌గానీ అది కనిపించకుండా నానా తంటాలూ పడుతున్నారు.

''అవ్! జర పేరుగిట్టి ఉన్నోళ్ళు చేస్తేనే ఖదరుంటది!'' అన్నాడు యాదగిరి.

అందరిలోకీ ముందు జనార్దనే కోలుకున్నాడు.

"సోదరులారా! మేము నిరాహారదీక్ష చేయటానికి మాకేం అభ్యంతరం లేదు! కానీ ఇక్కడో టెక్నికల్ డిఫికల్టీ ఉంది. ఆదేంటంటే వేరేవాళ్ళు ఎవరయినా నిరాహారదీక్ష ప్రారంభించినట్లయితే – మేము అధికారుల దగ్గరకూ, ఇతర రాజకీయ నాయకుల దగ్గరకూ వెళ్ళి వత్తిడి తెచ్చి త్వరగా రోడ్ రిపేర్ చేయించేందుకు వీలుంటుంది. కనుక మీలోనే ఎవరో కరు"

మళ్ళీ నిశ్శబ్దం.

రెడ్డి మైకు ముందు కొచ్చాడు.

"ఇంతకాలం ఎన్నో ధైర్యసాహసాలకు పేరు పొందిన మన కాలనీలో నిరాహారదీక్ష జరిపేందుకు ఒక్క వ్యక్తి కూడా ముందుకు రావటం లేదంటే మన కాలనీకే అవమానం! నిజానికి నిరాహారదీక్షకు నేనంటే నేనని జనం తోసుకు రావాలి!"

హఠాత్తుగా జనంలో తోపులాట కనిపించింది.

రెడ్డి ఆనందపడ్డాడు.

"ఆ ఇదే మనక్కావలసింది! నేనంటే కాదు నేనని తోసుకొస్తున్నారు మనవాళ్లు"

"నువ్వేడ దొరికినావయ్యా! ఆళ్ళు నేనంటే నేనని కాదు దకలా యిస్తున్నది. నువ్వంటే కాదు నువ్వని తోస్తున్నను!"

అరగంట గడచిపోయింది.

గోపాల్రావు మైక్ ముందు కొచ్చాడు.

"సోదరులారా! మన కాలనీ యాక్టివ్ మెంబరయిన శ్యామ్రావ్‌గారిని నిరాహార దీక్ష చేయవలసిందిగా మీ అందరి తరపున కోరుతున్నాను ఎందుకంటే ఆయనకు రాజకీయాల్లో కూడా అనుభవం ఉన్నది గనుక!"

అక్కడున్నవారి కరతాళధ్వనులు ఆకాశాన్నంటినయ్.

శ్యామ్రావ్ గాబరాగా నుంచున్న చోట నుంచే అరచాడు.
"నాకు ఆనందమే కానీ - నేను ఇవాళ అర్జంటుగా ఖమ్మం వెళ్ళాలి" అన్నాడు శ్యామ్రావ్.
"ఎందుకు?"
"అక్కడ మా తమ్ముడి పెళ్ళి ఉంది" అన్నాడతను.
"అదేమిటి? మీకెవరూ తమ్ముళ్ళు లేరని చెప్పారుగా?"
"అది కేవలం ఈ పాడు మతిమరుపు వల్ల చెప్పి ఉంటాను! క్షమించండి! వస్తా! బస్సుకి టైమయింది" అంటూ అక్కడినుంచి వెళ్ళిపోయాడతను.
"పోనీ రెడ్డిగారినే చేయమనండి" ఎవరో అరిచారు.
రెడ్డి అదిరిపడ్డాడు.
"అయ్యో! నా పేరు ఎవరూ చెప్పేంత వరకూ కూడా నేను ఆగేవాడిని కాను! అంత ఇష్టం నాకు నిరాహార దీక్షంటే! కానీ ఈ మధ్య మా డాక్టరుగారు నేను ప్రతిరెండుగంటలకూ ఓసారి ఫలహారమో భోజనమో చేయాలనీ లేపోతే దారుణ మయిన కడుపు నొప్పి వస్తుందనీ చెప్పారు. అంచేత ఇలాంటి అద్భుత మయిన అవకాశం పోగొట్టుకోవాల్సి వచ్చినందుకు నాకెంతో ఇదిగా ఉంది" అన్నాడు నెమ్మదిగా స్టేజి దిగి ఓపక్కగా నిలబడ్డాడు.
జనార్ధన్ మైక్ ముందుకొచ్చాడు.
"సోదరులారా! ప్రస్తుత పరిస్థితిలో ఒకే ఒక మార్గం కనబడుతోంది. అదేం టంటే అందరి ఇళ్ళ నంబర్లూ చీటిమీద రాసి అందులోనుంచి ఓ చీటి తీసి ఆ ఇంటినెంబరున వాళ్ళతో నిరాహారదీక్ష చేయించడం! ఎలా వుంది మన ప్లాను" అంతా "అద్భుతం" అంటూ తప్పట్లు కొట్టారు.
మరుక్షణంలో అందరి ఇంటి నంబర్లూ చీట్లమీద వరుసగా రాసి ఓ కప్పుగా పోశారు. ఓ ఆరేళ్ళ కుర్రాడిని పిలిపించి ఆ పోగులోనుంచి ఓ చీటి తీయమన్నారు అంతా నిశ్శబ్దం అలుముకుపోయింది. కుర్రాడు చీటీ తీసి జనార్ధన్కిచ్చాడు. జనమంతా ఊపిరి బిగపట్టి చూస్తున్నారు. శాయిరామ్ ఆ చీటీ తీసి మైక్ లో ఆ ఇంటినంబరు చదివాడు.
చదివిన మరుక్షణం మధ్యను ఓ దబ్బు మన్న శబ్దం వినిపించింది. అందరూ కోలాహలంగా అటువేపు పరుగెత్తి మూగారు. నేనూ పరుగెత్తి "ఏమిటి! ఏం జరిగింది" అనడిగాను.
"ఎవరో పడిపోయారు!" అన్నాడు రెడ్డి పడిపోయిన అతని ముఖంమీద నీళ్ళు కొట్టాక నీరసంగా లేచి నిల్చున్నాడు.
అతనిని చూస్తూనే గుర్తుపట్టాను వెంకట్రావ్.
"ఇంటినంబరు ఇంకోసారి చెప్పండి!" అన్నాడతను నీరసంగా.
శాయిరామ్ ఇంటి నెంబరు మళ్ళీ చదివాడు.
"ఎవరిదీ ఇంటి నంబరు?" అడిగాడు జనార్ధన్.
"మాదే!" అన్నాడు వెంకట్రావు నీరసంగానే
"ఓహో అదా సంగతి! మరింకేం? ఇలాంటి అవకాశం దొరికినందుకు ఆనందించక అలా కంగారుపడతావేమయ్యా"

అప్పటికప్పుడే వెంకట్రావ్‌ని స్టేజీమీదకు తీసుకెళ్ళి అందరికి పరిచయం చేశాడు గోపాల్రావ్.

"సోదరులారా పువ్వు పుట్టగానే పరిమళిస్తున్నట్లు, వెంకట్రావ్‌గారికి చిన్నప్పటి నుంచికూడా నిరాహార దీక్షలంటే ఇష్టం. అట అలాంటి మహానుభావుడికే మళ్ళీ అలాంటి అవకాశం రావడం నిజంగా చాలా గొప్ప విషయం! చాలా అద్భుతమయిన విషయం! చాలా..." అని ఇంక మీద పదాలు దొరకక "అంతే!" అన్నాడు.

మీటింగ్ ముగిసిపోయింది.

వెంకట్రావ్ పైకి ధైర్యంగా ఉన్నట్లే కనబడుతున్నా, లోలోపల తెగ భయపడుతున్నట్లు కనిపించాడు.

"సుమారుగా ఎన్ని రోజులు నిరాహార దీక్ష చేయాలంటారు?" అన్నాడు దిగులుగా.

"అ. ఎంత-నాలుగయిదు రోజులు - ఈలోగా మేము 'ఊరేగింపులు, ధర్నాలు, జరిపి కనీసం వెంటనే పని మొదలు పెడతామన్న 'హామీ' అయినా తీసుకుని నిరాహార దీక్ష విరమింపజేసేస్తాం!"

"ఓస్! ఇంతేనా! నాలుగయిదు రోజులు ఓ లెక్కలోదా ఏమిటి? ఎనిదేళ్ళ క్రితం నాకు జ్వరం వచ్చినప్పుడు పది రోజులు తిండి లేకుండా గడపలేదా ఏమిటి?" అన్నాడు ఉత్సాహం తెచ్చుకుంటూ.

"అంతేకాదు! ఇంకో సంగతి కూడా

ఆలోచించు! నువ్వెలాగూ ఎలక్షన్లో నిలబడాలనుకుంటున్నావ్ కదా దానికి ఇంతకంటే మంచి ఛాన్స్ దొరకదు. ఈ నిరాహార దీక్షతో నువ్వు పెద్ద పాపులర్ ఫిగరయిపోతావ్ ఈ ఏరియాలో! మన నాయకులు చాలా మంది ఇలాగే కదా ఎన్నికయింది!" అన్నాడు రెడ్డి ప్రోత్సాహం ఇస్తూ.

ఆమాట వెంకట్రావ్ మీద షార్ట్ సర్క్యూటింగ్ లాగా పనిచేసింది.

"అవును! ఎలక్షన్లు కూడా దగ్గర కొస్తున్నాయ్ కదా! నాలుగయిదు రోజులేకాదు! ఇంకోరోజు ఎక్కువయినా ఫరవాలేదు నేను బ్రహ్మాండంగా నిరహార దీక్ష చేస్తాను" అన్నాడు వెంకట్రావ్.

వెంకట్రావ్ వెళ్ళిపోయాక మా కార్యవర్గం మళ్ళీ అత్యవసర సమావేశం జరిపాము.

"వెంకట్రావ్ నిరాహార దీక్ష చేయటం ఖాయమేగానీ, వాడికి మంచి వంటకాలంటే కొంచెం వీక్‌నెస్ ఉన్న విషయం మీకు గుర్తుంది కదా?" అన్నానేను.

"అవునవును! ఈడెన్ గార్డెన్‌లో వాడు చేసిన పని ఎలామరచిపోతాం!" అన్నాడు శాయిరామ్. ఈడెన్ గార్డెన్ అనే ఒక మారేజ్ హాల్! ఓ రోజు మేమందరం మాట్నీ సినిమా కెళ్ళి ఆ రోడ్ వెంబడి వస్తోంటే - ఆ పెళ్ళి ఆవరణలో నుంచి నోరూరించే వంటకాల వాసనలు వచ్చి ఎటాక్ చేసినాయ్.

"ఆహా! బగారా బైగన్" అన్నాడు వెంకట్రావ్ గట్టిగా వాసన పీలుస్తూ.

ఆతనికి అత్యంత ప్రీతికరమయిన వంటకాల్లో బగారా బైగన్ (గుత్తి వంకాయ కూర) ఒకటన్న విషయం మా అందరికీ తెలుసు.

"అయితే ఏమంటావ్?" అడిగాడు గోపాల్రావ్.

"నేను వెళ్ళి భోజనం చేసి వస్తాను-మీరు పదండి!"

"అదేమిటి? ఇది ముస్లిమ్స్ పెళ్ళి కదా? ఎలా వెళ్తావ్?" ఆశ్చర్యంగా అడిగాడు జనార్దన్

"అయితేనేం? హిందూ-ముస్లిమ్ భాయ్! భాయ్! ఖుదా హాఫీజ్!" అనేసి పెళ్ళిలోకి జొరబడిపోయాడు

గంటసేపటి తర్వాత కాలనీలో మా ఇంటి ముందు నుంచి టిఫిన్ కారియర్ పట్టుకెళ్తూంటే భోజనం చేశాడో లేదో కనుక్కుందామని పిలిచాను.

"భలేవాడివే గురూ! భోజనం చేయకపోవడం ఏమిటి? తీరాచూస్తే ఆ పెళ్ళి ఎవరిదోకాదు! మనాఫీసులో హాకీప్లేయరు నిసార్‌గాడు లేడూ? వాడికి చాలాదూరపు బంధువులట! నేను నిసార్‌గాడి ఫ్రెండ్‌నని పరిచయం చేసుకుని దూసుకెళ్ళిపోయాను. నాకు బగారా బైగన్ ఇష్టమన్జెప్పి - కారియర్‌లో కొంచెం కూర ఇమ్మని రిక్వెస్ట్ చేస్తే పాపం ఆ పెద్దమనిషి పేరేటంటే...ఆ! అబ్దుల్ కాదర్ అదే పిల్ల తండ్రి వెంటనే ఈ టిఫిన్లో బగారా బైగన్ బోలెడు పెట్టి ఇచ్చాడు. టిఫిన్ రేపొద్దున్న వాళ్ళింట్లో ఇచ్చేస్తానని చెప్పాను"

ఇది ఒక్కటే కాదు! ఇలాంటి కథలు కాలనీలో ఎన్నెన్నో జరిగినయి.

యాదగిరి వాళ్ళింట్లో బంగాళా దుంపల బజ్జీలు చేస్తున్నారని తెలిసి అమాంతం

వంటింట్లోకెళ్ళి ప్లేటు తీసుకుని కూర్చోవటం, జనార్దన్ వాళ్ళింట్లో పెసరట్లు వేస్తున్నట్లు వాసనను బట్టి పసిగట్టి లోపలకు దూరి జనార్దన్ భార్యను అడిగి డజను పెసరట్లు వేయించుకుని తినేయడం-ఇది రాత్రానను చాలా మామూలు విషయమైపోయింది మా అందరికీ.

''క్యాకీభాయ్! మనోడు మంచిగ నిరాహారదీక్ష చేస్తాడని నాకు నమ్మకం లేదు!'' అన్నాడు యాదగిరి.

ఏదేమయితేనేం! వెంకట్రావ్ నిరాహారదీక్షలో ఉన్నన్ని రోజులూ మా కాలనీలో ఎవరూ వాడికిష్టమయిన వంటకాలు చేయకూడదన్న తీర్మానం ఒకటి పాస్ చేశాము మర్నాడు [illegible]ద్దన్న గోపాలరావ్ అన్ని పేపర్లలోనూ వెంకట్రావ్ ఫోటో వేసి నిరాహార ప్రారంభించబోతున్న న్యూస్ రాయించేశాడు.

దాంతో మా ఏరియాలో పెద్ద సంచలనం చెలరేగింది.

మా కాలనీ అవతల దూరంగా ఉన్న వీకర్ సెక్షన్ కాలనీ వాళ్ళంతా పది గంటలకల్లా ఆనందంగా మా కాలనీ

కొచ్చేశారు-నిరాహారదీక్ష తంతు చూడ్డానికి.

రోడ్డుపక్కనే ఉన్న పేద్ద షామియానాలోకి వెంకట్రావ్‌ని తీసుకెళ్ళాం. వెంకట్రావ్‌కి ఎక్కడిదో రాజకీయనాయకుడి డ్రస్ తగిలించారు మా వాళ్ళు.

నిజం చెప్పొద్దూ! ఆ వేషం వాడికి సూటయింది! ఇక గుణగణాలంటారా! అవీ రాజకీయనాయకుడి గుణాలకు దగ్గరగానే ఉన్నాయ్. ఆఫీస్‌లో లంచాలు పడుతూంటాడు. మందు కొడుతూంటాడు-ఇలా మరికొన్ని చిల్లర మరలవాట్లు ఉండనే ఉన్నాయ్! అంచేత రాజకీయాల్లోకి దిగాలనే వాడి కోరికలో అసమంజసం ఏముంది? షామియానాలోకి రాగానే మా కాలనీవాళ్ళు రెండు దండలు వేశారు మెడలో. ఆ తరువాత వీకర్ సెక్షన్ కాలనీ వాళ్ళందరూ కలిసి ఓ దండవేసి మొఖానికి బొట్టు పెట్టారు. ఎందుకంటే ఆ రోడ్ పాడవటం మూలాన ఆర్టీసీ బస్‌లు ఆ రోడ్డుమీద తిరగడం మానేసినయ్. ఆటోరిక్షాలవాళ్ళు, రిక్షావాళ్ళూ ఆ రోడ్డుమీదససేమిరా నడవడానికి వప్పుకోవటంలేదు. ఇందువల్లమాతోపాటు కాలనీవాళ్ళుకూడా నరకయాతన అనుభవిస్తున్నారు.

వెంటనే మేమంతా నినాదాలు ప్రారంభించాం.

"వెంకట్రావ్" అన్నాడు యాదగిరి.

"జిందాబాద్" అన్నాం మేము.

"ప్రజలకోసం ప్రాణాలర్పించడానికి సిద్ధపడి నిరాహారదీక్ష చేస్తున్న వెంకట్రావ్ వర్ధిల్లాలి."

"దేశ్‌కీ నేతా-"

"వెంకట్రావ్ బన్‌తా!"

"దేశ్‌కీనేతా"

"వెంకట్రావ్ బన్‌తా"

"వెంకట్రావ్-వెంకట్రావ్"

"జిందాబాద్-జిందాబాద్"

వెంకట్రావ్ షామియానాలో ఏర్పాటు చేసిన పరుపుమీద కూర్చున్నాడు. ఆ రోజు ఆదివారం కాబట్టి అందరం షామియానాలోనే గడిపాము.

సాయంత్రమయేసరికి వెంకట్రావ్‌కి భోజనం మీదకు మనసు మళ్ళినట్లుంది.

"మీ ఇంట్లో ఏం కూర?" అని అందరినీ అడగడం ప్రారంభించాడు.

మేము ముందేం చెప్పాలో నిర్ణయించుకుని ఉండడంవల్ల "అబ్బే! కూరేంలేదు పచ్చడీ, చారూనూ! అసలే ఎండలుకదా కూరగాయలు దొరకటంలేదు!" అంటూ చెప్పేశాము.

"పోనీ రాత్రి పొద్దుపోయాక కొంచెం పచ్చడన్నం లాగిస్తాను-ఏమంటారు?"

అందరం అదిరిపడ్డాం.

"అదేమిటి? నిరాహారదీక్ష ప్రారంభించాక పచ్చడన్నం అంటావేమిటి?"


"ఆ! ఎవరూ చూస్తారు లెస్తూ! అంతా మన కాలనీ వాళ్ళేగా"

"అయినాగాని అట్లా తినొద్దు తమ్మి! గట్లచేస్తే గలత్ అవుతది! నేనే నిన్ను అరెస్ట్ జేయాల మళ్ళా!" అన్నాడు ఓ మీసాలతను.

అందరం ఆ మీసాలతనివంక ఆశ్చర్యంగా చూశాం! అవి మా కాలనీ తాలూకు మీసాలు కావు.

"మీరెవరు?" మర్యాదగా అడిగాము.

"పోలీస్ డిపార్ట్‌మెంట్! ఈ నిరాహార



దీక్షలు చేసేటోళ్లు గిసంటి దంచాలుచేయ కుండామ క్షీలోపహరాకొచ్చినా" అన్నాడ తను వెంకట్రావ్ మొఖంమాడిపోయింది.

"అబ్బే - మా వాడు 'జోక్' కోసం అంటున్నాడంతే!" అన్నాం మేము.

"అవున్సార్! ప్యూర్ 'జోక్స్' అంతే!" అన్నాడు వెంకట్రావ్ అతి కష్టం మీద నవ్వుతూ.

"ఆయనెప్పుడూ అంతే నన్నా! భోజనం చేస్తా, చేస్తానని దిల్లగీ చేస్తుంటాడు!" అన్నాడు యాదగిరి.

ఆ రాత్రి గడచి పోయింది.

మేమంతా ఆ సాయింత్రం పెద్ద ఊరేగింపుతో మున్సిపల్ కార్పొరేషన్ కెళ్ళి స్పెషల్ ఆఫీసర్‌కి ఓ మెమొరాండం అందజేయాలని నిర్ణయించుకున్నాం.

తీరా ఆఫీస్‌నుంచి వచ్చేసరికి అక్కడి దృశ్యం భయం కలిగించింది.

షామియానా కెదురుగా ప్రభుత్వ మొబైల్ కాంటీన్ వాన్ ఆగి వుంది. అందులో వివిధ రకాల ఫలహారాలు వాసనలు ఘుమఘుమ లాడుతూ బయటి కొస్తున్నాయ్.

వెంకట్రావ్ ఆ కాంటీన్ వేపే గుడ్లప్పగించి చూస్తున్నాడు. మా కాలనీలో పిల్లలు కొంత మంది అప్పటికే వాన్ చుట్టుచేరి మిరపకాయబజ్జీలు తినేస్తున్నారు నేనూ, యాదగిరి హడావిడిగా వాన్ దగ్గరి కెళ్ళాం.

"ఈవాన్ ఈడకెళ్ళి తీసేయాలి జల్ది" అన్నాడు యాదగిరి డ్రైవర్‌తో.

డ్రైవర్ చిరునవ్వు నవ్వాడు.

"ఎందుకు తీయాలి సార్! ఇది మీ సొంత భూమా?"

"కాకపోయినా గానీ మా కాలనీవాళ్ళ అనుమతి లేనిదే లోపలకు రావద్దు."

" మాకు పోలీస్ కమిషనర్‌గారు పర్మిష నిచ్చారు!"

ఇద్దర ఉలిక్కి పడ్డాం.

"పోలీస్ కమీషనర్‌గారా?"

"అవును!"

"ఆయనెందుకిచ్చారు పర్మిషన్?"

"ఇయ్యాళ రేపు ఈ నిరాహార దీక్షలు బంద్ చేయనికి కొత్త అయిడియా చేసిన్రను. గిట్లా కాంటీన్లు పెట్టి నిరాహార దీక్ష చేసేటోళ్ళకు ఫలహారాలు సూపిస్తే ఆళ్ళు ఆ దీక్ష బంద్‌చేసి తినేడిది షురూ చేస్తరు"

మా కందరికి కాళ్ళు చేతులూ వణక సాగినయ్.

మిగతా వంటకాలు చేసినన్ని రోజులు వెంకట్రావ్‌ని ఏలాగోలా ఆపవచ్చుగానీ, ఆలూ బజ్జీలూ, పెసరట్లు, బగరా బైగన్ తయారుచేస్తే మాత్రం వెంకట్రావ్‌ని భగవంతుడు కూడా ఆపలేడు.

ఈ లోగా వీకర్ సెక్షన్ కాలనీవాళ్ళు ఊరేగింపుగా వచ్చేశారు మా కాలనీకి.

"పదండి జల్దీ!"అన్నారు వాళ్ళ లీడర్లు.

అప్పటికప్పుడే మా కాలనీవాళ్ళు ఆడా మగా అంతా ఊరేగింపులో కలిసి పోయాం. వెంకట్రావ్ మొబైల్ కాంటీన్ కెళ్ళకుండా యాదగిరిని కాపలా పెట్టాం

ఆడవాళ్ళ జట్టుకి రాజేశ్వరి నాయకత్వం వహించింది.

"మనిషికి కూడూ బట్టేకాదోయ్, రోడ్డు కూడా ఉండాలోయ్" అంటూ పాటలు పాడుతున్నారు కొంతమంది.

మెమొరాండం సమర్పించాక తిరిగి వచ్చే ప్పుడు ఆర్టీసి బస్సులమీద రాళ్ళు రువ్వారు మాలో కొంతమంది. ఏమి టంటే శాస్త్రంకోసం రువ్వారిట అన వాయితీ చెడగొట్టకూడదని! మేము వెంటనే అడ్డుపడి ఆపివేశాము.

మర్నాడు పేపర్లో వార్త మా కందరికీ ఆశ్చర్యం కలిగించింది.

మంత్రిగారు స్వయంగా మా కాలనీ రోడ్డు స్థితి సమీక్షించేందుకు మరో రెండు రోజుల్లో వస్తున్నారట! అయితే వారొచ్చే లోగా నిరాహార దీక్షలు ఆపేయాలట!

అప్పటికప్పుడు ఎమర్జెన్సీ మీటింగ్ జరిపాము.

"ఇదంత మోసం! మనవాడు నిరాహార దీక్ష ఆపేశారంటే-మళ్ళీ రోడ్డు గతి ఎవరూ పట్టించుకోరు!" అన్నాడు గోపాల్రావ్.


"అవును! రామగిరి కాలనీలో అలాగే జరిగిందికదా!'' అన్నాడు రెడ్డి.

ఆ సాయంత్రం పోలీస్ కమిషనర్ స్వయంగా మా కాలనీ కొచ్చారు పెద్ద వ్యాన్ వేసుకుని.

అందరూ షామ్యానాకెదురుగ్గానే కుర్చీలు వేసుకుని రకరకాల ఫలహారాలు ప్లేట్లో తీసుకుని వేడివేడిగా తినసాగారు. మా అందరికీకూడా నోరూరిపోతోంది. వెంకట్రావ్‌కి ఆ దృశ్యాలు కనబడకుండా కొంతమంది అడ్డు నిలబడ్డాం. అక్కడ మూగిన కాలనీ పిల్లలను పిలిచి ఉచితంగా బజ్జీలు, సమోసాలు ఇచ్చారు పోలీసులు.

మేము పిల్లలను బావగొట్టి ఫలహారాలు వాపస్ చేసేశాము. లేకపోతే వెంకట్రావ్ లేచివెళ్ళి ఆ ఆఫీసరుకు తినేస్తాడేమోనని అనుమానం.

ఈలోగా మఫ్టీలో కొంతమంది కానిస్టే


గ్రామ గ్రామానికి
నీరు, విద్యుచ్ఛక్తి
ఇరవై అంశాల
కార్యక్రమ గాధ
కూడా ఇదే
83/446

బుల్స్ కాలనీ అంతా తిరిగి వెంకట్రావ్ కిష్టమయిన వంటకమేదో తెలుసుకోడా నికి ప్రయత్నించసాగారు. ఈ సంగతి తెలియగానే మేము పిల్లలందరినీ అన్ని ఇళ్ళకూ పరిగెత్తించి వెంకట్రావ్ కిష్ట మయినది 'బగారాబైగన్' అన్న సంగతి పోలీసులకు తెలియనీయవద్దని హెచ్చరి కలు చేశాము.

తమ ప్లాన్ పారిపోయేసరికి పోలీస్ కమిషనర్‌గారు కొత్త పథకం ఆలోచిం చారు. పూటకు అయిదారు రకాల వంట కాల చొప్పున తయారు చేసి వెంక ట్రావ్‌కి కనిపించేలా తినాలని ప్లాను! అందులో వెంకట్రావ్ కిష్టమయిన వంట కం ఉంటే అతగాడు ఒక ఎగిరి దూకి వచ్చేస్తాడని అయిడియా.

అదృష్టవశాత్తూ ఆరోజు వండిన వంట కాలలో బగారాబైగన్ రాలేదు ఓపక్క వెంకట్రావ్ పరిస్థితి విషమించిపోతోంది, "ఇంక చాల్లెండి! నాకాకలేస్తోంది- నేనుండను! కావాలంటే మరోసారి ఇంకో రెండు రోజులు చేస్తాను నిరాహార దీక్ష!'' అనసాగాడు అసహనంగా.

"పిచ్చివాడా! అంత తొందరెందుకు? ఓపక్క అసెంబ్లీలో నీ నిరాహారదీక్ష గురించిగొడవచేస్తున్నాం! ఇంకొక్క రోజు ఓపిక పట్టువాలు! ఈలోగా ఎవరో కరిహామీ అయినాతీసుకుంటాం కనీసం" అంటూ నచ్చజెప్పాము.

సరిగ్గా అప్పుడేకమిష్నరుగారు ఓ ప్లేట్లో వేడివేడి బజ్జీలు వేసుకొచ్చి ఎదురుగ్గా నిలబడి మా అందరికీ ఆఫర్ చేసేసరికి వెంకట్రావ్ స్ప్రింగులా ఎగిరి నిలబడ్డాడు అందుకోటానికి. అతని చేయి ప్లేట్లోకి వెళ్తూండగా మేమంతా ఒకదూకు దూకి వాడి చేయి నక్కివిరిచేసి వాడిని కిందపడేసి లేవకుండా నొక్కి పట్టాము.

పోలీస్ కమిషనర్ చిరునవ్వు నవ్వాడు. "మీ అందరినీ అరెస్టు చేస్తున్నాను" అన్నాడు నా దగ్గరకొచ్చి.

"ఎందుకు?"

"ఒక వ్యక్తిని నిర్బంధించి తిండి పెట్ట కుండా హత్య చేయడానికి ప్రయత్నిస్తు నందుకు''

''అతను నిరాహారదీక్ష చేస్తున్నాడండీ! మేమెక్కడ నిర్బంధించాం"

"అదేమిటి? పాపం అతని కిష్టమయిన ఆలూబజ్జీలు తిననీయకుండా అతనిని మీరు కూర్చున్నారు! ఇది నిర్బంధం కాదూ?"

'కాము-''

"మర్యాదగా అతనిని స్వేచ్ఛగా వదులు తారా, లేక మిమ్మల్ని వాన్‌లో తీసుకెళ్ళ మంటారా?" అంతరం చేసేది లేక దూరంగా జరిగాము.

వెంకట్రావ్ నెమ్మదిగా లేచాడు. అతని దృష్టి అంతా కమీషనర్ చేతిలో ఉన్న బజ్జీల ప్లేట్ మీదే ఉంది.

హఠాత్తుగా యాదగిరికో అయిడియా వచ్చింది.

కెవ్వున నినాదాలు ప్రారంభించేశాడు.


"వెంకట్రావ్-వెంకట్రావ్"

"జిందాబాద్-జిందాబాద్" అంటూ అర చారు ఆడా మగా అందరూ.

"రేపు ఎలక్షన్‌లో నిలబడబోయే వెంకట్రావ్!"

"వర్ధిల్లాలి!"

''ఆలూబజ్జీలూ''



"రేపు తినొచ్చు-"

"ఉల్లిపాయ పెసరట్లూ."

"రేపు తినవచ్చు!"

"బగారా .." మూడో స్లోగన్ ఇవ్వబోతుంటే నేను టక్కున యాదగిరి నోరు మూసేశాను.

"అది పోలీసులకు తెలియకూడదురా పక్షీ! తెలుస్తే అది వండి వాటికి చూపించారంటే వాడ్నింక ఎవరూ ఆపలేరు"

"అవ్ నా" అని నినాదం మార్చేశాడు యాదగిరి.

"ఆలూ బజ్జీ-పెసరట్టు"

"రేపు తినొచ్చు బోలెడు తినొచ్చు"

"ఇవాళ మాత్రం"

"ఛీ ఛీ!"

"పోలీస్ కమీషనర్ జిందాబా-"

డౌన్ డౌన్"

"పోలీస్ కమీషనర్ కాంటీను"

"గో బాక్"

మా కేకలు వెంకట్రావ్‌లో కొంచెం సంచలనం కలిగించినట్లుంది. వెనక్కి తగ్గి పచుపు మీద కూలబడ్డాడు మళ్ళీ. అప్పటి నుండే వెంకట్రావు పేరుతో జై జై నినాదాలుతో మోతెక్కించేశాడు యాదగిరి.

పోలీస్ కమీషనర్ ముఖం చిన్నబోయింది. కసిగా బజ్జీ న్నీ తనే తినేశాడు. ఇక్కడీ గొడవ జరుగుతుండగా, మాకు తెలీకుండా ఇంకో వ్యవహారం చాటున జరిగిపోయింది.

ఈలోగా కాలనీ పిల్లలందరినీ వాన్‌లో సరదాగా షికార్లు తిప్పుతామని తీసుకెళ్ళి, వాళ్ళందరికీ చాక్‌లెట్లు, బిస్కట్లు ఇచ్చి, పోలీస్ ఇన్‌స్పెక్టర్లు-వెంకట్రావ్ కష్టమయిన వంటకం గురించి తెలుకోడానికి ప్రయత్నించారట!

మొదట్లో మాకాలనీ పిల్లలు చెప్పటానికి నిరాకరించారట గానీ. చివరకు వాళ్ళ మన ఇండియా క్రికెట్ టీమ్ ఫోటో అండ్ ఆటోగ్రాఫ్ ఆల్బమ్ అందరికీ తలోటి ఇస్తామనే సరికి రహస్యం కాస్తా చెప్పేశారు. అయితే మేము చావ గొడతా మని ఈ విషయం మాకు చెప్పనేలేదు. మర్నాడు మొబైల్ కాంటీన్ వాళ్ళు గుత్తి వంకాయలు తెచ్చి మషాలా నూరడం కనిపించేసరికి మాపై ప్రాణాలు పైనే పోయాయి. అదృశ్యం వెంకట్రావ్‌కి కనబడకుండా యాదగిరి బోలెడు మంది కాలనీ వాళ్ళను కూడగట్టుకొని గోడలాగ అడ్డు నిలబడ్డాడు.

ఆ కూర రెడీ అయేలోపల ఎవరోక ముఖ్య అధికారినో, మంత్రినో, లేక ఏ ఛోటా రాజకీయ నాయకుడినో తీసు కొచ్చి తను ఈ విషయంలో జోక్యం కలుగజేసుకుంటున్నట్లు, అంచేత రోడ్డు రిపేరు విషయం తనకొదిలేయమని హామీ ఇచ్చి, వెంకట్రావ్‌ని నిరాహార దీక్ష విర మించమనికోరి నిమ్మకాయ నీళ్ళు ఇచ్చేసే ఏర్పాట్లు చేయడానికని శాయిరామ్, గోపాల్రావ్‌లు టాక్సీలో తిరగసాగారు. లేపోతే అందరి పరువూ పోయేలా వెంక ట్రావ్ ప్రవర్తిస్తాడనడంలో సందేహ మేం లేదు.

అందరం వెంకట్రావ్‌ని అంటిపెట్టుకునే కూర్చున్నాం.

ఈలోగా యాదగిరి పాలి పోయిన మొఖంతో మా దగ్గరకొచ్చి రహస్యంగా ఓ విషయం చెప్పాడు.

అదేంటంటే జంటనగరాల్లో కంతటికీ బగారా బైగన్ అద్భుతంగా వండగల పురానాపూల్ జాఫర్ అనే గజవంట గాడిని పిలిపించారట కమీషనర్‌గారు! ఆ వార్త విన్నాక ఎవరి మొఖాల్లోనూ రక్తం లేదు. ఇక మా పరువుని రక్షించ డం ఎవరివల్లా కాదు. ఎందుకంటే కేవ లం హైద్రాబాద్ నవాబు నిజాం తాలూకూ కుటుంబ సభ్యుల వివాహాలకే జాఫర్ బగారా బైగన్ వండుతాడనీ మిగతావారి నెవ్వరినీ లెక్క చేయడనీ-అతని వంట కం రుచి చూడడానికి ఢిల్లీనుంచి కూడా గొప్ప గొప్పోళ్ళ ప్రత్యేకంగా భోజనాని కొస్తారనీ మేమందరం కథలు విన్నాం! మరి కాసేపట్లో బగారా బైగన్ ఘుమ ఘుమలు మా కాలనీ అంతా వ్యాపించి నయ్. పోలీస్ కమీషనర్‌గారు వాళ్ళ షామియానాలో ఠీవిగా, సంతోషంగా, మమ్మల్ని దెబ్బ కొట్టబోతున్న ఆనం దంతో చిరునవ్వులు చిందిస్తూ కూర్చు న్నారు.

పురానాపూల్ జాఫర్ బగారా బైగన్ వండుతున్నాడన్న విషయ తెలిసి కాలనీ లోని ఆడాళ్ళందరూ అతనెలా వండు తున్నాడో చూసి నేర్చుకోవాలని అక్కడ గుమికూడిపోయారు.

"మీరందరూకూడా ఈపూట ఇక్కడే భోజనం చేయండమ్మా! ఏం ఫరవా లేదు. కన్సెషన్‌రేటు!" అంటున్నాడు కమిషనర్!

"అలాగే ఈ కూరచేసే పద్ధతికూడా ఓ కాగితం మీద రాయించి ఇవ్వండి అన్నయ్యగారూ?" అని ఆయన్నడుగు తున్నారు మా వాళ్లు.

మా అందరికీ మా ఆడాళ్ళమీదే వళ్ళు మండి పోతోందిగానీ ఏం చేయగలం!

మరికాసేపట్లో బగారాబైగన్ వాసనలు మరింత విరుచుకుపడ్డాయి. నిజం చెప్పొద్దూ నాకే నోరూరుతోంది!
"హా" అంటూ గాలి బాగా పీల్చాడు వెంకట్రావ్. "అది బగారాబైగన్! పురానాపూల్ జాఫర్ వండుతున్నాడు" అన్నాడు తన్మయత్వం పొందుతున్నట్లు కళ్లు మూసుకుని.
'నీకెలాతెలుసు?'ఆశ్చర్యంగా అడిగాము.
"లక్షమంది ఒకేసారి బగారాబైగన్ వండుతున్నా సరే! అందులో పురానా పూల్ జాఫర్ వంటకం ఒక్కసారి వాసన చూస్తే చాలు. గుర్తుపట్టేస్తాను. ఆహా! అబ్బ చూశారా! ఇంతమంచి నోరూరించే వాసనలు ఇంకెవరివల్లాకాదు ఆహా! ఆహా!"
మేము సాయిరామ్ వాళ్ళటాక్సీకోసం ఆత్రుతగా ఎదురు చూడసాగాం!
ఈ వెధవ ఇంక కొద్ది క్షణాలకంటె ఎక్కువ మా చేతుల్లో ఉండడని తెలిసి పోతోంది.
"ఆ! భోజనం రెడీ!" అంటూ అరిచారు కమీషనర్ గారు.
మరుక్షణం, సబిన్స్పెక్టర్లు, కానిస్టేబుల్స్ అందరూ బఫెడిన్నర్ ప్రారంభించేశారు
"ఎవరయినా సరే భోజనం చేయవచ్చు! కన్సెషన్ రేట్లో ఇస్తున్నాం! ఈ కన్సెషన్ కేవలం ఈ కాలనీ వాళ్ళకు మాత్రమే! "స్పీకర్లో పోలీస్ వాన్లో నుంచి వినబడింది
కొంచెం అడ్డం లేవండి! బగారాబైగన్ ఎలా వుందో ఊరికే చూస్తాను–" అన్నాడు వెంకట్రావ్.
"ఆఖర్లేదులే!అలాకూర్చో! రేపు జాఫర్కి ఎంత డబ్బయినా ఇచ్చినీకు వండించి పెడతాం!" అన్నాడు రెడ్డి.
"ఒక్కసారి లేవండి! చాలు!" బ్రతిమాలసాగాడు వెంకట్రావ్.
ఈలోగా కమీషన్ గారు స్వయంగా ఓ పెద్ద ప్లేటునిండా బగారా బైగన్ కూర పొగలు కక్కే వేడిది వడ్డించుకుని మరో ప్లేటులో చపాతీలు తీసుకొచ్చి వెంకట్రావ్కి కనిపించేట్టు ఓ కుర్చీలో కూర్చుని తినడం ప్రారంభించారు.
వెంకట్రావ్ నోరు వెళ్ళబెట్టేశాడు. గుడ్లు మిటకరించేశాడు. ఆశగా రొప్పటం ప్రారంభించాడు. నోట్లోనుంచీ లాలాజలం చుక్కలు చుక్కలుగా రాలుతోంది. నెమ్మదిగా ఆప్లేటు వంకే చూస్తూకూర్చున్న చోటు నుంచి లేచాడు.
పరిస్థితి విషమించి పోతుందని గమనించియాదగిరినినాదాలుప్రారంభించాడు
"వెంకట్రావ్- వెంకట్రావ్"
"జిందాబాద్ జిందాబాద్"
"పోలీసుల నక్క జిత్తులకు-"
"వెంకట్రావ్ లొంగడు-"
"పోలీసుల వంటకాలకు"
"వెంకట్రావ్ లొంగడు"
"పోలీస్ కమీషనర్"
"డౌన్ డౌన్"
"వెంకట్రావ్ నిగ్రహం"!
"వర్ధిల్లాలి!"
పోలీస్ కమీషనర్ వెంకట్రావ్ వేపు చిరునవ్వుతో చూశాడు.
వెంకట్రావ్కి ఏదో పూనకం వచ్చినట్లయింది. మాఅందరిచేతులూ ఎక్కడలేని బలంతో విదిలించుకొని పోలీస్ షామియానావేపు పరిగెత్తాడు.

యాదగిరి ఇంకా ప్రయత్నాలు మానలేదు
"వెంకట్రావ్ వెంకట్రావ్"
"జిందాబాద్ జిందాబాద్"
"పోలీస్ వాళ్ళ బగారాబైగాన్‌కి"
"మహాత్మా వెంకట్రావ్ లొంగడు"
వెంకట్రావ్ నిగ్రహం"
"వర్ధిల్లాలి"
"పోలీస్ కమీషనర్ బగారా బైగాన్"
"డౌన్ డౌన్"
ఆతరువాతఅంతాక్షణాల్లోజరిగిపోయింది.
వెంకట్రావ్ పెద్దప్లేటు బగారాబైగాన్ వేడివేడిగా వడ్డించుకొని ఆవురావురుమని తినేస్తున్నాడు.
మరుక్షణం నినాదాలు మారిపోయాయి.
"వెంకట్రావ్"
"డౌన్ డౌన్"
"వెంకట్రావ్ బగారాబైగాన్"
"నశించాలి"
అప్పుడే శాయిరామ్ వాళ్ళు ఎమ్మెల్యేలతో సహా కార్లో వచ్చేశారు.
"నిమ్మకాయ నీళ్లు సిద్ధంగా ఉంచారా? అడిగారాయన షామియానా దగ్గరకొచ్చి ఈలోగా పోలీస్ కమీషనర్‌గారు ఆయనకూడా బగారాబైగన్‌కూర-చపాతీలు ప్లేట్లు తీసికొచ్చి అందించే సరికి ఆయనకూడా మాట్లాడకుండా తినేయ సాగారు. మరి కాసేపటికి కాలనీలో పిల్లా పెద్దా అందరూ కన్సెషన్ టికెట్లు కొనుక్కొని నిలబడి భోజనం చేయటం కనిపించింది.

కేవలం మాకార్య నిర్వాహక వర్గంవాళ్ళు మాత్రం దూరంగానిలబడ్డాం.'నిరాహార దీక్షలు మొదలుపెట్టడంఆతరువాతరోజులు గడిచిన కొద్దీ అది అల్లరికి, దౌర్జన్యానికి ఆస్తినష్టానికి దారితీయటం ఇలా జరగకుండా మేము ఈ కొత్త పద్ధతి ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టాం! విజయవంతంగానే జరిగింది గనుక త్వరలో ఇది దేశమంతా ప్రవేశ పెట్టాలని సిఫార్సు చేస్తాం! "అన్నారు కమీషన్‌గారు మేము ఇహిహి అంటూ చిరునవ్వు నవ్వాము. *

దీపశిఖ

ఎ. శ్యామలారాణి

మరునాడు సాయంకాలం మాలవ్యాభవనం సంగీత ప్రియులతో,విద్వాంసులతో కిటకిటలాడుతోంది. పోటీ ప్రారంభమైంది. పాల్గొన్న పదిమందిలో ఆఖరున పిలవబడ్డాడు ముకుల్‌బాబు.

అసలే సన్నటి మనిషి. అందులో అస్వస్థత అతన్ని మరింత నీరసపెట్టింది. కొద్దిగా తూలుతూ స్టేజి ఎక్కేడు.

సితార్ చేతపట్టి ఎదురుగా కూచున్న నాకేసి నిశితంగా కృతజ్ఞతగా చూసేడు. 'జగద్ధాత్రిమా కరుణించింది' అన్న భావన ఆ కళ్ళల్లో తొణికిసలాడుతూంది. నేనెప్పటిలా తల దించుకోలేదు రెప్ప వాల్చలేదు.

నా కత్యంత ప్రియమైన మాల్‌కౌంస్ రాగాలాపన మొదలయింది. అతని ముఖంలో వింత తేజస్సు! అంతవరకూ నన్నే చూస్తూన్న అతని కళ్లు మూసుకున్నాయి. తన్మయత్వంతో మాధుర్యం వర్షం కురుస్తూంది. ఆ మధురనాదం నన్ను కూడా ఏ సుందర తీరాలకో లాక్కుపోతూంది.

జరిగిన కథ

బెనారెస్‌లో దీపశిఖ ధ్యేయానికి అందమైన అద్దొకటి ముకుల్ చక్రవర్తి పరిచయం. అతను సంగీత కళాకారుడూ, భావకుడూ. దీప స్నేహితురాలు అనూభా వలన ముకుల్‌తో పరిచయం కలగడం మొదలు అతనిలో ప్రత్యేకత తనని ఆకర్షిస్తోంది. సంగీత పోటీలలో అతను గెలవాలని తనలో తాను ప్రార్థించింది దీపశిఖ...వెంటనే తన బాధ్యతలు గుర్తొచ్చాయి, వాగ్దానం గుర్తొచ్చింది...కొద్ది రోజులు మాత్రం అతన్ని తప్పించుకుందే కాని అతని లోయదలోకి పోకుండా ఆగలేక పోయింది తాను.

అక్కడ-ముకుల్ బాబు లేడు-నేను లేను-ఉన్నదల్లా ఆనందపారవశ్యం. కరతాళ ధ్వనులు మిన్నుముట్టి నాకు స్పృహ వచ్చినట్లయింది. ముకుల్ బాబు కళ్ళల్లో సన్నటి నీటిపొర అందంగా మెరుస్తూంది. అది తాదాత్మ్యతకు చిహ్నం. ముకుల్ బాబు ప్రథమ బహుమతి నందుకున్నాడు. అనూభా చిన్నపిల్లలా సంబరంగా చప్పట్లు కొడుతూంది. మూర్తీభవించిన సరస్వతీదేవిలా వెలిగిపోతూన్న అతన్ని ఎలా అభినందించాలో తెలియక రెండుచేతులూ జోడించాను. ఆరోజు—అతని సంగీత ప్రావీణ్యానికి మురిసిపోయిన నా మనసు నా ప్రమేయం లేకుండానే మరి పది బారలు అతని ముందుకు సాగింది.

అందరం బయటకు వచ్చాం. 'ఇప్పుడే వస్తా'నంటూ, ఎవరో తెలిసిన వాళ్ళను పలకరించడానికి త్వరున పరిగెత్తింది అనూ. ముకుల్ బాబు, నేను మిగిలాం బొగడచెట్టు కింద.

"అభినందనలు!" అన్నాడు ముకుల్ బాబు. చిత్రమైన మనిషి! నవ్వాగలేదు నాకు.

"గెలిచిన దెవరనిట?!"

"గెలుపు- నీదే...ముమ్మాటికీ నీదే దీపా!"

నాకు మాటలు కరువయ్యాయి. "మీ ప్రతిభకు..."

"గెలుపు నాది అనుకుంటే– ఇది కేవలం ఐహికమైనది దీపా! అది పోటీ అని, నేను గెలుపొందాలనే స్పృహని నాలోనుండి తీసివేసి నన్నే ఉత్కృష్ట స్థితిలో తీసుకుపోయిన నీ సాన్నిధ్యంముందు నా ప్రతిభేపాటిది? ఈ గెలుపేపాటిది?"

ఆనందంతో వెలిగిపోతూన్న ముకుల్ బాబు అందమైన కళ్ళల్లోని చల్లని కిరణాలు నన్నతనికి ఇంకా ఇంకా సమీపానికి ఆకర్షించుకుంటున్నాయి.

'ముకుల్ బాబూ! నిజంగా నావలన నీ కంత ఆనందమే కలిగితే ఈ జీవితాన్నే నీకు కానుకగా ఇచ్చేస్తాను తీసుకో!' అంటూ అతని ఎదమీద వాలిపోవాలనిపించింది.

తేలికగా తలమీదేదో పడింది. చూసేంతలో క్రిందపడింది-బొగడపువ్వు!

"ఈ బొగడచెట్టు ఎంత అదృష్టం చేసుకుంది!" అంటూ అపురూపంగా ఆ పువ్వుని తీసి జేబులో వేసుకున్నాడు ముకుల్ బాబు. జలజల పూలవర్షం కురిసినట్లయింది నా మీద.

○ ○ ○ ○ ○

నాకు తరచు పామిస్ట్ మామయ్య గుర్తొచ్చేవాడు. గాఢమైన కోరికలతో, పట్టుదలతో చదువుకుందికని ఇంత దూరం వచ్చేను. కాని, నే నెంతవరకు చదువులో లీనమవ గలుగుతున్నాను అంటే అది నాకే అనుమానంగా ఉంది. బహు కొద్ది కాలంలో నన్నేదో వింతశక్తి మార్చేసినట్లుంది. ఆయన చెప్పింది నిజమవుతుందేమోనని పించేది చాలాసార్లు.

మరెన్నోసార్లు ముకుల్‌బాబు గురించి అమ్మకు అంతా సవిస్తరంగా రాయాలనిపించేది నా మనసంతా ముకుల్—నా ఆలోచనల్లో ముకుల్. చెవుల్లో నిత్యం అతని మాటలే- కన్ను మూసినా తెరచినా అతని రూపమే. చదువుకోవాలన్న నా కోరికను కాదనలేక తన కిష్టం లేకపోయినా నాన్నగారిని ఒప్పించి నన్నింత దూరం పంపించిన అమ్మ నేను ముకుల్‌బాబు గురించి చెపితే మాత్రం అర్థం చేసుకోదా?

మళ్ళీ భయం-ఏదో జంకు. అలాంటి స్థితిలో అమ్మకు ఎన్ని ఉత్తరాలు రాసి చించేదానినో తెలియదు.

"నేను చూస్తుండగా ఏదో రాయటం, చించటం ఇది మూడోమారు. అదేమిటో నేను తెలుసుకోవచ్చా?" అందొకమారు అనూ కొంటెదనం నిండిన కంఠంతో.

'ఉత్తరం.... అమ్మకి' అన్నాను.

అనూభా నమ్మలేదు. అమ్మలకెవ్వరూ అన్నిసార్లు ఉత్తరాలు రాసి చించరు. భస్తే నమ్మను పొమ్మంది. ముకుల్‌బాబు అణువణువునా ఆర్టిస్టయితే తను? అణువణువునా కొంటెదనమే!

"అన్నిపాట్లు పడకపోతే నాసహాయం తీసుకోరాదూ?" అనికూడా అంది చిలిపిదనం చిందులేస్తూంటే.

తన ఊహలకు నేను నవ్వుకున్నాను

"ఓహ్! భాలోభాషా! (ప్రేమ) అసలు దీనికి గురయిన వాళ్ళంతా అంతే. ఆసంగతి చరిత్ర చెప్తూనే ఉంది!" అంది నిట్టూర్పులు నటిస్తూ, భావుకురాలిలా ఆకాశం కేసి చూస్తూ.

"అదేం భాష? నాకింతవరకూ నీ భాషే తిన్నగారాదు" నాకర్థం కానట్టే అన్నాను.

"పాగోల్ మెయి!" (పిచ్చిపిల్ల) అని కిలకిల నవ్వేసింది.


○ ○ ○ ○ ○

ఆరోజు హాలిడే. లేడీస్ హాస్టల్లో అమ్మాయిలంతా పెళ్ళి సందడిలో తిరుగుతున్నారు. మా హాస్టల్ వార్డెన్‌గా ఉంటూన్న మీనా సక్సేనా పెళ్ళిచేసుకుని ఉద్యోగం మానేసి భర్తతో సహా విదేశాలు వెళ్ళిపోబోతూంది. ఆమెకు సెండాఫ్ ఇవ్వడం హడావుడి అదంతా.

అనూభా సెక్రెటరీ అవటంచేత తనరోజూ కార్యక్రమానికి ఘర్వంగా ఉపయాన్నే లేచిపోయి అందర్నీ కంగారు పెట్టేసి తాను నానా కంగారు పడిపోతూంది.

ఆరోజు కార్యక్రమం కోసం అప్పుడే పదిహేను రోజులనుండీ అరకా పతలపడు పోతూనే ఉంది ఆ బాధ చూడలేక నావలన అయేదేదయినా చెప్పు నేనే చేస్తానన్నాను.

నన్నోమారు ఎగాదిగా చిలిపిగా చూసి ఒక్కపనిచేస్తే చాలు అంది. ఆరోజు సాయంకాలం అందరూ వచ్చేవేళకి అతిథులను స్వాగతం చెప్పటానికి నేను రెడీగా ఉండాలట. ఎలాగంటే-



"బారెడు వెడల్పు జరీ ఉన్న కంచిపట్టు చీరకట్టుకుని, జడకుప్పెలతో బారెడు జడ నల్లుకుని, తలనిండా పూలతో..."

"చేతిలో పాలగ్లాసో?" నేను నవ్వుతూ తన మాటల కడ్డువచ్చేను. తనకి అర్థం కాలేదు. "అదెందుకూ?" అంది.

"ఏంలేదులే మీ బెంగాలీ సినిమాల్లో చేపలాటలా మాసినిమాలకూ కొన్ని తప్పనిసరి విషయాలున్నాయి. ఆబాపతే" అని వివరిస్తే పగలబడి నవ్వేసి "ప్రస్తుతానికి ఆ అవసరం లేదులే. నేను చెప్పినట్లు తయారయితే చాలు!" అని ఆర్డరు జారీ చేసింది. నేనేమీ అనకపోతే "అబ్బ! అలగకుమరి. నేనూ చేపకోసే సీను వస్తుంది మరి మాలో పెళ్ళికూతురికి పెట్టే పరీక్షలలో అదొకటి" అని లజ్జగా గుట్టు చెప్పేసి తుర్రుమంది.


పన్నెండు గంటల వేళప్పుడు ఉగ్రంతో చమటలు కక్కుకుంటూ వచ్చింది అనూభా. చల్లని నీళ్ళిచ్చి శాంతపరచి ఉగ్రానికి కారణాలు చెప్పమని ప్రార్థిస్తే ముచ్చటగా మూడు భాషల్లో తన కొచ్చిన తిట్లన్నీ తిట్టి కల్పనా దీక్షిత్‌ని ఆడిపోసుకుని ఆయాసపడుతూ పడుకుంది.

అనూ భాషలో వివరించాలంటే—

"డెవిల్! ఈరోజు పాడతానని ప్రామిస్ చేసి ఇన్నాళ్ళూ రిహార్సల్ అని నా ప్రాణం

తీసి ఏంచేసిందో చూడు! చెప్పా పెయ్యకుండా రైలెక్కేసింది. పెళ్ళి చూపులట! ఎవరికి? తనకికాదు. వాళ్ళక్కకి!"
ఆ మాటలు వింటూ అవతారం చూస్తుంటే నవ్వొస్తూంది. కాని పాపం అనూ కళ్ళ నీళ్ళ పర్యంతంగా ఉంది. ఏం చేయాలని తల బద్దలు కొట్టుకుంటూంది. పోనీ అంటే ఇంకెవరికీ పోరాటం చేతకాదు. ఆ తో ఇంతో వచ్చినా అప్పుడెవరొప్పు కుంటారు? అంతా రసాభాస అవుతుందని అనూభా భయపడుతూంది.
నేనేం చెయ్యగలనని తీవ్రంగా ఆలోచిస్తే నాకు ముందుగా ముకుల్ బాబే గుర్తొచ్చాడు. అంతే. చిక్కు సమస్య విడిపోయినట్లు తేలిగ్గా అనిపించింది.
"అనూ! ఆపత్సమయంలో ద్రౌపది ఏంచేసింది? శరణాగతి! పెన్నిధిలాంటి మీ ముకుల్ దాని ఊళ్ళోనే పెట్టుకుని ఈ బేలతనమేమిటి? పోయి వెంటనే అడగ రాదూ!" అన్నానో లేదో చంగునలేచి అమాంతం నన్ను వాటేసుకుని ముద్దులవర్షం కురిపించి బయటకు పరుగెత్తింది తూనీగిలా.
తిరిగివస్తూనే మళ్ళీ అంత హడావిడీ చేసింది. "బ్రహ్మాండమైన నీ సలహాకి జీవి తాంతం ఋణపడిఉంటాను ఏంకావాలో కోరుకో డియర్!" అంది ఉప్పొంగిపోతూ. నే ననుకున్నట్లే ముకుల్ బాబు చక్రం అడ్డువేశాడు. ముకుల్ బాబు వస్తున్నాడు. నాకు పట్టరాని సంతోషంగా ఉంది, అది చాలు నాకు. ఇంకేం కోరుకోను?
"అయినా అసలు దేవుడే దిగివస్తున్నాడులే!" చిలిపిగా కన్నుగీటి పారిపోయింది అనూభా.

అనూ చెప్పినట్లే - ఇంకా అతిశ్రద్ధగా నేనలంకరించుకుని అనూవేసిన డ్యూటీ నిర్వర్తించటానికి గేటు దగ్గరకొచ్చేను. నా మొదటి అతిథి ముకుల్ బాబు. పర వశంగా నన్ను కన్నార్పకుండా చూసి చూసి చేతులుజోడిస్తూ కళ్ళుమూసుకున్నాడు. ఆ క్షణం నాకు అమూల్యంగా తోచి, ఎందుకో మనసు తడిసినట్లయి కళ్ళు చెమ్మ గిల్లినాయి.
అనూ ఎటునుండో బాణంలా దూసుకొచ్చింది. "ఆఁ వచ్చేవా! రక్షించావు ముకుల్ దా. ఇంతకీ ఏం పాడతావు?" అంటూ.
"నా నోట ఆ సమయానికేం పలికితే అది!" అనూభాని చూస్తే ముకుల్ బాబుకూడా కొంటెగా తయారవుతాడు.
"అంతే? దైవాధీనం అన్నమాట! ఇక అయినట్టే!" సెక్రటరీగా రెండు నిట్టూ ర్పులు విడిచింది అనూ అదేదో తన బాధ్యత తీర్చుకున్నట్టుగా.
"ఏం చేస్తాం? తీరా బయలుదేరుతూంటే పిల్లి ఎదురొచ్చింది కూడానూ!" చిన్నగా నవ్వేడు ముకుల్ బాబు. పిల్లి పేరు వినగానే చురచుర చూసింది అనూభా.
అతిథులంతా వచ్చారు. అమ్మాయిలంతా చేరారు. మీనా సక్సేనాకి వీడ్కోలివ్వా లంటే అందరికీ దిగులుగానే ఉంది. ఆ దిగులుని వదలగొట్టడానికే అనుకుంటాను మైక్ చేత్తో పట్టుకుని హుషారుగా ఒక పాట ప్రారంభించాడు ముకుల్ బాబు.



వధూవరులు ఒకరి మెడలో ఒకరు వేసుకునే పూలమాలను జయమాల అంటారు. ఉత్తరాదిన పెళ్ళిళ్ళలో ప్రముఖఘట్టం అది. 'జయమాల' నీచేత చూడాలనుంది, జయమాలలో నిన్ను చూడాలనుంది. అంటూ పెండ్లి కుమార్తెను వర్ణిస్తూ, శుభ కామనలందిస్తూ పాడే పాట అది.

ఆరోజు కల్పనా దీక్షిత్‌కి బదులు ముకుల్‌బాబు స్వయంగా వచ్చి పాడుతున్నాడంటే నాకేకాదు అందరికీ పండగలాగే ఉన్నట్టుంది. కరతాళధ్వనులతో అందరూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూంటే, పది బారల దూరంలో ద్వారం వద్ద నిలచిన నాపై ప్రసరించాయతని చూపులు. మరొకపాట- ముకుల్‌బాబు అందాన్ని వర్ణిస్తూంటే అందానికే అందం వచ్చినట్లనిపించింది. కాని చివరలో ఏమన్నాడు!!

'యుగయుగాల నిరీక్షణ అంతరించి సొగసు సాకారమై నిలచిందట తన ప్రాంగణంలో. మనిషిగా తలచి చేరుకునేంతలోనే 'దేవి' అని తెలిసి దూరాన నిలచిపోయాడట!'

ఆ దేవి పూ కు ఒక బ్రతుకు చాలదనిపిస్తే గీతమై నీ గళమునల్లుకుంటాను. భావమై మనసంత నిండిపోతాను గాలిలో గానమై తేలిపోతాను-మనసులో మనసుగా కలసిపోతాను' అంటున్నాడు.

వేలవేల పూలమాలలు నా మెడలో పడినట్లే అనుభూతి చెందేను. మనసు మయూర నృత్యం చేస్తూంది. కాళ్ళు నేలమీద ఆనటంలేదు.
అంత హడావుడిలోనూ పెద్దపని ఉన్నట్లుగా అనూభా నా దగ్గర కొచ్చింది.

"ముకుల్‌దా పాడినదంతా కొంపతీసి మీనా మేడమ్ కోసమే అనుకునేవు...ఇహిహీ ...అర్థమైందా?" అనూ అది ఏకాంతమనుకునే చెప్పి ఉంటుంది కాని చుట్టూ ఉన్నది ఎవరు! కోతిమూక.

వాళ్ళందరిలోకీ గడుసుపిండం మల్లిక నెమ్మదిగా ఆరాలు తియ్యటం మొదలు పెట్టింది.

"అవునూ! ముకుల్ చక్రవర్తికి నువ్వంటే అంత ఆరాధన' అయినప్పుడు హాయిగా, మనసులోమాట చెప్పేయరాదూ?" అన్నప్పుడు మాత్రం నేను ఛర్రుమన్నాను.

"ఎవరు చెప్పేరిలాంటి మాటలు?"

"నీ ఫ్రెండే చెప్పిందిలే!"

నిర్భయంగా అంది మల్లిక. చుట్టూ ఉన్నవాళ్ళంతా కిసుక్కున నవ్వేరు. నాకు అనూ మీద గొంతువరకూ వచ్చింది కోపం. అంతా ముగిసేవరకూ నన్ను నేనెలాగో నిగ్రహించుకున్నాను.

ఆ రాత్రి పడుకోబోయేముందు నేను అనూతో గట్టి పోట్లాటకి సిద్ధపడే వున్నాను. కార్యక్రమం బాగా జరిపించినందుకు అందరి అభినందనలూ మూటగట్టుకుని మస్తుగా కూనిరాగాలు తీసుకుంటూ వచ్చింది అనూభా. నాకు మరింతఒళ్ళుమండింది.

"ఆహా! ఏం పాడేతు...ఏం పాడేతు ముకుల్‌దా! మొందిలో హడలి చచ్చాననుకో మన హాస్టలుకి పిలిస్తే రానంటాడేమోనని, అందుకే-కాస్త తెలివి ఉపయోగించి నువ్వు రమ్మన్నావని చెప్పేను..." హాయిగా తన ధోరణిలో చెప్పుకుపోతూంది అనూభా.

"అవును మరి! నేనంటే ఆరాధన కదా!"

"మరే!" సంబరంగా నవ్వేసి ఏమి అనుమానం వచ్చిందో అప్పుడు నా ముఖంలోకి చూసింది. "ఉన్నమాటే అన్నాను తప్పేముంది?" మళ్ళీ నిర్భీతిగా అని, అంతతో ఆగక నువ్వు ముకుల్‌దా నామజపం చేస్తావు. ముకుల్‌దా నిన్ను ఆరాధిస్తాడు. ఏం? ఎవరైనా అసూయ పడ్డారా?" అదికూడా అంది అమాయకంగా ముఖం పెట్టి.

నాకు ఉక్రోషం వచ్చింది.


"ఏమిటే? నేను మీ ముకుల్‌దా నామజపం చేస్తానా? ఈమారసలా పేరైనా నీ దగ్గ రెత్తుతానేమో చూడు-ఒట్టంటే ఒట్టే" అన్నాను ఆవేశంగా.

అనూ హాయిగా నవ్వేసి పడుకుంది నన్ను పట్టించుకోకుండా.

ఆ రాత్రి పడుకుంటే నాకెందుకో పదే పదే నాన్నగారి మాటలు, ఆయన ఉత్తరం గుర్తుకొచ్చాయి. భయం వేసింది. మనసంతా బోలుబోలుగా అయిపోయింది. దానికితోడు తర్వాత కొన్నాళ్లు ముకుల్‌బాబుకూడా కనిపించలేదు. అతన్ని చూసి ఎన్నో యుగాలైపోయినట్టుంది.

బలవంతంగా చదువుకేసి దృష్టి మళ్ళించాను

ం ం ం


ఎన్నిసార్లు తిన్నా యింకా,యింకా
తినాలనిపిస్తుంది
CRANE
SUGANDHI SUPARI
25P.
C.B.N.P.WORKS
SPECIAL
TASTES COOL AND NICE
ENJOYED BY
MILLIONS OF PEOPLE
CRANE
BETEL NUT POWDER
క్రేన్
వక్కపొడి
దీనికి సాటి మరొకటి లేదు.

దసరా శలవులు పదిరోజులు మాత్రమే ఇచ్చేరు. నేను సెలవులకు మా ఊరు వెళ్ళ దలచుకోలేదు. రావటం, వెళ్ళటమే నాలుగు రోజులవుతుంది. ఇక ఉండగలిగే దెన్నాళ్ళు?

బెంగాలీలకు అన్నిటికంటే పెద్ద పండగ దసరాయే. అనూభా చందన్‌నగర్ వెళ్తూ నన్నూ తనతో రమ్మంది ఆ మాట అమ్మకి రాస్తే సంతోషంగా వెళ్ళమంది. గడచిన ఈ నెల్లాళ్ళలో ముకుల్‌బాబు ఒక్కసారికూడా కనిపించలేదు, అతన్ని గురించి అడగరాదని ఆవేశంలో ఒట్టుపెట్టుకున్నాక అనూని అడగలేకపోయాను.

ట్రెయిన్ చందన్‌నగర్ స్టేషన్లో ఆగుతూనే నాకు దర్శన మిచ్చిన వ్యక్తి ఇంకె వరు? ముకుల్‌బాబు! నా ఆనందానికి అవధుల్లేను.

"అరె! మీ రెలా వచ్చారు?" అన్నాను సంబరంగా

"మమ్మల్ని కరుణించి మా దేవి మా ఊరిలో, మా వాడలో అడుగు పెడుతూంటే స్వాగతమిచ్చి తీసుకువెళ్ళటానికి ఎలా రాగలిగానంటావా? రెక్కలు కట్టుకుని వాలేను!" అన్నాడు నవ్వుతూ.

"పాపం! రెక్కలేవయితే?" కొంటెగా అతని భుజాలు తడిమింది అనూభా.

"ఇప్పుడే సుఖీరామ్ పిల్లివచ్చి నోట కరుచుకుని పోయింది!" దీనంగా చూస్తూ అన్నాడతను.

పిల్లి పేరెత్తేసరికల్లా 'పాగోల్‌కొథాకార్' (పిచ్చి మనిషీ!) అంటూ తెచ్చిపెట్టుకున్న రోషాన్ని ప్రదర్శిస్తూ తన సూట్‌కేస్ అందుకుని, ముందుకి నడిచింది అనూ. అనూ తండ్రి శశాంకమిత్రా ఆ ఊరిలో మంచి పేరుపొందిన డాక్టరు. స్టేషన్‌కి కారుతీసు కుని వచ్చిందామె తల్లి. అనూభా నన్నామెకు పరిచయం చేస్తూ-'నా స్నేహితురాలు' అనకుండా-ముకుల్‌దా జగధాత్రీమాం అంటాడని రాసేను చూశావూ-అంటూ మొదలుపెట్టింది వెక్కిరింపుగా అతన్ని చూస్తూ. ఆమె మెచ్చికోలుగా నా భుజం మీద చేయి వేసి దగ్గరకు తీసుకుంది.


నగరం నడుమ ఠీవిగా నిల్చిన విశాలమైన భవనం ముందు కారాగింది. దాని కెదు రుగా ఉన్న చిన్న పెంకుటింటిని చూపుతూ 'అదే మా భవనం!' అన్నాడు ముకుల్ బాబు. ఎన్ని చెప్పినా సరే నా కళ్ళకి 'చక్రవర్తి'లాగే కనిపిస్తాడు ముకుల్ చక్రవర్తి.

"మాషీమాం!" (పిన్ని) అంటూ కేకేసాడతను.

నల్లంచు తెల్లచీర తలమీదనుండి ముసుగు వేసుకుని బక్కచిక్కిన నడివయసు్క రాలొకామె వచ్చింది బయటకు.

"మాషీమాం! ఈ సంవత్సరం దుర్గామాం ఈ రూపంలో వచ్చింది చూశావా మన ఊరికి!" అన్నాడు బెంగాలీలో ఆమె కళ్లు ఆశగా ఆనందంగా నన్ను తడమినట్లని పించింది.

మరునాడు షష్టి, మూలా నక్షత్రం. నగరంలో అనేకచోట్ల పెండాల్స్‌కట్టి దుర్గా



దేవిని ప్రతిష్ఠిస్తున్నారు దగ్గరలో ఉన్న పూజాపెండాల్ కి ముకుల్ బాబు, అనూభా నేను కలిసి వెళ్ళేము

శాక్తికేయుల ఆరాధనా విధానమే అంతేమో? ఆ జనసమర్దంలో, చెవులు బ్రద్ద లవుతూన్న ఢోల్ శబ్దాలతో, ధూపాలలో ఉక్కిరి బిక్కిరయి అంతా భీభత్సంగా తోచి ఊపిరాడనట్లుంది నాకు. చేస్తున్నది సంహారమైనా దేవి ముఖంలో సాత్విక భావం తొణికిసలాడుతూంది. అచ్చెరవు మొదలయింది. చేతులు జోడించి నేనూ కళ్ల మూసుకున్నాను.

నేను కళ్ళు తెరిచేసరికి జనం పలచబడ్డారు. తదేకంగా నా ముఖంలోకే చూస్తున్నాడు ముకుల్ బాబు.

"ఏమని కోరుకుంటున్నావు దీపా?" అన్నాడతను మంద్ర స్థాయిలో.

"అన్నీ ఉన్న నేను ఇంకేమి కోరాలి?" అన్నాను కాని, అతని సరసన నిలిచి నే పొందుతున్న వర్ణనాతీతమైన సంతృప్తిని, ఆ పవిత్రమైన క్షణాన్ని శాశ్వతం చేయమని కోరుకుంటున్నాననలేదు.

"నేను మాత్రం కోరుకున్నాను—ఏమిటో తెలుసా?"

నా మనసులో మాటే అతని నోట వస్తే! చెవుల్లో వేణునాదం గింగిర్లు తిరుగుతోంది

'ప్రేమ, సౌందర్యముల కలయిక అజరామరమై, అమృత బిందువులై యుగయుగా లకూ ప్రవహిస్తూ ఉండాలని!"

అంతవరకూ నాతోపాటుగా కనిపించిన ముకుల్ బాబు ఏదో శిఖరాగ్రం మీద కని పించాడొక్కసారి. నేను పిచ్చిగా చూసాను. (సశేషం)



భమిడిపాటి రామగోపాలం

శృంగార సర్పం

"పలుకు తేనెలతల్లి పవళించెను—
కలికితనముల విభుని కలసినదిగాను!"

అది అన్నమాచార్యులవారి మధుగీతం. ఆ గీతం యిక్కడ అనువర్తించదు...

ఈ "లక్ష్మి" కూడా "పవళించింది!"
కాని "కలికితనం"లేదు కరుకుదనమే!

... ...

"అలనిసోలని కలికిరూపం
ఆర్పివేయగ కోర్కెదీపం
నిదుర రామిని మాధవునికి
చెదరెమది యెంతో—"

అది ఎవరో పూర్వకవి గీతంలోని శకలం.

రాఘవులు మంచంమీది నుంచి లేచాడు. లక్ష్మిని చూద్దామని అంతకుముందు వెలిగించిన జీరోవాట్ దీపం ఆర్పేసి, పదకొండున్నర గంటల ఆ రాత్రప్పుడు డాబా మీదికి వెళ్ళాడు.

రెండేళ్ళయినా సరే, ఎందుకో, లక్ష్మికి ఈ రసం అనుభవైకవేద్యం కాలేదు.

"నానుంచి ప్రయత్నలోపంయేమీలేదు!" అని అయిదువందల తొంభయ్యోసారి స్థిరంగా నిశ్చయంగా అనుకున్నాడు.

"ఎవరది రాఘవులేనా?" ప్రశ్నవిని పక్కింటి డాబామీదికి చూశాడు.

ఆ పలకరింపు అమీర్ అహ్మద్‌ది.

"నేనే, అమీర్!"

"ఏం కథా? నిద్రరాలేదా?"

"సికులాగానే."

"నాతో పోల్చుకోడం అంత ఆరోగ్యం కాదు భాయ్" అమీర్ చప్పుడు చేస్తూ నవ్వాడు. "ఇటువేపు వచ్చేస్తావా? బల్ల తెస్తానుండు!"


పక్కపక్కనేఉన్న ఆ రెండు డాబాలూ ఒకే ఎత్తు. క్రిందిగదులు ప్రహరీగోడకి అయిదేసి అడుగుల దూరాన్నుండేట్టు కట్టినా, డాబాలు రెండూకూడా మూడేసి అడుగులు పక్కింటివేపుగా వ్యాపించేటట్టు కట్టుకున్నారు, ఇద్దరు "వోనర్లూ" ఎవరికి వారే.

అప్పుడెప్పుడో చిన్నప్పుడు ఒకే గదిలో ఉండి ఒకే కాలేజిలో ఒకే క్లాసులో వుంటూ నాలుగేళ్ళపాటు చదువుకున్న ఆ స్నేహితులిద్దరూ వేర్వేరు రకాల ఉద్యోగాలు చేసుకుంటూ పదిహేడేళ్ళపాటు ఎడబాసి మొన్నసీమధ్యనే మళ్ళాఇక్కడ కలుసుకొన్నారు. వాళ్ళిద్దరూ ఈ ఊరికి ఉద్యోగరీత్యా చేరింది ఒకే నెలలో. ఇద్దరూ ఈ పేటలోనేఅద్దెయిళ్ళకోసం వేట సాగించి, కాకతాళీయంగా పక్కపక్క యిళ్ళు నిరుకు చేసుకున్నారు.

పక్కయింట్లో యెవరున్నారో తెలుసుకోకపోవడం "నాగరికం". ఐనా, అలా నెలరోజుల కన్నా ఆగలేకపోయాడు రాఘవులు. కారణం, రోజూ తను కాలేజి నుంచి ఇంటికొచ్చే వేళకి, ఒక స్పోర్ట్సు

సైకిల్ తొక్కుకుంటూ వొచ్చే ఆ కు
వాడు. కాలేజీలో అప్పుడప్పుడు క
బడుతూనే వుంటాడు; గేదెల తొ
మధ్యని ఆవులాగా. కాని అతగాడు త
స్టూడెంట్ కాదు.

ఆ కుఱ్ఱవాడిలో (మహమ్మదీయ ల
ణాలు ముందే కనబడుతున్నాయి) ఆమీ
అహ్మద్ పోలికలున్నా కనబడ్డంచే
యామైతే ఐందిలే అని పలకరించేశా



రాఘవులే.

జవాబుగా, "మా డాడీ పోలీస్ ఇన్స్
క్టర్. మాది ఢిల్లీ. మా నాన్నగారి పే
అమీన్ అహ్మద్" అని ఆ కుఱ్ఱాడ
చెప్పేడు.

పద్దెనిమిదేళ్ళకు బి.ఎ. ఫైనలియర్ చదు

తున్నాడు. పేరు కలామ్. ఒక చెల్లెలు; నూరున్నిసాట, పదోక్లాసు చదివి మానేసింది. ఇంకో తమ్ముడు జఫ్రాలీట. తొమ్మిది చదువుతున్నాట్ట. వాడు పుట్టినప్పుడే వాళ్ళమ్మ పోయిందిట.

అన్నీ విన్నాక అమీర్‌ని పలకరించాలని మరింతగా కలిగింది, కోరిక రాఘవులికి. కాని ఒకహత్యకేసు దర్యాప్తులో చిక్కుకున్న అమీర్, ఆ మర్నాటి రాత్రి పదకొండు గంటలకి గాని కల్లు చేయనే లేదు. ఆ యెదబాటు భరించలేక పోయాడు రాఘవులు.

ఇంటికి రాగానే రాఘవులి సంగతి కొడుకు చెప్పగా విన్నాడు అమీర్. కాని ఆ పదకొండు గంటల రాత్రప్పుడు రాఘవుల్ని నిద్రలేపడమా అని సంకోచం కలిగింది అంతలోనే; పక్కయింటి గేటుదగ్గర లీలగా ఏదో శబ్దం వినిపించింది, ఆ పోలీస్ చెవులకి.

రాఘవులికి ఆ మోటార్ సైకిల్ చప్పుడుతో పరిచయం అయి పదిహేను రోజులే అయింది. అయినా ఆ విలక్షణమైన ధ్వని అతన్ని ఎంతగా ఆకర్షించిందంటే; అతను; "ఇదొకటి నేర్చారు. మధ్యలో లేచిపోవడం" అన్న లక్ష్మి మాటల్ని కాతరు చెయ్యకుండా వొంటికి లుంగీ గట్టిగా చుట్టబెట్టుకుని, ఒక గది తలుపూ ఒక వరండా తలుపూ తెరిచి, తల్లికి మెలుకువ రాకుండా జాగర్త పడుతూ; అమీర్ మోటార్ సైకిల్‌కి స్టాండేసే లోపుగా తన ఇంటి గేటు దగ్గిరున్నాడు...

....

డాబామీద వున్న గదికి పక్కనే విడిగా స్నానపుగదీ మరుగుదొడ్డీ వుండడాన్ని; అది అమీర్ ప్రయివేటు రూమైంది. మంచం, టేబుల్, ఫ్యాను, రిఫ్రిజిరేటర్ పుస్తకాలు, బట్టలు, ఫాన్‌కోసం ప్లగ్ సాకెట్టు. "మూడు వందల అరవై రోజులూ ఇరవై నాలుగేసి గంటలుకూడా చేతినిండా పనుంటుంది గనకా సరిపోయింది గానీ, లేకపోతే ఈ ఒంటరి బ్రతుకు దుర్భరం భాయ్" అంటాడు. పనిలో ఒత్తిడి బాగా ఎక్కువైనా, బొత్తిగా ఖాళీగావున్నా ఆ గదిలో అతనొక్కడే కూర్చుని మద్యపానం చేయగలడు. ఎప్పుడైనా గాలి మళ్ళితే వొక "ఆడతోడు" ను రప్పించుకోవడం కద్దు. పక్కయింట్లో రాఘవులు ఉన్నాడని తెలిసినప్పటినుంచి చదరంగం ఆట సాగుతోందక్కడ. అమీర్ చదరంగంలో మంచి ఆశ్వికుడు పట్టుమని నాలుగెత్తులయినా పడకముందే రాఘవులి ఆట సీరస పడిపోయిందని తేలిపోయింది.

"జీవిత సార్థవాహము విచిత్రగతిన్
పయనించు; నందులో
నీవొక రెప్పపాటయిన నెయ్యురతో
సుఖముందు వేని
మోదావహ మంతకన్న కలదా?
మధుపాత్రిక నందియిమ్ము
సాకీ! వివరించెదేల తిలకింపని
రేపుమాపు రేయి జారెడిన్"

అంటూ అనుకుని ఉమర్‌ఖయ్యాం రుబాయీకి కవికోకిల రామిరెడ్డిగారి తెలుగు సేతలోంచి కమ్మని పద్యాలు చదవడం మొదలు పెట్టాడు అమీర్.

ఖమాస్, పూరబి, దేశి, ముల్తానీ, బేహాగ్ పీలూ లాంటి హిందూస్తానీ రాగాల్లో,

సంగతులూ దీర్ఘాలూ మోపు చెయ్యకుండా భావానికి ప్రాణంపోస్తూ అతనలా ఎన్ని పద్యాలైనా చదవగలడు. అంతే కాదు. పారశీక మూలంనుంచి ఎడ్వర్డ్ ఫిజ్‌గెరాల్డ్ ఆంగ్లానువాదం నుంచి, ఆ పద్యాలెలా వెలువడ్డాయో ఆ స్వారస్య వివరమేమిటో చెప్పి కవికోకిల తీయని పలుకులను మెచ్చుకుంటూ శకలాలు శకలాలుగా సమాసాలు, సమాసాలుగా దండాన్వయం చెయ్యగలడు.

అంతకుముందే రాఘవులు ఆట అంతంత మాత్రం. ఇహ దీంతో రేగిన కలత మరింత. అంచేత రాఘవులూ అందులోనే విజృంభిస్తాడు. "రహివుట్ట జంత్ర గాత్రముల రాల్గరగించు విమల గాంధర్వంబు విద్య మాకు" అని అల్లసాని పెద్దన మనుచరిత్రలోదో!

"-వాసోభూషణ గంధమాల్య
రచనా వైచిత్ర్య సజ్జాంగియై;
ఆ సీమంతిని అన్యకాంతయను
మిథ్యా భ్రాంతి పుట్టించుచున్
వాసాగారమునందు నొక్కతెయ
నానాభంగి వర్తించు న
త్యాసక్తిన్ -విభుండామోదమున్
బొందగన్"

అని శ్రీనాథుని శృంగార నైషధంలోదో "కూడితి విక, దయలుంచరా, మువ్వ గోపాల-నా మోహ మెంచరా; వేడుకయ్యాని; కౌగలించరా" అని క్షేత్రయ్య పదంలోదో,

"నిగనిగని మోముపయి,
నెఱులు గెలకులు చెదర
పగలై [illegible] లి పవళించెను
తెగని పరిణతులతో తెల్లవారినదాక
జగదేకపతి మనసు జొక్కి గొనెగాన"

అని అన్నమాచార్య కీర్తన లోదో!

పద్యమో శ్లోకమో గేయమో అందుకుని, సమర్థవంతమైన వ్యాఖ్యానం నిర్వహిస్తాడు రాఘవులు.

"వహ్వా! వహ్వా!" అనీ, "సుభానల్లా!" అని కరతాళ ధ్వనులు చేస్తాడు అమీర్. ఇంకా సరదా తీరకపోతే రాఘవులు భుజం మీదనో, నడుం మీదనో చరుస్తాడు. మరీ అయితే అతన్నోసారి కావిలించుకునే తన బాణీలో మెచ్చుకుంటాడు "ధన్యుడవురా, మిత్రమా!" అని అరుస్తాడు. "గో! హేవ్ ఎ నైస్ టైమ్!" అని రాఘవులికి వీడ్కోలిచ్చి రెండు డాబా గోడలకీ మధ్య బల్ల చెక్కవంతెన ఎక్కించి పంపేస్తాడు.


ఆ మాటల్లోంచి "గో హేవ్ ఎన్ ఐస్' టైమ్" అనీ వినిపిస్తుంది రాఘవులికి.

బల్ల చెక్కయెక్కి డాబా మారి మెట్లు దిగి, మెట్ల గది తలుపు మూసి పడక గదిలోకెళ్ళి, జీరో వాట్ బల్బు వెలిగించి అక్కడ కరగని "ఐస్" గడ్డలా నిద్రిస్తున్న ఇల్లాల్ని చూసి, దీపం ఆర్పేసి మంచంమీద ఆమెకి తగలకుండా ఒదిగి పడుకుంటాడు రాఘవులు.

"అలికిడైతే చాలు, ఆసతో నా కనులు వెదికేను నలుదెసల, అతడేమొ"

అనుకొని-కనులూ చేతులూ తెరవవలసిన సీతామలక్ష్మి మండు వేసంగిలో కూడా ముడుచుకొని పడుకోగలదని, అలికిడి కాగానే నిద్రా భంగమైనట్టు ఒళ్ళు కదిపి చిన్న మూలుగుతో ఒంటిమీదున్న వస్త్రాలన్నీ చాలనట్టు దుప్పటి లాక్కునిముసుగుపోసుకునిగోడవేపుతిరిగి పోగలదని రాఘవులకి ముందే తెలుసును.

....



"బి.ఏ సెకండియర్ తెలుగు పేపర్ల స్పాట్ వేల్యుయేషన్ కోసం వాల్తేర్ వెళ్ళి పన్నెండు రోజులున్నాను బ్రదర్. అట్నుంచి ఆఖ్ర రోజు సాయంకాలమే వచ్చేద్దామనుకునీ కూడా, కొలీగ్స్ కోరిక ప్రకారం ఆ రాత్రి సినిమాకని ఉండి పోయాను. ఎంత మందనని కాదనడం? ఇటు ఏలూరునుంచి అటు శ్రీకాకుళం వరకు ఎందరో క్లాస్‌మేట్స్ లెక్చరర్స్ అయ్యారు.... మర్నాడు సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌లో వచ్చాను!

"ఆ బండి అంత ఖాళీగా ఉండదేమో. నేనెంచుకున్న సింగిల్ సీట్లో నేను, దానికి సరిగ్గా పక్కవేపున బెర్త్ సీట్లో ఒక జంట, అంతే! ఆ కంపార్ట్‌మెంట్‌లో నాలుగో ప్రాణి లేదు! ఆ అమ్మాయి సుమారు పాతికేళ్ళుంటాయనుకో-అత్యద్భుత సౌందర్యవతి అంటే నమ్ము! అతను కూడా సుమారు అందగాడూ స్ఫురద్రూపీనీ. ఇహ వాళ్ళిద్దరి లీలలూ ఏమని చెప్పను? కాసేపు అతను కిటికీని ఆనుకుని కూర్చుంటే అతని ఒళ్ళో తల పెట్టి ఆవిడ పడుకునేది. కాసేపు ఆవిడ కూర్చుంటే ఆవిడఒళ్ళో తలపెట్టి అతను పడుకునేవాడు! ఇక అవి ముచ్చట్లు కావు, ముద్దులు కావు, సరసాలు కావు, కేరింతలు కావు, గుసగుసలు కావు! అలకలు కావు! ఎదురుగా మరో మొగవాడున్నాడని అతనికీ లేదు, పక్కనే పర పురుషుడున్నాడని ఆవిడకీలేదుసంకోచం! అంత స్వేచ్ఛగా, నిస్సంకోచంగా హాయిగా, అట్టే మాట్లాడితే విశృంఖలంగా ఆ జంట ఆ సెకండ్ క్లాస్ కంపార్ట్‌మెంట్‌లో శృంగారారంభ చర్యలకు పాల్పడ్డారు. ఆ చేష్టలు చూసి నాకు నిజంగానే మతిపోయింది.

"నాకూ మా లక్ష్మికీ పెళ్ళయి రెండేళ్ళు కావస్తోందిప్పటికి. అలా బహిరంగంగా మాట అటుంచి, ఆఖరికి కిటికీలు, తలుపులూ మూసేసుకున్న గదిలో జీరోవాట్

బల్బ అయినా వెలిగించని చీకట్లో కూడా మేం ఎన్నడూ అందులో శతాంశం సహస్రాంశం కూడా చేసుకోలేకపోయాం అంటే నమ్ము! మా వ్యవహారం అంతా నువ్వో అందుకు పోస్తున్నావంటే నేనో అందుకు తాగుతున్నానన్నట్టుగా సాగుతోంది...ఏదో వాడి పాపాన వాడే పోతాడులే అన్నట్టుగాను; పెళ్ళాడేడు, అన్నం వస్త్రం పెడుతున్నాడు గనుక వీడికైనా ఒళ్ళప్పచెప్పకపోతే భగవంతుడో సాటి మానవులో చర్మం తీసుకోవచ్చు నన్నట్టుగానూ ప్రవర్తిస్తుందే తప్ప సరసం సహకారం ఎన్నడూ లేవు బ్రదర్ నాకు!

"ఆ రోజు చెప్తే నమ్మవేమోగాని అమీర్ నాకు పిచ్చెక్కినట్టయిపోయింది. సాయంకాలం వరకు ఎలా ఉన్నానో నాకే తెలీదు! వేసవి సెలవుల మూలాన్ని కాలేజీ కూడా లేదు! మామూలుగా రాత్రి పదిగంటలు దాటాక, మా అమ్మ నిద్రపోయాకనే లక్ష్మి నా గదిలో కొస్తుందసలు. వచ్చినా, ఆవలిస్తూ లయబద్ధంగా చిటికెలు వేస్తూనో, తూగుతూనో వస్తుంది. నేను తన కోసం ఎదురుచూస్తూ మంచం మీద పడుకున్నానా-"జరగల్డి" అంటు ది ఆవలింతల్లోంచి ఒక టే మాట. నేను డిమ్ముగా టేబిల్ లైటేసుకుని కూర్చుని పుస్తకం చదువుతున్నానా "మీ చదువైపోగానే దీపం తీసేస్తారు కదూ?" అని తన మొహానికి దీపం వెల్తురుతగలకుండా అటు తిరిగి పడుకుని దుప్పటి మొహం మీదికి లాక్కుంటుంది...

"నా పెళ్ళి చాలా లేటుగా చేసుకున్నాన్నీకు తెలుసుగదూ! అంటే, మా చెల్లెలు పెళ్ళి అయ్యేదాకా నేను "భీష్మించు" కున్నాను కదా! ఆ ముప్పయ్యోయిదో ఏట అయినా, పద్దెనిమిది, ఇరవై ఏళ్ళమ్మాయినో చేసుకుంటే భయంవల్లనో ముగ్ధత్వం వల్లనో వైముఖ్యం వల్లనో తొలగిపోవచ్చు. అసహ్యించుకోవచ్చు: చల్లబడిపోనూ వచ్చు. కాని నా పెళ్ళికి నాకెలాగైతే ముప్పయ్యయిదేళ్ళున్నాయో మా లక్ష్మికీ ముప్పయొక్క సంవత్సరాలున్నాయి మరి...మరి తనెందుకిలా ప్రవర్తిస్తోందో నాకర్థమై చావదు!

"ఎన్నో శృంగార గ్రంథాలున్నాయి నా దగ్గర. సంప్రదాయ సాహిత్య విద్యార్థిగా, అధ్యాపకుడుగా పోగేసినవి. వాట్లో భాగాలు కథలు కథలుగా చదివి వినిపించడానికి ప్రయత్నించేను కొన్నాళ్ళు. అర్థాలు చెప్పలేను కదా! "ఛీ పొండి, ఏమిటా అసహ్యం మాటలు" అనేసేది పురాతన చిత్రకళ ఆధారంగా చేసిన ఫోటోలు కూడా చూపి చేను. శివ శివా అని కళ్ళు మూసుకోడమే-

"సరే-ఆ రోజు సంగతి చెబుతున్నాను కదూ? ఇహ ఈ రోజు రాత్రి పదేవరకు కూడా ఆగను, సాయంకాలమే ఈ భావానికి ముఖద్వారంగా శరీర చర్య నిర్వహించేయాలని ఊరి ఫూరి. మా అమ్మకి ఊళ్ళో ఆడుతున్న "భక్త అంబరీష" సినిమా గురించి చెప్పి ఆవిణ్ణి ఒప్పించి రిక్షా ఎక్కించి ఇలా ఇంటికొచ్చేనో లేదో-మా లక్ష్మి ముందుగదిలో ఓ మూల చతికిల పడిపోయి కూచుని "ఆ చాపా చెంబూ ఇలా పడేయండి!" అంది!

"అదీ - మామూలుగా మా ఇళ్ళలో అయితే ఈ శౌచాన్ని మూడు రోజులే



క్లినిక్ స్పెషల్ – ఒక స్పెషలిస్ట్
ఓ పటాన లొంగని, తీవ్రమైన చుండు కోసం.


మీరు ఎదుర్కొంటున్నది తీవ్రమైన చుండు సమస్య కావచ్చు. ఓ పటాన లొంగని తీవ్రమైన చుండు. ఎక్కువగా వుండి, త్వరగా మేలు కాని చుండు.... ఏం వాడినా ఫలితం మాత్రం శూన్యం.

అలాంటప్పుడు ఒక స్పెషలిస్ట్ సహాయం పొందడం మంచిది. క్లినిక్ స్పెషల్—చుండు కోసం ఒక స్పెషలిస్ట్ షాంపూ. ఓ పటాన లొంగని తీవ్రమైన చుండును అరికట్టడానికి ప్రత్యేకంగా రూపొందించబడినది.


క్లినిక్ స్పెషల్, ప్రపంచమంతా అత్యంత గుణకారకమని ఋజువు పర్చబడిన ఒక చుండు-నిరోధక పదార్థంతో శక్తివంతం చేయబడినది. క్లినిక్ స్పెషల్ యొక్క లోతుగా చొచ్చుకొనిపోయే ప్రత్యేక చర్య ఈ సమస్యను మూలం నుండి తొలగిస్తుంది.

హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన.

క్లినిక్ స్పెషల్ చర్య




క్లినిక్ స్పెషల్
మాత్రీకరణలో ఋజువు
పరచబడిన, అత్యంత గుణకారమైన
చుండు– నిరోధక పదార్థం ఉంది.



దీని లోతుగా చొచ్చుకొని
పోయే చర్య చుండును
నేరుగా తల చర్మంపై
నుంచే తొలగిస్తుంది.



మేలైన ఫలితాలకై:
ఒకసారి నురుగు వచ్చేలా
రాసి కడగండి.
రెండోసారి నురుగు వచ్చేలా
రాసి ఒక నిముషంపాటు వుంచండి.



క్లినిక్ స్పెషల్ క్రమం
తప్పకుండా వాడండి.
ఇది ఓ పటాన లొంగని చుండుని
తొలగించడానికి తోడ్పడుతుంది.

HTB-HLL-8367

ఉంటున్నారా, మా లక్ష్మి ఖచ్చితంగా అయిదు రోజులు ఆపేస్తుంది. కొంద రైతే ఇళ్ళలో కలిపేసుకుంటున్న ఈ రోజుల్లోనే ఇదంతా!

"ఇలా ఎందుకు జరుకుతోంది బ్రదర్? ఇహ నా జాతకం ఇంతేనా? నేను ఇన్ని వందల శృంగార కావ్యాల్లోనూ చదివి పొందిన రసతుష్టి ప్రయోగాత్మకంగా అనుభవైక వేద్యంగా పొందే భాగ్యం నాకు కలగదా?"

అని ఓ రోజు రాఘవులు దుఃఖపడితే. అమీర్ అహ్మద్ పకపకా నవ్వాడు. "బలే సొసైటిలే, మనది! మా ముస్లిమ్స్‌లో కూడా కొందరింతే! మొగవాడి చేష్టలకి స్పదించినట్టు తెలిస్తే విశృంఖలత్వం ఆపాదిస్తారని ఫ్రిజిడ్‌గా మిగిలిపోతారు, నటిస్తారు తెలుసా?" ఆ నవ్వు చాలాసేపు కొనసాగింది.

"రేపు కలుద్దాం" అని రాఘవులు లేచాడు.

"రేపు ఏవేళప్పుడు కొంపకి చేర్తానో! మా యస్పీ దిగుతున్నాడు రేపు!"

o............o...............o

"నమస్కారం మేష్టారు...అబ్బ! దేవుళ్ళాగా కనిపించారండి..."

రాఘవులు దిగ్భ్రాంతి చెందాడు. అది ఎవరో మనుష్యమాత్రులు చేసిన అభివాదం కాదు...

రతియో, పార్వతియో, శచీయువతియో; రంభాంగనా రత్నమో?

కడు + ఎదుట = కట్టెదుట — నిలచి మోహనరాగంలో మీటిన హృదయ తంత్రీ నిస్వనం—


ఇప్పుడే తలచుకున్న వాళ్ళు ఇప్పుడే కనబడితే "నూరేళ్ళు ఆయుర్దాయం" అంటారు. రాత్రి తలచుకున్న మనిషి తెల్లారి కనబడితే ఎన్నేళ్ళు?

"మీరు-" అనాడు; గుర్తుపట్టలేక కాదు, మరో నాలుగు సుస్వరాలు పలికించాలచే.

"మేం మీకు తెలీకపోయినా మీరు మాకు బాగాతెల్సండి...మమ్మల్ని కూడా మీరు-మర్చిపోయారు గాబోలు గానండీ, చూసేరండి. ఆ రోజు రైల్లో-వాల్తేర్‌నుంచి సామర్లకోట వరకు-సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌లో-మనం ముగ్గురం వొకే పెట్లో గూర్చుని...ఆరోజు ఆయన్ను సాగనంపడంకోసం నేను సామర్లకోటలో దిగడిపోయానండి, తమరేమో వెంటనే టాక్సీలో వొచ్చేశారండి-"

"ఓహో, మీది ఈ ఊరేనా?"

"మాదేమో ఈఊరేనండి...... వారు కాకినాట్లో ఉంటారండి... తండ్రిచాటు బిడ్డ...అవ్వన్నీ తరవాత మనవిజేస్తాను గానడీ వారేమో యిప్పుడే పిన్సిపాల్ గారి రూమ్‌లో కెళ్ళారండి. ఇంటర్‌వ్యూకొచ్చేరండి, ఎకౌంటెంట్ ఉద్యోగానికండి" ఆ మాటల్తో ఇంకా దగ్గిరిసావొచ్చి రాఘవులి రెండు చేతులూ పట్టేసుకుంది..."అయ్యా! అయ్యా! వారికెల్లాగయినా ఈ ఉద్యోగం రావాలండి. ఈ ఊర్లో యెవర్నడిగినా ప్రిన్సిపాల్‌గారికి మీ మాట మీదనే గురి అన్నారండి... సార్, మీరు నామీద దయవుంచి వెంటనే లోపలికెళ్ళి కలగజేసుకోవాలండి. కాస్త ఆలస్యమైనా విషమైపోతుందండి ... వారికి ఇల్లాంటి పద్ధతులు తెలియవండి ...వారికక్కడ వుద్యోగం చెయ్యడం నా



"కెంతో మేలండి..." అని చేతులు పదిలేసి, నమస్కారంగా జోడించి "తమరుణం వుంచుకోనండి' అన్నది. వెంటనే చేతులు మళ్ళా పట్టుకుని అతని కుడి అరచేతిలో తన బొటన వ్రేలితో నొక్కింది. ఆ నిమిషం ఆనిమిషీయం—

ఆ సంకేతం అర్థం చేసుకోడానికి రాఘవులు, సతి సీతారామలక్ష్మికి కొంత అపచారం ద్రోహం తలపెట్టడానికి ముందుగా నిర్ణయించుకోనక్కర్లేదు. బీజం ఉన్నదున్నట్లుగా క్షేత్రప్రసక్తి లేకుండా సద్యోఫలిత పొందిన ఫల పుష్పభరితమైన వృక్షంగా మారగలిగిన క్షణం అది.

"సరే! నువ్విక్కడ కూర్చో. అయిదు నిమిషాల్లో వస్తాను" అని ఆ పక్కనున్న క్లాస్ రూమ్‌లో స్టేజిమీద వున్న కుర్చీని క్రిందికి దింపి "అతని పేరేమిటి?" అన్నాడు ప్రిన్సిపాల్ రూమ్‌లోకి వెడుతూ.

o..............o..............o

ఒక్క నవ్వే చాలు, వజ్జర వైఢూర్యాలు!

అవేం తక్కువ ప్రలోభాలు కావు...

దానికి తోడు అతన్ని అగా కాలేజీనుంచే కాకినాడ బొమ్మని సాగనంపేసి—తనవేపు వేలు చూపించి గుసగుసలాడి, అంతలోనే తన దగ్గిరికొచ్చి "మా యింటికి దయచెయ్యాలండి మాస్టారూ, తమరు! ఇప్పుడే ఇలాగే!!" అని ఆదర-హాస-పూరిత ఆహ్వానం. ఆ దరహాస పూరిత ఆహ్వానం అసలే తక్కువ ప్రలోభం కాదు.

కోటకి వెనకవేపున, కొంచెం రద్దీతక్కువగా వుండే వీధిలో, పురాతనమైన ఒక పెంకుటింటి ముందు రెండు రిక్షాలు ఆగాయి. వీధి గుమ్మం ప్రహారీగోడ,

అక్కడున్న ఖాళీ స్థలం, మొదటి వరండాగది, పాతదనమో సంప్రదాయ వైభవమో తెలియనంత గజిబిజిగా తోచాయి రాఘవులికి.

వరండాగదిలో మూడు ఖాళీ కుర్చీలు, ఒక టేబిల్ ఫ్యాను. దాని కెదురుగా పడక్కుర్చీలో వొక ముసలమ్మ ఆవిడ అస్పష్టంగా గొణుగుతున్నట్టే వున్నా, అది కృష్ణకర్ణామృతంలోని శ్లోకమేనని గుర్తుపట్టాడు రాఘవులు.

అందుకోసం అక్కడే నిలిచిపోయిన రాఘవుల్ని, "రండి మాష్టారు, లోపలికి రండి" అని చెయ్యి పట్టుకుని ఆహ్వానించింది. "మా అమ్మమ్మ...కళ్ళు ఆనవు..." అంది.

"ఎవరే, ఉలూచీ?" అడిగింది ముసలమ్మ

"అయ్యవారమ్మమ్మా!" అని కంఠంలో ప్రసన్నతే వుంచి, కళ్ళలో విసుగు చూపింది. "లోపలికి!" అన్నట్లు రాఘవులికి సంజ్ఞ చేసింది.

ఉలూచి!

ఉ...లూ...చి!!

"నీ పేరు—"

"ఉలూచి..." కనురెప్పలల్లారుస్తూ, నవ్వుతూ, ఉలూచి....

"......నాకెంతో ఇష్టం...... విజయ విలాసంతో చేమకూర వెంకట కవి చెప్పినట్టు—రూప విభ్రమ రేఖా ఖనులెంచ నాగ కన్యలె!" అన్నాడు రాఘవులు, "ఈ కలహంసయాన నను నెక్కడి కెక్కడినుండి దెచ్చె!" అని ఆవిభ్రమం అంతా అనుభవిస్తూ.

"అంతేగాదండి. మేం నాగ వంశీయులం కూడా నండి." అంటూ ఆ లోపలి గది పక్కగావున్న మరో గదిలోకి అడుగు పెట్టింది ఉలూచి.

"స్మర దివ్యాగమ కోవిదుల్ మదన శిక్షా తంత్ర విద్యావిదుల్; సురతారంభ మహాధ్వర ప్రవణులు—అని శ్రీనాథ మహాకవి క్రీడాభిరామం అనే గ్రంథంలో చెప్పేడు మీ వాళ్ళకు కావలసిన పురుషుల్ని గురించి—" అన్నాడు రాఘవులు.

ఉలూచి నవ్వి. లోనికి దైచేండి-" అంది.

ఆగదిలో అడుగు పెడుతూ, దాని వైలక్షణ్యాన్ని గమనించేడు రాఘవులు.


మరో గదిలో అడుగుపెట్టినట్టుకాక, మరోలోకంలోనే అడుగుపెట్టినట్టుంది....!

ఇంతకుముందు ఈ ఇంట్లోనే చూసిన గదులకీ, దీనికీ పొంతనా పోలికాలేవుగాక లేవు!

దీన్ని కేళీ మందిరం అనాలా, కళాభాండారం అనాలా, లేక ఏ శ్రీనాథ మహాకవినో అడిగి దీనికొక నూతన నామాన్ని నుడికారం చెయ్యాలా అని ఆలోచిస్తూనే "అయితే మీరు, నిజంగా యిప్పటికీ—?" అన్నాడు.

"అవునండి. చెప్పేను కదండి. మేం నాగ వంశీయుల మేనండి. తరతరాలుగా ఇదే విద్యండి, ఇదే జీవికండి మాకు. మీ కిందాక కనిపించిన మా అమ్మమ్మ, రెండేళ్ళ కిందట రంభాత్వం పొందిన మా అమ్మ, గత ఏడెనిమిది నెలలుగా రావు అప్పారావుగారి ఇల్లాల్నిగా వుంటున్నా నేను కూడా నండి, మేం అందరమూ నండి, శూద్రక మహాకవి సృజించిన వసంతసేన వారసులమే నండి."

ఆ గది దక్షిణపు గోడ మీద ఎత్తుగా వున్న చోట అందంగా వ్రేలాడుతున్న



రెండు తైలవర్ణ చిత్రాలు చూపింది ఉలూచి "మా అమ్మమ్మా నండి మా అమ్మా నండి... ఈ బొమ్మ సాక్షాత్తు దామెర రామారావుగారే దయచేయించా రటండి."

అలా తలతిప్పి మిగిలిన గోడలూ చూశాడు రాఘవులు.

రవివర్మ చిత్రించిన మేనక, దమయంతి తాసక్రీడ-ముద్గల్ కర్ రూపొందించిన రతీమన్మథ, శివపార్వతి, జవాన్ నుంచి దిగిన నగ్నసుందరీమణుల బొమ్మలు, రంగులలో అచ్చయినవి, ఫ్రేముల్లో బిగించివున్నాయి.

"బొమ్మలు బాగున్నాయాండీ?" అని అడిగింది ఉలూచి.

"నిజంగా చాలా బాగున్నాయి. వీట్లో చాలామట్టుకు అక్కడా అక్కడా చూసినవేగానీ, ఇంత కళాత్మకంగా వీటిని భద్రపరిచే యిళ్ళుంటాయని తెలిదు"

"ఎప్పుడూ ఎవ్వరింటికీ వెళ్ళ లేదన్న మాటండీ?" అని నవ్వింది ఉలూచి.

"వెళ్ళకపోవడం అనేది అర్హతా, అనర్హతా?"

"నేనేం చెప్పినా మీకు నచ్చక పోవచ్చునండి."

"ఔనౌను!" అని రాఘవులు. "మరి ఇందులో ఉలూచీ అర్జునుడూ వున్న బొమ్మ లేదేం?"

"అందులో లేదుగానండి," అని కొంటెగా నవ్వింది ఉలూచి, 'ఇందులో ఉందండి' అని, డ్రెసింగ్ టేబిల్ సొరుగులాగి, దాంట్లోంచి ఒక ఫొటోఫ్రేమ్ తీసింది. అది తైలచిత్రమూకాదు, వర్ణ చిత్రమూ కాదు, ఛాయాచిత్రం. కాకినాడలో ఫలాని స్టూడియోవారు తీసినది-దాంట్లో ఉలూచి ఉందికాని ప్రక్కనఉన్నవాడు అర్జునుడు కాదు. అప్పారావు.

వాళ్ళ యిద్దరి పెళ్ళిగురించి చెప్పింది. అతను మూడువేల ఆరు వందల రూపాయలు చెల్లించి, ఐదుకాసుల బంగారం పెట్టి తన కులం స్త్రీల సమక్షంలో తాళికట్టాడు. ఏడాదిపాటు అతను వచ్చిపోతూ ఉండవచ్చు. అలా అని, ఇతరులు రాకూడ

దన్న నిబంధనలేదు. కానిస్తే తన మొదటి బిడ్డ ఆతగాడికి ఆవడం తనకి జయమట, అభిలాషానట!

"కూర్చోండి" అని, ఆగదిలోకి తాము వచ్చిన ద్వారాన్ని మూసి, మరో తలుపు తెరిచి, 'కళావతీ' అని కేకేస్తూ లోపలికి వెళ్ళింది ఉలూచి.

పాతకాలపు పట్టిమంచం. దానిమీద ఎత్తయిన పీచు పరుపు. దాని మీద వొత్తయిన బూరుగుదూది పరుపు. ఆపైన ముదురు రంగులోవున్న షోలాపూర్ కలంకారీ దుప్పటి. ఓ వైపున రెండు పెద్ద పెద్ద దిండ్లు కాళ్ళదిక్కున, తలదిక్కున కూడా రెండు గోడలకీ పెద్ద పెద్ద బిళువారి అద్దాలు. దోమతెర కట్టుకోవడానికి పందిరి. దానికి పైగా సీలింగ్ ఫ్యాన్.

మంచానికి తలదిక్కున డ్రెసింగ్ టేబిల్ దానిమీద క్లుప్తంగా అంకార సామాగ్రి, పరిమళ సంభారం. మంచానికి కాళ్ళవైపున ఒక పక్కగా చిన్న మేజా. దాని మీద వొక ఇత్తడి పళ్ళెంలో అచ్చం పింగాణివి వొక యాష్ ట్రే ఆపక్కన రాజదర్బార్లలో వుండేవి కాబోలని నమ్మే రకం పాతకాలపు సౌఖ్యదాయకమైనకుర్చీ ఏవందయేళ్ళకిందటిదో ఉలూచిఅమ్మమ్మ గారికి అమ్మమ్మగారి అలనాటి వత్సవాయి రాజావారో లేక వారి బంధువో ఇచ్చారు గావుననిపిస్తుంది, దాని పనితనం, నిర్మాణాత్యక్రమం చూస్తే. చేతులు, కాళ్ళూ, వీపూ, సీటూ అన్నీ, ఉత్కృష్టమైన దారు శిల్పానికి ఉదాహరణలుగా పేర్కొనదగ్గ డిజైన్ల మయంగా ఉన్నాయి.


మంచానికి కాళ్ళవైపున పొడవైన, ఎత్తయిన అరలులేని టేబిల్. దానిమీద ఒక పీఠ దానిమీద సన్ననిదైన చిక్కనీ చక్కని తెల్లని ఆఛ్ఛాదన.

తాము ప్రవేశించిన ద్వారానికీ ఉలూచి నిష్క్రమించిన ద్వారానికీమధ్య గోడలో ఒక అద్దాల బీరువా. దాని మూడు అరల నిండా పుస్తకాలు.

అద్దాల్లోంచిచూసి పుస్తకాలెల్లాంటివో పరికరించాలని రాఘవులు వంగి నిల్చున్న సమయంలో, చేతిలో కంచుగ్లాసు పుచ్చుకుని వచ్చింది. ఉలూచి. "కొబ్బరినీళ్ళు పుచ్చుకోండి పాలు కాగుతున్నాయండి. మీరు టీ అంటే టీ, కాఫీ అంటే కాఫీ!... ఆగండి, తాళం తీస్తాను!"

o.............o.................o

"మా అమ్మ ఎంత తాపత్రయం పడ్డానండీ, నాకు సంగీత సాహిత్యాల్లో కొంచెమైనా ప్రవేశం దొరికింది గాని నాట్యం మాత్రం పట్టు ఒళ్ళేదండి. పల్లేకాక, పట్నంకాక, మధ్యస్థంగావున్న ఈ ఊళ్ళో మమ్మల్ని పాత పద్ధతి ప్రకారం ఒక్కళ్ళవ్వరో పోషించే రాజుల రోజులు కావండి. ఇప్పుడంటి, చచ్చిపోతున్న ఈ సాంప్రదాయాన్ని పట్టుకు వేళ్ళాడుతున్న నాబోటి వాళ్ళకు చదువూ ఆటాపాటా సరిపోవటం లేదండి. అందం వుండాలండి, వగలు కురవాలండి, అవను దొరికితే మోసం కూడా చెయ్యాలండి. కొద్దిగా నాట్యంనేర్చిన మాత్రంచేతనే మాపెత్తల్లి చిత్తజల్లు పుల్లయ్యగారి దినాల్లో ఇక్కణ్ణుంచి వెళ్ళిపోవడానికి సాహసించింది కనుకా పెద్ద సినిమాతార అయిపోయి బాగా సంపాదించుకుని గౌరవంగా దర్జాగా బతికిందండి. ఇక్కడుండిపోతే పూట


జీవం ఉట్టిపడేలాగ మురియండి
Liril
THE FRESHNESS SOAP
లిరిల్

బత్తెం పుల్ల వెలుగే కదండి?"
ఆ కథలన్నీ విని,
ఆమె చదివిన ఆ గ్రంథాలేమిటో తెలుసుకొని, వాటిల్లో స్వారస్య ప్రధానమైన ఘట్టాలూ కవి సమయాలూ చర్చించి ఆమె ఆవాతావరణంలో నింపిన సంగీతాన్ని ఆస్వాదించి-
గడియారం చూసుకున్నాడు రాఘవులు.
వీణను తిరిగి టేబిల్ మీద దాని స్థానంలో వుంచి మంచం దిగింది, ఉలూచి.
మంచం మీది దుప్పటిని తీసేసి మంచం క్రిందవున్న పెట్టెలోంచి తెల్లని చాకింటి దుప్పటి తీసి, దులిపి, పరచింది. "మీరు ఆ కుర్చీలోంచి లేచి కాసేపు ఈ మంచం మీద విశ్రాంతి తీసుకోండి మాష్టారూ! మీరు పుచ్చుకుంటానంటే మళ్ళీ టీ ఇస్తానండి...లుంగీ కానీ పంచెగానీ ఇమ్మంటా రాండీ కట్టుకోటానికి?"
రాఘవులు లేచాడు. కళ్ళు సన్నగా చేసి ఉలూచిని పరీక్షగా చూసేడు.
"మీతో ఈ పూట గడపడానికండీ అప్పారావుగార్ని పంపిచేశానండి. వారి అనుమతే పొందానండి ఎకాయెకి! మీరేమీ శంకించనే అక్కర్లేదండి." అంది ఉలూచి నవ్వుతూ "వారి పని సానుకూలం కావడం నాకు ఇష్టమూ అవుసరమూ కూడా కనక నండి, అది మీ ద్వారా నెరవేరింది కనకా నండి—"
రాఘవులు ఆ చనువును విభ్రమతో చూశాడు.
"ఒక రహస్యం చెప్పేస్తానండి. ఆ రోజు రైల్లో మీ ఎదురుగానే వారు నన్ను అమితంగా లాలించేరు కదండి, ఓసారండీ, నా చెవిలోకి వంగి, ఉలూచీ నీ చేష్టలతో ఆయన్నెంత వేడెక్కిస్తున్నావో తెల్సా" అన్నారండి! అంటే ఆ మాటకి నేనేమన్నానో తెలుసాండీ?"
"ఊఁ!"
"ఊఁ! యేంటండి! నేనేమన్నానో తెలుసాండీ?...ఎప్పుడో ఓరోజు వెతికి పట్టుకుని కాక తీర్చేస్తానన్నానండి" అని కుడిచేతి చూపుడు వేలితో అతని గుండె మధ్య భాగాన్ని పొడిచింది ఉలూచి.
అంతలోనే చాలా ఆత్మీయమైన ధోరణి తెచ్చుకుని "చాలా మంచివారండి, వారు మరొ రైతే ఆ మాటకి నన్నక్కడే నరికేసే వారేమో?"
"ననవిల్తు శాస్త్రంబు మినుకు లావర్తించు పని వెన్నతోడ బెట్టిండి మాకు" అని వరూధిని ప్రవరుడికి చెబుతున్న దృశ్యం కళ్ళకి కట్టింది రాఘవులికి.
అతనికి పూర్తిగా అర్థమైంది.
చాప చిరిగినా చదరంత.
ఈ ఊళ్ళో మాత్రం ఇంకా స్వల్పంగా మిగిలివున్న ఈ కళాస్వరూపాల నైపుణ్యాన్ని పరిశీలిద్దామని, చాతుర్యాన్ని చవిచూద్దామని, ఈ దూరపు కొండల నునుపును స్పృశిద్దామని ఎక్కడెక్కడి నుంచో రసికులు వస్తూనే ఉన్నారని "సామాన్య"లే అయినప్పటికీ "పరకీయలా!" అనిపించేటంత భ్రమ కలిగించి శృంగార రస పరాకాష్ఠను సాక్షాత్కరింప చేస్తున్న వీరి పొందు విందైవెళుతున్నారని-కొద్దిరోజులక్రితమే విన్నాడతను.
అతనికి—
నిన్న రాత్రి అంతకు ముందు మరో

అయిదు వందలతొంభై రాత్రులు కలిగిన ఆశాభంగాలున్నూ గుర్తుకొచ్చాయి.

ఒక్కొక్క జావళి పాడుతున్నప్పుడు మనోహరంగా కదిలిన ఆమె పెదవులు, వీణ వాయిస్తూ ఉంటే రమ్యంగా కదిలిన ఆమె కన్నులు-తానింతకు ముందు ఎన్నడూ ఎక్కడా పొందనిది, కోరినది అనుభవం ఇదే ఇదే అని పదే పదే చెప్పాయి.


అయినా సరే-

పారిశ్రామికీకరణంవల్ల సంభవించి నిమిష నిమిషానికీ ఉధృతమౌతున్న ద్రవ్యోల్బణం ప్రభావంచేత అన్నిరకాల ఆనందాల కాల పరిమితీ కుదించుకు పోయి అనుభవం యాంత్రికమై పోయి నట్టు అతనికి అవగాహన అయింది

మొదట్లో కళగా అవతరించి తనకంటూ ప్రత్యేక సంకేతాలను ఆరాధ్య దైవ స్వరూపాలను ఏర్పరచుకొన్న శృంగారం మీద మతం, రాజకీయం తమ ప్రభావాన్ని చూపాయి. శృంగారం రంగులు మార్చి సెక్స్ అయింది. కళ కాస్తా సైన్స్ అవతారం దాల్చింది. ప్రశ్నోత్తరాల స్థాయి కొచ్చింది. అయినా సరే పాపంగా, నేరంగా పరిగణించబడు తూనే వుంది.

ఈ పరిస్థితి కిక్కడ చోటు లేకపోవ డమే ఈ సీమ ప్రత్యేకత, ఇది మహా నంద సీమ. ఇది మనోల్లాస సీమ.

కాని ఈ పురుషార్థాన్ని రాఘవులు



ఎన్నడూ ఒక ధర్మంగానే స్వీకరించాడు కనక అతను సంకోచంలోనే ఉండి పోయాడు.

"లుంగీ వుందా?"

"ఓ!" అని సెకండ్ల కాలంలో మంచం తలాపిన ఉన్న డ్రెసింగ్ టేబిల్ దిగువ భాగంలో ఉన్న అల్మారులోంచి ఘుమ ఘుమ లాడుతున్న మడత తీసి అందించింది ఉలూచి.

అతను చొక్కా తీసేసి "పాగా కొయ్య"కి తగిలించాడు. లుంగీ కట్టుకుని దాని లోపలినుంచి ప్యాంట్‌ను దిగవిడిచాడు "నేను వెంటనే దేహ బాధ తీర్చుకో వచ్చునా?"

"రామాయణం అంతా విని" అని నవ్వుతూ అతనికి దగ్గిరిగా వచ్చింది ఉలూచి. లోపలి మండువాలోకి తెరిచి ఉన్న తలుపుకి అడ్డంగా తెరలాగి "ఇంకా సందేహమాండి?" అని అతని ఎదుటికి వచ్చి ఆనుకుని నిలబడింది. ఆ క్షణమే అతని మొహంలో రస భేదాలన్ని పసిగట్టి, నాలుక కరచుకుని "ఓ! అదా?" అని చెంగున గెంతి మండువాలోకి దారి తీసింది. అతనికి మరుగు స్థలం చూపించి గదిలోకి వచ్చేసింది.

o...............o...............o

రాఘవులు తిరిగి వచ్చే సరికి తెర తప్పించుకుని గదిలోంచి మండువాలోకి వస్తున్న "కళావతి" ఒంటినిండా పైట కప్పుకుంటూ, ముసి ముసి నవ్వులతో "వెళ్లండి బాబు" అంది.

రాఘవులు గదిలోకి ప్రవేశించడం తడవుగా ఉలూచి అతనికి సర్పంలా చుట్టేసింది.

ఆమె ఒంటిమీద వస్త్రాలు నామమాత్రం. ఆ గది అంతా సుగంధ పరిమళ భరితం.

ఏకాంతం.

అంగీకారం

ఆమోదం

ఆహ్వానం

అయినా భయం, సంకోచం, వేదన.

o..........o..........o..........o

ఆ క్షణంలో వచ్చి పడ్డారాయింట్లోకి, శాంతిభద్రతల రక్షకులు' దండుకు దండూనూ.

o...............o...............o

హింస

దూషణ

అవమానం

అన్నీ వరసగా సంభవించేయి.

ఉలూచీ బాహు పరిరంభం కాదది,

శృంగార సర్ప పరిష్వంగం......

[ఇందులోని కొన్ని వర్ణనలకు సమాచారం అందించిన మిత్రుడు సదాశివరావుకి కృతజ్ఞతలు]

కుందేల

ప్రఫుల్ చాలా చక్కటి పేరు అందుకే ప్రఫుల్‌కి మొదటినుంచీ గర్వం తన పేరంటే. కోటేశ్వర్రావ్, రామ లింగేశ్వర్రావ్, ఆఖరికి నాగేశ్వర్రావ్ లాంటి పేర్లుగల వారిని చాలా హీనంగా చూసేవాడు. తమ పిల్లలకి వెంకట్, శ్రీనివాస్ ఇత్యాది పేర్లు పెట్టే ఆస్తికు లంటే అతనికి మహా ఎగతాళి.

ప్రఫుల్‌కి మొదటినుంచి అతిశయం, అహంభావం జాస్తి. తనకేం తక్కువ? అన్నింటిలోనూ అధికుడే తను. లైఫ్ ఈజ్ వాట్ వుయ్ మేకిట్! అంచ లంచలుగా పైకి వచ్చాడు. చిన్నప్పటి నుంచి చదువులో మహా పట్టుగల. మెరిట్‌తో బి, యల్ సీటు తెచ్చు కున్నాడు. బి. యి అవగానే తను సాధిం చింది చాలు, సాధించాల్సింది ఏమీలేదు అని అనిపించింది. జీవితాన్ని అనుభ వించాలి కూడా అనేది ఆరోజులలో ఆలోచన. ఇక కష్టపడటం ఆపి సుఖ పడాలని రిలాక్సు కావటం మొదలు పెట్టాడు.

ప్రఫుల్ ఆలోచిస్తున్నాడు. ఎక్కడ తప్పటడుగు వేసాడో అర్థం అయినా అవనట్లుంది. నిన్న నిరంజన్ గాడు కనిపించాడు. వాడు చిన్నప్పటి తన క్లాస్‌మేట్ పి. యు సి లో బొటాబొటి మార్కులతో పాసయి బి ఏలో చేరాడు. బి ఏలో చేరిన వాడిని చూసి ఎంత జాలి పడే వాడో తను! మధ్య తరగతి కుటుంబీకులు చదువులో పైకిరాకపోతే మంచి ఉద్యోగం సంపాదించుకోలేక పోతే ఇంకేం చేసేట్లు అనుకొని తనకి తను చూసుకొని గర్వపడి అతన్ని చాలా కించ పరిచేవాడు.

నిన్న మెజిస్టిక్‌లో సినిమా '36 చౌరంగి లేన్' చూసివస్తున్నాడు భార్యతో. ఉష అసలు ఆసినిమాకి రానంది. మేధా వులు తీసి మేధావులు యాక్టుచేసినసినిమా చూడలేనంది వేళాకోళంగా. కాని తనే పంతం పట్టాడు. అలాంటి సినిమాలు ఇంటలెక్ట్‌ని పదును పెట్తాయన్నాడు. భార్యా భర్తలమధ్య ఇంటలెక్చువల్ కం పానియన్ షిప్ వుండాలన్నాడు. ఏమని శికయినా అందమేకాదు మేధ వుండా లన్నాడు. ఎప్పటిలా అతని వాగ్ధాటికి ఉష ముగ్ధురాలై తలపంకించి సినిమాకి బయలు దేరింది ఉష 'ఆక్రోష్' చూసినా మరో 'మూండరమ్ పిరమ్' చూసినా అతనే కారణం.

సినిమా అయ్యాక ఇద్దరూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ పార్క్ చేసినస్కూటర్ దగ్గరకు వస్తూంటే అప్పుడు కనిపించాడు వెధవ నిరంజన్. ప్రక్కకి వచ్చి బోయ్‌మని హారన్ మోగించేస్తున్నాడు. విసుగ్గా తల తిప్పాడు తను.

"ఒరేయ్ ప్రఫుల్ నేరా" అరచేతి మందాన గాగుల్స్ పెట్టుకొన్న అతన్ని గుర్తు పట్టలేక పోయాడు, స్కూటర్ ఫ్రెండ్సుగాని, కారు ఫ్రెండ్సు తక్కువ తనకి. ఎర్రగా ఈ ధబ్బ పండు ఎవరో గుర్తు రావటంలేదు. అతనే దిగి తనని భుజం పట్టుకోని కుదిపేయసాగాడు, తెల్లబోయి చూస్తోంది. బాగా మదించిన డబ్బున్న వాళ్ళబ్బాయిలాగా లేడు, డబ్బున్న మనిషిలా వున్నాడు అనుకుంది

"సీరూ ని రా ఇడియట్"

నిరంజనా ఈయన. ఆనాటి సీరూ తాజ్ మహల్‌లో కప్పులు కడగటం లేదేమో అని తను బాధించిన వాడు ఇలా కారులో.... మొదట స్థబ్దుగా అయిపోయింది,

నిరంజన్ ఇద్దర్నీ హోటల్‌కి లాక్కుపోయాడు, ఒకటే గలగలా మాట్లాడేస్తు ఉన్నాడు. ఉష కుతూహలంగా ఇద్దర్నీ చూస్తోంది, ఏవిషయాన్నైనా అనర్గళంగా మాట్లాడే భర్త ఇలా మూగగా అంమనా బాల్య స్నేహితుడిని చూసినపుడు ఎందుకు అయిపోయాడో అర్థంకాలేదు, సడన్‌గా ఇంత ఇన్ ఫీరియారిటీకాంప్లెక్స్ ఎందుకు వచ్చిందో ప్రఫుల్‌కి తెలుసు. ఎట్లాంటివాడు తనని ఇట్లా డామినేట్ చేసి మాట్లాడు తున్నాడు అని చిన్న బుచ్చుకొన్నాడు.

బి.ఏ కాగానే ఎలా చిన్న బిజినెస్ మొదలు పెట్టి ఎలా ఇంప్రూవ్ చేసు కొచ్చాడో చెప్తున్నాడు నిరంజన్. ఆ బిజినెస్ విషయంగానే అమెరికా వెళ్ళ బోతున్నట్లు చెప్పాడు. అతని శరీరం లోని ప్రతి చిన్నపార్ట్ సెల్ఫ్ కాన్ఫిడెన్సుతో, సెల్ఫ్ ఎష్యూరెన్సుతో, ఆపైన డబ్బు యిచ్చిన ఆనందంతో తుళ్ళి తుళ్ళి పడుతున్నాడు.

మీరు,మీరు అంటూ నిరంజన్‌తో ఎంతో మీక్‌గా మాట్లాడుతున్న తనంటే తనకే జాలివేసింది ప్రఫుల్‌కి. మనిషి తనని తను ఎట్లా క్యారీ చేసుకోవాలో చెప్పే తను ఇట్లా మిజరబుల్‌గా ఫెయిల్ అయ్యాడేమిటి?

ఎక్కడో హైదరాబాదు తాజ్‌మహల్ హోటల్లో కప్పులుకడుగుతాడు అని తను అనుకొన్న నిరంజన్ ఇపుడు బెంగుళూరులో టాప్‌క్లాస్ డిన్నర్ గురించి, కమర్షియల్ స్ట్రీట్‌లో ప్రవహిస్తున్న అరిస్టోక్రసీ గురించి తప్ప మాటలాడ డంలేదు,

ఇంటికి వచ్చిన ప్రఫుల్‌కు తన మీద తనకే చికాకు వేసింది. వాడు జీవితంలో పైకి వస్తే తను జలసీ ఫీలవుతున్నాడా? కాదు తనని పోల్చు కుంటున్నాడు! విద్యార్థి దశలో విద్యాస్పర్థ ఎంత మంచిదో అలాగే ఇంకో మెట్టుపైన వున్న వాళ్లతో పోల్చుకోవటం జెలసీ కాదంటాడు తను, ఏ మనిషి అయినా కృషి చేసి ఆపై ఓస్థాయికి, లేదా ఇంకాపైకి వెళ్ళగలగటంమంచిదేగా అని తనవాదం. క్రిందవాళ్ళతో పోల్చుకుని తృప్తిపడటం డిఫీటెడ్ మెంటాలిటి అనేది ప్రఫుల్



స్ట్రాంగ్ ఒపీనియన్. ఉషకి ఆరోజు భర్త ఎందుకు అంత మధన పడుతున్నాడో అర్థం కాలేదు.

మగవాడి గుండెకు మార్గం కడుపులోంచి అని తెలుసు కాబట్టి ఉష మరుసటి రోజు అతన్ని సంతోష పెట్టాలని కొత్తగా నేర్చుకొన్ని వంటలు నాలుగు చేసింది. చాలా చక్కగా కుదిరాయి. రోజూ ఒకటే రకం భోజనం యిష్టం వుండదు ప్రభుల్ కి. అందుకే సాధ్యమైనంత వెరైటీగా చేస్తుంది తను.

"ఎప్పుడూ వంటలేనా! చదువుకొన్న దానివి ఏదైనా ఉద్యోగంలో ప్రవేశించి చక్కని భవిష్యత్తు ఏర్పరచుకోవాలని

యాగం

నా శోకం శ్లోకాలుగా పలికిన
వేదనా 'వేద' ఘోషలో
నిరంతర బావనాజ్యంతో
జ్వలిస్తున్న గుండె,
హోమాగ్నిగుండం-
కాలమంతా కాలిపోయి
కారు మేఘాలవుతున్నా
'ఫలశృతి' కలగని
బ్రతుకు యాగానికి
"హోత"గా "బ్రహ్మ"గా
నన్ను నేనే ప్రతిష్ఠించుకుని
నిర్వాణపు నిర్వచనానికై
అనుక్షణం
అకుంఠిత యజ్ఞం!

—గణేష్ బాబు

ఎందుకు వుండదు నీకు? పిల్లలు కూడా పెరిగిపోయారు. ఏదైనా సాధించాలి అనే ఆలోచన రాదా నీకు?" అంటూ మండి పడ్డాడు ప్రఫుల్ భోంచేస్తూ. ఒక్కసారిగా చిన్నబోయింది ఉష. ముత్యాల్లాంటి ఇద్దరు పిల్లలు, గార్డెన్ సిటీలో ఉద్యోగం. హాయి అయిన జీవితం- ఎందుకు ఇలా భర్త అసంతృప్తితో ఎగిరి పడుతున్నాడో అర్థం కాలేదు ఉషకి ప్రఫుల్‌కి ఆలోచనలతో తల పగిలి పోతోంది. నిన్నటికి నిన్న నిరంజన్, ఈ రోజు వెంకోజీ తనని నలిపేస్తున్నారు. కానీ వాళ్ళ తప్పేముంది! ఇంజనీరింగ్ చదివేరోజులలో వెంకోజీని పేరు బాగో లేదని ఎంత ఏడిపించేవాడు?! ఈనాడు సెమినార్‌లో కలిసాడు తనని. బి.ఇ. అయిపోయాక తను ఉద్యోగంలో చేరితే అతను ఎమ్. ఇ. డాక్టరేట్ కూడా చేసాడట. చాలా మంచి జాబ్‌లో వున్నాడు. లోన్ తీసుకొని ఇల్లు కట్టుకొన్నాడు. కారు కూడా కొన్నాడట.


అందరూ వాళ్లు ఎన్నుకొన్న మార్గంలో చాలా వృద్ధిలోకి వచ్చారు. తను బి. ఇ. పూర్తి చేసి మహా సాధించేసానని ఉద్యోగంలో చేరి చేతులు దులుపుకున్నాడు. తను మెటీరియలిస్ట్ ఏంగిల్‌లో ఆలోచిస్తున్నాడని తెలుసు. జీవితానికి అది అవసరమేగా? మామ్ ఎంత మంచి రచయితో అంత బిజినస్ మాన్ కూడా కదూ!

ఒక రచయిత అన్నట్టు భూత, వర్తమాన భవిష్యత్తులను విడదీయరాని విధంగా ఒక్కటిగా చేసుకొని పారుతున్న కాల ప్రవాహంలో ముందుకు ఈదాలన్నది తను మరచిపోయాడు.

దీనికి కారణం సుపీరియారిటీ కాంప్లెక్స్. అంతా సాధించేను అన్న అతిశయమే తన లెతర్జీకి పీటవేసింది.

ఛ ఛ అంటూ జట్టు పీక్కున్నాడు ప్రఫుల్.

కాలాతీతం కాలేదని అతనికి ఉష మాత్రమే చెప్పగలుగుతుంది. *


దున్నేందుకు భూమి,
ఉండేందుకు గృహం
ఇదే ఇరవై అంశాల
కార్యక్రమ మార్గం
davp-83/489

రైల్వే జంక్షన్

ఆ క్షణంలో తను నిశ్చేష్టుడయి నిలబడిపోయాడు.

ఆమె మాటలు అర్థమయ్యేసరికి మెదడు మొద్దుబారిపోయింది. తనకూ ఆమెను తనలో ఐక్యం చేసుకోవాలనే ఉంది. కాని వెర్రివాడిలా ఆమె వంక చూడడం తప్ప ఇంకేం చేయలేక పోయాడు. కొద్ది క్షణాల తర్వాత ఆమె నిరాశగా ఏదో గొణిగి చకచక మెట్లుదిగి కిందికి వెళ్ళి పోయింది.

ఆతరువాత కొద్దిరోజులకు ఆమె తన నేటివ్ ప్లేస్‌కి వెళ్ళి పోయింది. వెళ్ళేప్పుడు తనతో చెప్పనేలేదు.

కానీ శుభలేఖ మాత్రం పంపించింది.

ఇది జరిగి సంపత్సరాలు గడిచి పోయాయి. ఇన్నేళ్ళకు ఇవాళే తిరిగి ఆమెను చూడటం.

సిగరెట్ పీల్చబోయి అది ఆరిపోయి ఉండటంచూసి మరో సిగరెట్ వెలిగించు కున్నాడు మహీధర్.

నిజంగా ఏమాత్రం ఊహించని కలయిక అది.

ఒక రైల్వే బోర్డు మెంబర్ కూతురికి అల్లుడికి కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లో రిజర్వేషన్ ఏర్పాటు చేయడానికని తనే స్వయంగా స్టేషన్‌కి వెళ్ళాల్సి వచ్చింది. ట్రైన్ వెళ్ళిపోయాక ఓవర్‌బ్రిడ్జి మీద నడుస్తుంటే ఓసూట్ కేసుతో ఎదురువస్తూ కనిపించింది తులసి.

ఇద్దరిచూపులు ఒకేసారి కలుసుకున్నాయి.

తను తక్కున ఆగిపోయాడు.

ం జరిగిన కథ ం

రావ్ గత చర్యలని గుర్తు చేసి, ఖాదర్ తనే తులసిని తేవడానికి సిద్ధమయ్యాడు. హోరు గాలివానలో రైల్వే లైను పాయింట్స్ క్లాంప్ చెయ్యడానికి ఏ పాయింట్స్‌మెన్ సాహసించలేదు. రైలు వెనక రైలు గొడవలో పైలెటింగ్ బాధ్యతలు బరువయి అంతా సతమతమవుతున్నారు. సీనియర్ డి. ఓ. యస్ మహీధర్ తలపులో తులసి ఎదురొచ్చింది. తను చదువుకునే రోజుల్లో తులసి ఆకర్షణని తెగించి పొందలేక పోయాడు. భయం, కోరికలతో కొట్టు మిట్టాడేడు.



ఆమె తులసేనా, మరెవరయినానా అన్న అనుమానం కొద్దిక్షణాలు సతమతం చేసేసింది.
ఆమెకూడా ఆగిపోయి చిరునవ్వు నవ్వేసరికి ఆ అనుమానం కాస్తా తొలగిపోయింది.
ఆమెలో- ఆమె అందంలో ఎంతమార్పు!
ఆనాటిది చిలిపిరూపం! ఇప్పుడు పరిపూర్ణ యవ్వనం! అప్పటి కళ్ళల్లో కవ్వింపు. ఇప్పుడు ఆకర్షణ! విపరీతమైన ఆకర్షణ. ఈదేవతనా తను వదులుకున్నది?
"ఎంత కాలానికి!" అందామె.
తను స్పృహలో కొచ్చాడు.
"నాకింకా నువ్వేనని నమ్మకం కలగటం లేదు!".
"సరే! అయితే వెళుతున్నాను-" చిరుకోపంతో అందామె.
"ఇంకా ఆనాటికోపం అలాగే ఉందన్నమాట!" నవ్వుతూ అన్నాడుతను.
ఏదోరైలు వచ్చి ఆగినట్లుంది.
ఓవర్ బ్రిడ్జిమీద ప్రవాహంలా జనం కేకలూ, అరుపులూ, మాటలూ-
"లైసెన్సుకూలీ వెళ్ళిపోతున్నాడు- మీరు వాడి వెనుకే వెళ్ళండి త్వరగా-"
"ఆసచ్చినోడెవరో వెనుకే వస్తున్నాడు- త్వరగా పదవే-"
"పాడుబండి గంటన్నర లేటయింది! భీమవరం బండి ఉందో తగలడిందో-"
"ఎక్కడున్నా విప్పుడు?" అడిగాడు మహీధర్.
"తెనాలి-! నువ్వెక్కడ ఉంటున్నావ్?"
"విజయవాడే-" ఇంకేదో మాట్లాడబోతుంటే ఎవరో సూట్‌కేస్ వీపుకేసి కొట్టి- అలాగే వెళ్ళిపోయాడు.
మహీధర్ ముందుకు జరగబోయి అతికష్టంమీద నిలదొక్కుకున్నాడు.
తులసి నవ్వింది తన సర్కస్‌కి.
"పెళ్ళయిందా?"
"ఆ! ఈమధ్యే!"
"ఎలావుంటుంది మీ మిసెస్?"
తనకేం చెప్పాలో తెలీలేదు.
ఓచిన్న కుర్రాడు పరుగుతోవచ్చి తనకాళ్ళకుచుట్టేసుకుని "బాబాయ్!" అన్నాడు గోముగా. తనతోపాటు తులసికూడా ఆశ్చర్యపోయింది.
"వీడెవరు?"
"అబ్బే! నాకు తెలీదు" వాడి మట్టిచేతుల గుర్తులు తెల్లటి పాంటుమీద పడకుండా- వాడిని వదిలించుకోవటానికి ప్రయత్నిస్తూ అన్నాడు తను. ఎంత ప్రయత్నించినా వాడు వదలటం లేదు. అప్పటి కప్పుడే పాంటుమీద నాలుగు జతల అరచేతి గుర్తులు ప్రింటయ్ పోయాయి
ఈలోగా ఒకావిడ చేతిలోపెద్ద సంచి తీసుకొని పరుగుతో వచ్చింది.

"అమ్మా! బాబాయ్" అన్నాడు కుర్రాడు విజృంభించిన సంతోషంతో.
"తప్పు బాబాయికాదు!" పద వాడిని రెక్కపట్టుకొని ఈడ్చుకుంటూ వెళ్ళిపోయింది,
"అలా బ్రిడ్జిదిగి మాట్లాడుకుందాం పద! ఇంకాసేపు నిలబడితే నాపాంటు అంతా అరచేతి డిజైనులతో నిండిపోయేట్లుంది!"
ఇద్దరూ వన్ వే ప్లాట్‌ఫారం మీదకు దిగి పక్కగా నిలబడ్డారు.
"నేనడిగిందానికి సమాధానం చెప్పవేం? ఎలావుంటుంది మీ ఆవిడ?"
"ఎలా అంటే?"
"అందంగా ఉంటుందా?"
"అనే అనుకుంటున్నాను."
తనతోపాటు తులసికూడా నవ్వేసింది.
"ఎక్కడ జాబ్ చేస్తున్నావ్?"
ముగ్గురు పిల్లలు నాలుగోపిల్లని వెంటాడుతూ పరుగుతోవచ్చి తులసికీ తనకీమధ్య నుంచి పరుగెట్టారు.
"రైల్వే ఆఫీసరుగా పనిచేస్తున్నాను. అదిసరే! ఇప్పుడు నీ ప్రయాణం ఎక్కడికి?"
"బొంబే టూ నర్సాపూర్! బొంబేలో ఇంటర్వ్యూ కెళ్ళి వస్తున్నాను"
"ఇంటర్వ్యూ ఏమిటి?" ఆశ్చర్యంగా అడిగాడు తను,
తనకాళ్ళ మధ్యనుంచి చిన్నపిల్ల వేగంగాదూరి పరుగెత్తబోయి తులసికి డాష్ఇచ్చి కిందపడిపోయింది.

చప్పున ఇద్దరూ కిందకువంగి ఆ పిల్లనులేవనెత్తారు.

ఈ లోపల మిగతా పిల్లలు పరుగుతో వచ్చేసరికి ఆపిల్ల తూనీగలాగా పరుగెత్తింది

"అదంతా ఓ పెద్ద సీరియల్ అంత కథలే! ప్రస్తుతం నాకాళ్ళమీద నేను నిలబడాలనిపించింది అందుకని ఉద్యోగంకోసం వెతుకుతున్నాను"

"అంటే?"

"అంటేలేదు గింటేలేదు" కవ్వింపుగా అందామె.

"కాఫీ కాఫీ!" ఓకుర్రాడు ప్లేట్లో కాఫీగ్లాసులు పట్టుకొచ్చాడు.

"వద్దు!" అన్నాడు తను.

"నెస్కాఫీసార్!"

"వద్దంటంలే!" కోపంతో అన్నాడు.

"అమ్మా కాఫీ!" తులసి వేపు తిరిగి అన్నాడు కుర్రాడు

"వెళతావా లేదా!" ఆకుర్రాడి మీద కెళుతూ అన్నాడు.

ఆకుర్రాడు నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు.

"కొంచెం వివరంగా చెప్పకూడదూ?" బ్రతిమాలుతున్నట్లు అడిగాడు.

"పెళ్ళయిన సంవత్సరానికే అతనికీ నాకు అభిప్రాయ బేధాలు వచ్చాయి. అతడు డబ్బు మనిషి ! మాఇంటి దగ్గర్నుంచి డబ్బు తెమ్మని ఏవేవో ఖరీదయిన వస్తువులు తెమ్మని సాధింపు మొదలెట్టే సరికి నాకు అసహ్యం కలిగింది- అవన్నీ తెచ్చివ్వ లేక కాదు. భార్యకంటె అవెక్కువనుకోనే వాడితో నేను సంసారం చేయటం మీనింగ్‌లెస్ అనిపించింది. వెంటనే తెగతెంపులు చేసుకొని మాఇంటి కెళ్ళిపోయాను. ఇంతకాలం నర్సాపురం కాలువ గట్టుమీద షికార్లుచేసి చేసి విసుగు పుట్టుకొచ్చింది. సిటీల్లో ఎక్కడయినా ఉద్యోగం చేస్తే ఈ లోన్లినెస్ ఉండదని కనపడ్డ ఉద్యోగానికల్లా అప్లయ్ చేస్తున్నాను. ఇది ఆరో ఇంటర్‌వ్యూ! ఈబాంబే జాబ్ ఇంచుమించుగా దొరికినట్టే అనుకో! మాఅక్కా, బావా అక్కడే వున్నారు కనుక ఉద్యోగం వస్తే చేరిపోతాను"

"అయామ్‌సారీ తులసీ" నొచ్చుకుంటూ అన్నాడు తను.

"అయ్యో పాపం! ఎందుకుటా?"


"నీ జీవితం ఇలా మలుపులు తిరిగినందుకు!"

ఆమె గట్టిగా నవ్వేసింది.

"అయామ్ హాపీ ఎబౌట్ ఇట్! అంచేత నువ్వు అనవసరంగా "సారీ అవకు!"

ఆ నవ్వు తనను అమాంతం వెనక్కు — గతంలోకి - లాక్కెళ్ళిపోతోంది. ఆనాటి కోరికలు — కళ్ళెం లేని గుర్రాల్లా - ముందుకు పరుగెత్తుకొస్తున్నయ్. నెమ్మదిగా ప్రవహించే పిరికితనపు ప్రవాహంలో ధైర్యం సుడులు తిరుగుతోంది.

హఠాత్తుగా నలుగురు పిల్లలూ ఒకరిని ఒకరు ఛేజ్‌చేస్తూ కాళ్ళమధ్యకొచ్చేశారు మళ్ళీ



కెవ్వున కేకలు—అందకుండా తప్పించుకుని పరిగెడుతున్న పిల్లాడిని ముగ్గురూ పట్టేసుకున్నారు. గట్టిగా అరుపులు.

అప్పుడే ప్లాట్‌ఫారంమీదకు స్టీమ్ ఇంజన్ ఓ ట్రైన్‌ని తీసుకొచ్చింది. అంతవరకూ డల్‌గా ఉన్న వాతావరణం ఒక్కసారిగా హడావిడిగా మారిపోయింది.

తులసి రైలు దిగుతోన్న ప్రయాణీకులను చూస్తోంది.

తను తులసి అందాల్నే గమనిస్తున్నాడు ఎంతప్రయత్నించినా దృష్టి మళ్ళటంలేదు. డార్క్‌గ్రీన్ చీర, మాచ్ అయిన జాకెట్-మెడలో ఆమె అందాన్ని ఎన్నో రెట్లు పెంచేస్తోన్న పూసలదండ-అవయవాల నిష్పత్తి-సినీతారలేమూలకి?

తనెంత ఇడియట్? ఈ అందాల్ని-వదులుకున్నాడు?

"తులసీ! పద-మాఇంటి కెళదాం!" ఆమె చేతిలోని సూట్‌కేస్ అందుకోబోయాడు. సూట్‌కేస్ హాండిల్‌మీదున ఆమె చేయి తన చేతిలో ఇరుక్కుంది. వెంటనే ఆమె చేయి వదిలేశాడు.

ఆమె ఓ అడుగు వెనక్కు వేసి చిలిపిగా నవ్వింది.

"మీ మిసెస్‌ని పరిచయం చేస్తావా?"

"ఆమె పుట్టింటికి వెళ్ళింది! మరోసారి పరిచయం చేస్తాను-"

ఆమె ముఖ కవళికల్లో కుతూహలం కనబడుతోంది.

"కాన్పుకా?"


"అవును!" ఎంత ప్రయత్నించినా సిగ్గు కనబడుతూనే ఉంది తన గొంతులో.

"అయితే నేననుకున్నంత అమాయకుడివి కాదన్నమాట!"

నసాళాని కంటింది ఎత్తిపొడుపు-ఆ మాటకు అర్థం ఏమిటి? అదేనా?
నవ్వలేక నవ్వాడు.
"పద వెళదాం! ఇల్లు దగ్గరే!"
"రైలు వెళ్ళిపోదూ?"
"నర్సాపూర్‌కి మేము చాలా రైళ్ళు నడుపుతున్నాంలే! అదీగాక బస్‌లుకూడా చాలా ఉన్నాయ్-"
ఆమె కొద్ది క్షణాలు ఆలోచించింది.
"కాఫీ! సాబ్! కాఫీ!" కాఫీ కుర్రాడు మళ్ళీ వచ్చాడు.
"వద్దు!"
"నెస్కాఫీ సార్!"
"వద్దని చెప్పటంలే?"
కుర్రాడు వెళ్ళిపోయాడు.
"ఇక్కడ మాట్లాడుకుంటున్నాముగా! ఇంకా ఇంటి కెందుకు?"
తనకేం జవాబు చెప్పాలో తెలీలేదు.
తను అదివరకటి మహీధర్ కాదని ఆమెకు తెలియాలి! పిరికితనంవల్ల ఆనాడు అంత అద్భుతమయిన అవకాశం వదులుకున్నాడనీ-ఇప్పుడు ధైర్యవంతుడయాడనీ, కనుక ఆ పొరబాటు ఇప్పుడు చేయబోడనీ ఆమెకు చెప్పాలి.
"నీతో ఇంకా చాలా మాట్లాడాలి-"
"ఓహో! ఇప్పుడు మాట్లాడడం నేర్చుకున్నావన్నమాట! "హేళనగా అంది.
"అంతేకాదు! ఇప్పుడు చాలా ధైర్యవంతుడినికూడా!"
ఆమె, తమమాటలు, ఎవరయినా వింటున్నారేమోనని చప్పున అటూఇటూ చూసింది. పక్కనే చేతిలోసంచీ, చంకలో గొడుగుతో నిలబడ్డ ముసలాయన తమ మాటలేమీ పట్టించుకున్నట్లు లేదు.
న్యూస్ పేపర్లో తలదూర్చి-లీనమయిపోయాడు.
"నువ్వు ధైర్యవంతుడి వయావంటే మాత్రం నేను నమ్మను-" నవ్వుతూ అంది.
ఆ నవ్వులో ఛాలెంజ్ కనబడుతోంది. తనకు పౌరుషం పొంగుకొచ్చింది.
"నువ్వు నమ్మవనే ఇంటికెళదామంటున్నాను-"
ఆ జవాబుతో ఆమె సిగ్గుపడిపోయింది. ఆమె కళ్ళల్లో, నవ్వులో, కదలికలో సిగ్గు పడడం స్పష్టంగా తెలిసిపోతోంది.
"వెళదామా మరి..." సౌమ్యంగా అడిగాడు తను.
ఆమె డిసైడ్ చేసుకోలేకపోతోంది! చూపులో తటపటాయింపు.
"ప్లీజ్-పద!" మళ్ళీ సూట్‌కేస్ హాండిల్ మీద ఆమె చేతిని పట్టుకుని గట్టిగా నొక్కాడు తను.
ఆమె నెమ్మదిగా చేతి సూట్‌కేస్‌ను వదిలి, చేతిని వెనక్కు లాగేసుకుంది.

తనకు ప్రపంచాన్నంతా జయించినంత సంతోషం!
ఈ అందాల దేవత మరికాసేపట్లో తన సొంతం కాబోతోంది. ఒకసారి చేజార్చిన అదృష్టం మళ్ళీ తనను వెతుక్కుంటూ వచ్చింది.
"కాఫీ! సార్ కాఫీ!"
"వద్దు!"
"అమ్మా! కాఫీ! నెస్కాఫీ!"
"పద తులసీ-" తను సూట్ కేస్‌తో గేటువేపుకి నడిచాడు. తన పక్కనే మౌనంగా నడవసాగిందామె.
స్టేషన్ బయటకొచ్చి కారు డిక్కీలో పెట్టాడా సూట్ కేస్.
"కారు మెయింటెన్ చేస్తున్నావన్నమాట!" ఆశ్చర్యంగా అడిగిందామె.
"నేను కొన్నది కాదులే! మా మిసెస్‌కి వాళ్ళ డాడీ ప్రెజెంటేషన్‌గా ఇచ్చారు."
తన పక్కనే ఫ్రంట్ సీట్లో కూర్చుందామె.
కారు స్టార్టు చేసి గవర్నర్ పేటలోని ఎ. సి. రెస్టారెంట్ దగ్గర ఆపాడు.
"క్లైయిమేట్ ఇలావుందేమిటి?" మూసుకొస్తూన్న మబ్బుల్ని చూస్తూ అడిగింది తులసి.
"సముద్రంలో డిప్రెషన్! పద! కాఫీ తీసుకుందాం!"

కాఫీ ఫలహారాలయేలోపు ఆమె చాలా విషయాలు చెప్పింది. అడిగింది.
ఇంటికి చేరుకున్నాక చీఫ్ కంట్రోలర్‌కి ఫోన్ చేశాడు మహీధర్.
"నేను ఇంటి దగ్గరే ఉన్నాను! మధ్యాహ్నం ఆఫీస్‌కి రావటంలేదు. ఏమయినా ముఖ్యమయిన పనుంటే ఇంటికి రింగ్ చేయండి!"
ఫోన్ డిస్కనెక్ట్ చేశాడు.
"మీ ఉద్యోగం చాలా బావుంది! హాయిగా ఇంటి దగ్గరుండికూడా చేయవచ్చు!" నవ్వుతూ అంది తులసి.
"చూడ్డాని కలాగే కనబడుతుందిలే!"
"మీ మిసెస్ ఫోటో ఉంటే చూపించకూడదూ?"
మహీధర్ అల్మారాలోనుంచి ఆల్బమ్ తీసుకొచ్చి ఆమెకందించాడు.
"ఇల్లు చాలా అందంగా అలంకరించారు మీ మిసెస్!" గదంతా కలియజూస్తూ అందామె.
హఠాత్తుగా పెద్ద గాలి కెరటం లోపలికొచ్చి కర్టెన్లనూ, గోడకున్న కాలెండర్లనూ వణికించి వేసింది. మబ్బులు మరింత నల్లగా మూసుకుపోయినయ్.
మహీధర్ కిటికీ తలుపులన్నీ మూసి గడలు వేసేశాడు.
"అబ్బ! ఎంత చీకటిగా అయిపోయిందో-రాత్రి అయిపోయినట్లుంది-"
మహీధర్ లైట్‌స్విచ్ వేశాడు.
"అందగత్తే!" ఆల్బబమ్‌లోని మారేజ్ ఫోటోస్ చూస్తూ అందామె.
మహీధర్ డ్రస్ మార్చుకుని లుంగీ కట్టుకొచ్చాడు.
"నేనింక వెళ్ళిపోతాను–" అంది తులసి. ఉండుండి విసురుగా వీస్తోన్న గాలిని గమనించి.
"ఎక్కడికి?" తెలీనట్లు అడిగాడు తను.
"ఎక్కడికేమిటి? మా ఊరికే!"
"ఈ రాత్రికి నువ్విక్కడే ఉంటున్నావ్..."
"ఇంతా నయం–"
సరిగ్గా అప్పుడే ఫోన్ మోగింది.
చీఫ్ కంట్రోలర్ శామ్యూల్ నుంచి అది!
సైక్లోన్ న్యూస్ వింటూనే హడావిడిగా కంట్రోల్ ఆఫీస్‌కి బయల్దేరక తప్పలేదు.
"అర్జంటుగా ఆఫీస్ కెళ్ళాల్సి వచ్చింది. నువ్విక్కడే ఉండు! ఓ గంటలో వచ్చేస్తాను" అన్నాడు ఆ అవకాశం అదనుగా తీసుకుని.
"మరి నేను ఇంకెప్పుడు బయల్దేరటం?"
ఈ రాత్రికి బయల్దేరటం మంచిదికాదు. సైక్లోన్ వచ్చే సూచనలున్నాయి –రైలు ఎక్కడయినా ఇరుక్కుపోయిందంటే–అంతే ఇక!"
"కానీ ఇక్కడున్నా, రైల్లో ఉన్నా ఒకటేగా?" నవ్వుతూ అందామె.



మొఖం మీద చాచి కొట్టినట్లనిపించింది పౌరుషం చివుక్కున దూసుకొచ్చింది. ఎంత అవమానం? ఆమె ఇంకా నవ్వుతూనే ఉంది, తన ఇబ్బందిచూచి. ఎంత అందంగా నవ్వగలదు తులసి? ఆమె నవ్వే ఆమె సమ్మోహనాస్త్రం! మనసూ,శరీరం-స్వాధీనం తప్పినయ్. ఛటుక్కున ఆమెను కౌగిట్లోకి లాక్కున్నాడు.

"తులసీ..."

"వదులు!"

"ఆ రోజు రాత్రి నేను పోగొట్టుకున్న అనుభూతిలో కొంతయినా ఇప్పుడు మిగుల్చుకోనీ...." తులసి తన చేతుల్లోంచి తప్పించుకుని గోడ అద్దం కిటికీ దగ్గర కెళ్ళి కర్టెన్ తొలగించి బయటకు చూస్తూ నిలబడింది.

వెనుకే వెళ్ళి ఆమెను పొదివి పట్టుకున్నాడు మహీధర్.

"తులసీ! ఇంక జీవితంలో ఇంత అద్భుతమయిన అవకాశం దొరుకుతుందో లేదో-ప్లీజ్! కాదనకు–"

ఆమె వెనక్కు తిరిగి తనను చూచి నవ్వింది.

ఆ నవ్వులో తను కోరుకున్న సమాధానాలున్నయ్. తను చదవగలిగినంత అర్థం ఉంది తను జీవితాంతం తలచుకుని సంతృప్తిగా గడపగలిగే అనుభూతి ఉంది.

"ముందా ఆఫీస్ గొడవేమిటో చూసుకునిరా!"

"మరేం లేదు! వాళ్ళకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చేసి గంట లోపలే వచ్చేస్తాను-"

"ఊఁ!"

"అదిగో! టీపాయ్ మీద మాగజైన్స్ ఉన్నాయ్. ఆ షెల్ఫ్‌లో నవలలు ఉన్నాయి చదవటం బోర్ అనుకుంటే హాయిగా రెస్టు తీసుకో—"

ఆమె చిలిపిగా వెక్కిరించింది. అంచెలంచెలుగా మారిపోతున్న ఆమె హావభావాలు ఎంతో రెచ్చగొడుతున్నాయ్ తనని.

తను ఆఫీస్ కొచ్చేశాడు.

తీరా వచ్చాక రెండు గంటల సమయం గడిచిపోయిందన్న విషయం—గడిచే వరకూ తెలీనే తెలీదు. డివిజన్లో అనేక చోట్ల కమ్యూనికేషన్లు దెబ్బతినడంతో కదలడానికి వీల్లేని పరిస్థితి ఏర్పడింది.

తీరా పరిస్థితి అంతా ఆకళింపు చేసుకుని, ఛీఫ్ కంట్రోలర్‌కి అనుసరించాల్సిన సూచనలు ఇచ్చి, అవసరముంటే ఇంటికి ఫోన్ చేయమని చెప్పి బయల్దేరే సమయానికి డి.ఆర్.ఎమ్. రావ్ ఆఫీస్ కొచ్చేశాడు. ఆయనను చూడగానే గుండెల్లో రాయిపడింది.

తులసిని చేరుకోవాలని ఎంత ఆత్రుతతో ఉన్నాడో అంత ఆలస్యం జరుగుతోంది. రావ్‌తో కనీసం మరో గంటసేపయినా గడపందే ఆఫీస్ వదలటం సాధ్యం కాక పోవచ్చు! మహీధర్ టైమ్ చూచుకున్నాడు—పదవుతోంది. తులసితో గంటలో ఇంటి కొస్తానని చెప్పాడు.

పాపం తనకోసం ఎదురుచూస్తుందేమో!

టేబుల్ మీదున్న ఫోన్ తీసుకుని ఇంటికి రింగ్ చేశాడు.

"హలో" అంది తులసి.

"తులసీ! నేనే మాట్లాడుతున్నాను-"

"ఇంకా గంటవలేదు కాబోలు-" నిష్ఠూరంగా అందామె.

"ఇక్కడ పొజిషన్ కొంచెం కాంప్లికేటెడ్‌గా ఉంది తులసీ! సైక్లోన్ చాలా సివియర్‌గా ఉండేటట్లుంది. మా 'బాస్' కూడా వచ్చారు-"

"చాలా సంతోషం!"

"అన్నట్లు కరెంటు ఉందా?"

"ఎప్పుడో పోయింది. కాండిల్స్ వెలిగించాన్లే-"

"రక్షించావ్! చీకట్లో కూర్చున్నావేమోనని భయం వేసింది."

"నాకు చీకటంటే భయంలేదులే!"

"తులసీ! అయామ్ సారీ! నిన్నలా వంటరిగా వదిలినందుకు ఎంతో ఫీలవుతున్నాను ఇంకొక్క గంటలో తప్పక వచ్చేస్తాను-"

ఆమె నవ్వు వినిపించింది.

అదే నవ్వు ! తను పౌరుషంతో పిచ్చెక్కిపోయేంత కవ్వింపు నవ్వు!

"నన్ను నమ్మాలి! అలా నవ్వకు!"

"నవ్వొతోంది అందుక్కాదులే!"

"మరి?"

"నీ కథా, మాటలు, స్క్రీన్ ప్లే - చాలా బావున్నాయ్ ఇప్పుడు!" మళ్ళీ నవ్వు!

తనూ నవ్వేయక తప్పలేదు.

"ఓ. కే! ఉంటాను మరి!"

"ఊఁ!"

"సిగరెట్ ఆఖరి దమ్ము పీల్చేసరికి ప్యూన్ వచ్చాడు.

"సార్! డి. ఆర్. ఎమ్.గారు తమరిని పిలుస్తున్నారు."

సిగరెట్ యాష్ట్రేలో పడేసి గ్లాస్ ఛాంబర్‌లోకి నడిచాడు.

"మనం ముందుగానే అన్నీ సరిగ్గా ప్లాన్ చేసుకోకపోతే చాలా కాంప్లికేషన్స్ వచ్చేట్లున్నయ్" అన్నాడు రావ్.

ఇద్దరూ మాట్లాడుతుండగానే డెప్యూటీ కంట్రోలర్ గణేష్ వచ్చాడు హడావుడిగా


"సార్! * కంట్రోల్ ఫోన్స్ అన్నీ అవుటాఫ్ ఆర్డర్!
రావ్ ఏమీ మాట్లాడలేదు.
ఇలాంటి పరిస్థితి వస్తుందని తెలుసుగానీ ఇంత సడెన్‌గా వస్తుందనుకోలేదు.
ఇప్పుడిక ఎక్కడ ఏ ట్రైన్ ఉన్నదీ, ఏ స్టేషన్లో పరిస్థితి ఎలా ఉన్నదీ తెలుసుకునే మార్గం లేదు.
మహీధర్ ముఖం పాలిపోయింది.
ఈ వార్త గణేష్ ఇప్పుడే చెప్పాలా? ఇంకా సేపుంటే ఇద్దరూ ఇళ్ళకు వెళ్ళిపోయే వాళ్ళు! ఆ తరువాత ఏం జరిగినా ఫరవాలేదు.
రాత్రంతా తులసితో స్వర్గం అనుభవించేవాడు.

○ ○ ○ ○ ○

ఖాదర్‌కి ఆ గాలివానలో డ్రైవ్ చేయటం ప్రాణంమీద కొస్తోంది. కారు ముందు రోడ్డు ఏమాత్రం కనబడడంలేదు. కుండపోతగా వర్షం! దానిని మించి గాలి. ఆ గాలి తీవ్రతకు కారు ఊగి పోతోంది. ఆ గాఢమయిన అంధకారంలో తను ఎక్కడ ఉన్నదీ కూడా తెలీటం లేదు. ప్రతి పదిగజాలుకీ కారు ఆపి అయిదు నిమిషాలపాటు చుట్టూ జాగ్రత్తగా పరిశీలించాల్సి వస్తోంది. స్టేషన్‌నుంచి గవర్నర్‌పేట బ్రిడ్జి దగ్గరకు చేరుకోడానికి నలభై నిమిషాలు పట్టింది. గవర్నర్‌పేటనుంచి స్టేషన్‌కొచ్చే బ్రిడ్జిమీద, మధ్యలో ఆగిపోయి కనిపించింది రావ్ కారు. దాని కెదురుగ్గా మెటడార్ వాన్!
రెండూ డాష్ ఇచ్చుకున్నాయిగాని నెమ్మదిగా నడుపుతూండడంవల్ల నష్టమేమంత జరగలేదు.
తన కారుని రావ్ కార్ పక్కకు తీసుకెళ్ళి ఆపాడు ఖాదర్. వెంటనే డోర్ తెరచుకుని దిగాడు విలియమ్స్.
"పాప ఎలా వుంది!" కిటికీ అద్దం దించి అడిగాడు ఖాదర్.
"ముందా డోర్ తెరువు" త్వరగా ఇంటికి తీసుకెళ్ళాలి! స్పృహ తప్పుతుందేమోనని అనుమానంగా ఉంది" ఖంగారుగా అన్నాడు విలియమ్స్.
ఖాదర్ డోర్ తెరచాడు.
విలియమ్స్ ఫ్రంట్‌సీట్లో పడుకున్న పాపనుచేతులమీదకు ఎత్తుకుని లోపలకుచేర్చాడు.

---

*కంట్రోల్ ఫోన్స్ ఒక ప్రత్యేక సదుపాయంగల ఫోన్లు. సెక్షన్‌లోని అన్ని రైల్వేస్టేషన్లకూ ఈ ఫోన్ కనెక్షన్ ఉంటుంది. ఆయా స్టేషన్ మాష్టర్లందరూ ఆ ఫోన్‌లో కంట్రోలర్‌తో మాట్లాడి, కంట్రోలర్ సూచనల ననుసరించి రైళ్ళ రాకపోకల్ని క్రమబద్ధం చేస్తుంటారు. అందరూ ఒకేసారి కంట్రోల్ ఫోన్లో మాట్లాడవచ్చు. ఒకరు మాట్లాడుతున్నది మరొకరు వినవచ్చు. కంట్రోలర్ ప్రమేయం లేకుండా ఏ రెండు స్టేషన్లయినా డైరెక్ట్‌గా మాట్లాడుకోవచ్చు.



అతను కూడా కూర్చున్నాక కారు స్టార్ట్ చేశాడు ఖాదర్.

"యాక్సిడెంట్ జరిగేసరికి-షాక్ తిన్నట్లయింది పాపకి! డాడీ డాడీ అంటూ ఒకటే ఏడుపు! ఎక్కిళ్ళు! ఇంక లాభం లేదని రిస్కు తీసుకుని హోటల్‌కి వెళ్ళి ఫోన్ చేశాను." ఖాదర్ పాప వంక చూశాడు.

పాప కళ్ళు మూతలు పడుతున్నాయ్. కాళ్ళూ చేతులూ వేలాడిపోతున్నయ్. అస్పష్టంగా "డాడీ" అంటూ గొణుగుతోంది.

ఖాదర్ కళ్ళముందు సంవత్సరం క్రితం చనిపోయిన తన పాప గుర్తు కొచ్చింది.

కడుపులో నొప్పితో విలవిలలాడి పోతోంటే, గత్యంతరం లేక తన క్వార్టర్స్‌కి సమీపంగా ఉన్న రైల్వే హాస్పిటల్‌కి తీసుకెళ్ళాడు. సాధారణంగా రైల్వే ఉద్యోగులు గత్యంతరం లేకపోతేనే రైల్వే హాస్పిటల్లో ట్రీట్‌మెంట్ కెళ్తుంటారు. అది అసమర్థులయిన డాక్టర్లకు అనాధ శరణాలయం లాంటిది. నూటికీ, కోటికీ ఒక్క డ్డాక్టరు-నిజమయిన డాక్టరు కనబడుతూంటాడు.

అప్పటికప్పుడే "ఎక్స్‌రే"లు తీయమని, ఆపరేషన్ చేయాలని నిర్ణయించటం జరిగిపోయింది.

తను ఆపరేషన్ థియేటర్ బయటే కూర్చున్నాడు భయంగా, దిగులుగా-

ఆపరేషన్ అయింది. పాపను తీసుకెళ్ళి బెడ్‌మీద పడుకోబెట్టారు. పాప స్పృహలోకొస్తుందేమోనని తను కళ్ళార్పకుండా చూస్తున్నాడు.

గంట, రెండుగంటలూ గడచిపోయింది.

పాపకు కప్పిన తెల్లటి దుప్పటిమీద ఎర్రటి చుక్క చిన్నదిగా కనిపించింది ముందు.
మరి కొద్దిసేపట్లో పెద్ద రక్తపు మరక!
అదిరిపడి దుప్పటి తీసి చూశాడు. ఆపరేషన్ జరిగినచోటనుంచీ రక్తం స్రవిస్తోంది.
ఒక్క పరుగుతో డ్యూటీలోఉన్న లేడీ డాక్టర్ దగ్గరకు పరుగెత్తాడు. ఆమె విసుక్కుంది.
"ఆపరేషన్ అయింది ఇప్పుడేకదా! కొంచెం బ్లడ్ మరకలయినాయే మోలే! వెళ్ళిళ్ళు"
తను మళ్ళీ పాప దగ్గరకొచ్చాడు. నాన్నా...నాన్నా..." బలహీనంగా వినబడుతోంది పాప గొంతు.
ఇప్పుడు రక్తం పాపకింద ఉన్న దుప్పటిమీద పరచుకుంటోంది.
గంట గడచిపోయింది. పాప కాళ్ళూ చేతులూ చూశాడు. చల్లబడిపోతున్నయ్!
"డాక్టర్‌గారూ!" మళ్ళీ వెళ్ళాడు ఆమె దగ్గరకు. డాక్టర్ లేదు.
నర్స్ దగ్గరకు పరుగెత్తాడు.
"సిస్టర్-డాక్టరేడీ?"
"ఫోన్‌లో మాట్లాడానికి డిస్పెన్సరీ కెళ్ళింది.
డిస్పెన్సరీకి పరుగెత్తాడతను. ఫోన్‌లో ఆమె కూతురుతో మాట్లాడుతోంది.
"డాడీ ఇంటికొచ్చారా? మీరందరూ భోజనం చేశారా! ఫ్రిజ్‌లో ఐస్‌క్రీమ్ ఉంది. తీసుకోండి! డాడీ రాగానే నాకు కారు పంపించమని చెప్పండి!"
"డాక్టర్‌గారూ! పాప పరిస్థితి బాగుండలేదండీ-"
ఆమె చివాలున వెనక్కు తిరిగింది.
"నా డ్యూటీ అయిపోయింది! వెళ్ళిక్కడినుంచీ!"
"ఒక్కసారి మా పాపను చూడండమ్మా!"
"ఇక్కడనుంచి వెళావా లేదా?"
తను చేసేది లేక మళ్ళీ వార్డుకి పరుగెత్తాడు.
రక్తం ఇప్పుడు పొట్టమీదనుంచీ కిందకు కారటం స్పష్టంగా కనబడుతోంది.
"సిస్టర్-త్వరగా రండి! పాపకు రక్తం కారుతోంది"
నర్స్ వచ్చి చూసి ఖంగారు పడింది,
వెంటనే వెళ్ళి డాక్టర్‌కి ఫోన్ చేసింది.
పావుగంట తర్వాత డాక్టర్ వచ్చింది. పాపను పరీక్షించి వెంటనే వెళ్ళి ఎవరికో ఫోన్ చేసింది. అరగంటయి ఆపరేషన్ చేసిన డాక్టరు, హడావుడిగా వచ్చాడు.
అతను కూడా పాపను పరీక్షించి డి.ఎం.ఓ.కి ఫోన్ చేశాడు.
మరి కాసేపట్లో పాపను మళ్ళీ థియేటర్‌లోకి తీసుకెళ్ళారు.
"డాక్టర్‌గారూ! ఏం జరిగింది?" లేడీ డాక్టర్ నడిగాడతను.

క్రీస్తు మనకోసం మరణించాడు

పదహారో శతాబ్దంలో నేరం చేసినందుకు గాను ఒక సైనికునికి క్రావర్‌వెల్ అనే అతను మరణ శిక్ష విధించాడు. సంధ్యా సమయంలో గంట మ్రోగగానే ఆ సైనికుని తుపాకితో కాల్చి చంపాలని ఆజ్ఞాపించాడు. అయితే ఆరాత్రి ప్రాణాంతకమైన ఆగంట మ్రోగనేలేదు. ఆసైనికుని పెళ్ళాడబోతున్న బాలిక ఆగంట వ్రేలాడదీసిన గోపురం పైకెక్కి ఆ గంట మ్రోగకుండా గట్టిగా తన చేతులతో పట్టుకొంది. క్రావర్‌వెల్ అ అమ్మాయి చేసిన పనినిగూర్చి విచారణ చేయటానికి పిలువ నంపగా ఆమె వెక్కి-వెక్కి- ఏడుస్తూ నలిగి పోయి రక్తం కారుతున్న తన చేతులను అతనికి చూపింది. క్రావర్‌వెల్ కరిగి పోయాడు. "నీవింతగా త్యాగం చేసావు కాబట్టి నీ ప్రియునికి విధించిన శిక్షను రద్దు చేస్తున్నానని" ఆమెతో, చెప్పాడు.

మనలో ప్రతి ఒక్కరం దేవునికి విరుద్ధంగా తిరుగుబాటు చేసి మరణశిక్షకు లోనైన వారమే. అయితే మరణశిక్ష విధింపబడిన తన ప్రియునికోసం ఆ అమ్మాయి తాను కలుగచేసుకొని తన చేతులను నలుగగొట్టుకుని తనకు కాబోయే భర్తను రక్షించినట్లు యేసుక్రీస్తు మనకోసం మధ్య వర్తిత్వం వహించి మనల్ని రక్షించాడు. మనం జీవించే నిమిత్తం యేసుక్రీస్తు మనకోసం మృతిచెంది యున్నారని మీరు విశ్వశిస్తున్నారా!

ఉచితం !!	ఉ చి తం !!!
మీరు యేసుక్రీస్తును గూర్చి, ఆయన బోధలనుగూర్చి మరింత తెలుసుకోదలచుకుంటే, మీకెంతో ఉపకరించే విషయాలతో కూడిన అందమైన పుస్తకం కోసం ఈరోజే మాకు వ్రాయండి. ఉచితంగా పుస్తకం పంపుతాము.	డా॥ ఎస్. జాన్ డేవిడ్ పోస్టుబాక్సు నెం. 14, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా. far corner

Gospel message

"ఆపరేషన్ సరిగ్గా జరిగిందో లేదో చూస్తున్నారు! నువ్వెళ్ళి బయట కూర్చో! ఊరికే వచ్చి డిస్టర్బ్ చేయవద్దు!"

మరి కాసేపట్లో ఇంకొకిద్దరు డాక్టర్లు వచ్చారు.

ఏం జరిగిందో ఎవరూ చెప్పటం లేదు.

చివరకు పాపను తీసుకొచ్చి బెడ్ మీద పడుకోబెట్టారు.

"పాపకేమయింది సార్?" ఆపరేషన్ చేసిన డాక్టర్ దగ్గర వెళ్ళి అడిగాడతను.

"పాపకు అలా రక్తం వూజ్ అవుతోంటే అప్పుడే ఎందుకు చెప్పలేదు?"

"లేడీ డాక్టర్ గారికి చెప్పానండీ! ఆమె వినిపించుకోలేదు."

అతను వెళ్ళిపోయాడు. వెనకే అందరూ వెళ్ళిపోయారు.

చాలా సేపటికిగానీ తనకు తెలీలేదు-వాళ్ళు తెచ్చి బెడ్ మీద పడుకోబెట్టింది పాపను కాదు! ప్రాణం లేని పాప శరీరాన్ని!

ఖాదర్ కళ్ళ వెంబడి నీళ్ళు తిరిగినయ్.

పాపకు పొరబాటున ఓ రక్తనాళం కట్ చేసి అలాగే కుట్లు వేసేసినట్లు మరో డాక్టరు తనకు చెప్పాడు. తను కోపంగా డాక్టర్లందరిమీదా విరుచుకు పడ్డాడు.

కనీసం ఆ లేడీ డాక్టర్ తను చెప్పిన వెంటనే పాపను చూసినట్లయితే-మళ్ళీ ఆపరేషన్ వెంటనే చేసినట్లయితే పాప బ్రతికేదేమో!

అందుకే ఆమెమీద చర్య తీసుకోవలసిందిగా డివిజనల్ రైల్వే మేనేజర్ రావ్‌కి కంప్లెయింట్ ఇచ్చాడు. కానీ రావ్ ఎలాంటి చర్యా తీసుకోలేదు. ఎందుకంటే ఆ లేడీ డాక్టర్ భర్త కూడా రైల్వే హాస్పిటల్లోనే ఒక డి.యం.ఓ. అతనే రావ్ కుటుంబానికి కావలసిన వైద్య సహాయం అందజేస్తూంటాడు. మరింక చర్య ప్రసక్తే ముంది?

చేత్తో కన్నీళ్లు తుడుచుకుంటూండగా గుండెలు బ్రద్దలయేంత శబ్దంతో లారీ హారన్ వినిపించింది.

అదిరిపోయి బ్రేక్ వేశాడు ఖాదర్. ముందు ఏముందో అద్దంలో ఏమాత్రం కనిపించటం లేదు ఏకధారగా వర్షం!

కారు అప్పటికే ఏదో గోతిలోకి దిగుతున్నట్లుగా ముందుకు వరిగింది.

లారీ హారన్ చెవులు పగిలేటట్లు వినబడుతూనే ఉంది.

డోర్ తెరచి బయటకు తలబెట్టి చూశాడు.

కారు లైట్ల వెలుగులో ఎదురుగా కనబడుతున్న దృశ్యం చూసేసరికి ఒళ్ళు జలదరించిందతనికి.

కారు కాలువ గట్టు అంచుమీద కొచ్చేసింది. ఇంకొంచెం ఉంటే కాలువలోకి పడిపోయేది.

ఎదురుగా ఉన్న లారీ డ్రైవర్ డోర్ తెరచి ఏదో అరుస్తున్నాడు గానీ ఆ వర్షానికి ఆ గాలికీ ఏమీ వినిపించటంలేదు.

అంత గాలిలోనూ, వర్షంలోనూ ఖాదర్‌కి చెమటలు పట్టేసినయ్. స్టీరింగ్ మీద చేతులు వణుకుతున్నయ్.

"ఏం జరిగింది?" అడిగాడు విలియమ్స్ వెనుకనుంచీ.

"ఏమీలేదు" అబద్ధం చెప్పాడు ఖాదర్.

కారు నెమ్మదిగా వెనుకకు నడిపి రోడ్ మీదకు మళ్ళించాడు. రోడ్ అంతా నీళ్ళ మయమే అవటంవల్ల ఎక్కడ రోడ్డు ఉన్నదీ,ఎక్కడ లేనిదీ ఏమాత్రం తెలీటంలేదు. ఆ తరువాత ఉండండి డోర్ తెరచి దారి చూచుకుంటూ నెమ్మదిగా నడపసాగా డతను.

రావ్ ఇల్లు చేరుకునేసరికి రెండుగంటలు పట్టింది,

○ ○ ○ ○ ○

"టేబుల్ మీదున్న ఆటో ఫోన్ మోగింది.

మహీధర్ ఫోన్ అందుకున్నాడు.

"హలో!" అంది అవతలి స్త్రీ గొంతు" రావ్‌గారున్నారా?"

"మీ కోసమే సార్!" అంటూ ఫోన్ రావ్ కందించాడతను" మీ ఇంటి దగ్గర్నుంచి అనుకుంటాను"

"యస్ చంద్రా?"

"గుడ్ న్యూస్!"

"ఏమిటి?"

"సుస్మిత సేఫ్‌గా ఇల్లు చేరింది!"

యువర్ ఎటన్షన్ ప్లీజ్ !

రైల్వే జంక్షన్ సీరియల్ తాలూకు పోటీలో చాలా మంది పాఠకులు పాల్గొంటున్నందుకు మా కెంతో ఆనందకరంగా ఉంది. అయితే మీరు మా ఆనందం పంచుకునేందుకుగాను ఇక నుంచీ మీ ఉత్తరంతోపాటు మీ ఫోటోకూడా ప్రచురించాలని నిశ్చయించాము. కనుక మీరు రచయిత (త్రి) పేరు సూచిస్తూ రాసే ఉత్తరంతోపాటు మీపాస్ పోర్ట్ సైజు ఫొటో కూడా పంపండి !

మరి కొంత భాగం నవల చదివి ఈ సీరియల్ రచయిత (త్రి) ని గురించేందుకు వీలుగా పోటీవ్యవధిని మరో రెండునెలలు పెంచుతున్నాము. గమనించండి!

—ఎడిటర్

రావ్‌లో అంతవరకూ పేరుకుంటోన్న దిగులు తొలగి పోయింది. మనసంతా ఖాదర్ మీద అభిమానంతో నిండిపోయింది. అతనికి జరిగిన అన్యాయం తనకు తెలుసు. ఆ లేడీ డాక్టర్ గురించి ఖాదర్ ఇచ్చిన కంప్లెయింట్ చూశాడు. కానీ తను ఆ విష యంలో చేయగలిగింది చాలా తక్కువ. ఎందుకంటే రైల్వేలో మెడికల్ డిపార్ట్ మెంట్‌ను ప్రశ్నించే ధైర్యం ఎవరికీ లేదు. ఆ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నంత అవినీతి మరే డిపార్ట్‌మెంట్‌లోనూ లేదు. అయినా దానికి పూర్తి రక్షణ ఉంది. కారణం ఉన్నతాధికారులందరికీ ఆ డిపార్ట్‌మెంట్‌కి చెందిన స్పెషలిస్టులతోనూ, ప్రముఖు లయిన డాక్టర్లతోనూ ఉన్న అవసరాలు! ఖాదర్ కంప్లెయింట్ చేసిన ఆ లేడీ డాక్టర్ భర్త కూడా రైల్వే హాస్పిటల్లోనే మరో డాక్టరు. అతను చాలా పలుకుబడి ఉన్న డాక్టరవటంచేత పేచీ పడటం తెలివైన పనిగా తన కనిపించలేదు. అదీగాక తను వైద్యవృత్తి గురించి ఎలా ప్రశ్నించగలడు? వాళ్ళు ఏదయినా సమాధానం చెప్పినా అందులోని మంచి చెడ్డలు తనకేం తెలుసని?''

"సారీ ఖాదర్! అయామ్ హెల్ప్‌లెస్! నన్ను క్షమించు! ఇలాంటి డాక్టర్లకు పెట్టింది పేరు మన రైల్వే హాస్పిటల్స్. వీళ్ళ చేతుల్లో నిశ్శబ్దంగా బలయిపోవటం తప్ప చేయగలిగిందేమీలేదు"

బాధగా అనుకున్నాడు రావ్.

"ఎలావుంది సుస్మిత?"

"ఏం ఫరవాలేదులే" స్లయిట్‌గా టెంపరేచర్ వచ్చింది! అంతే, ఇప్పుడే వేడిపాలు ఇచ్చి మంచం మీద పడుకోబెట్టి వచ్చాను!"

"పూర్‌గాళ్! భయపడి పోయినట్లుంది.''

"అవును!"

"నువ్వింకా నిద్రపోలేదా చంద్రా!"

"ఊహు!"

"ఎందుకని?"

"నిద్రపట్టటంలేదు!"

"నేను చెప్పిన విషయం గురించి ఆలోచిస్తున్నావా చంద్రా!"

"నేనేం ఆలోచించటంలేదు!"

"నో చంద్రా! తప్పక ఆలోచించాలి! ఈ ఒక్కరాత్రే అందుకు గడువు!"

"..............."

"చంద్రా!"

"ఊ!''




నవత ఆర్ట్స్
పల్లె కథ — ఓ పిల్ల కథ
పల్లె పట్నాల పసిడి కథ
ఎస్.కృష్ణంరాజు
కె.యస్.రామిరెడ్డి
పుహాళేంది
ఆర్.కె.రాజు | గౌతంరాజు
లక్ష్మీ ఫిలింస్
LAKSHMIPUB

"నేను వీలయినంత త్వరగా వచ్చేస్తాను. వచ్చేలోగా నా ప్రపోజల్ ఓ.కే చేయాలి! సరేనా?"
"నీకు నిజంగా మతిపోయింది!"
"నిన్ను చూశాక!"
ఆమె నవ్వేసింది.
"ఫోన్ డిస్కనెక్ట్ చేస్తున్నాను..."
"మన విషయం గురించి ఆలోచించేందుకు డిస్కనెక్ట్ చేసేట్లయితే ఓ.కే!"
ఫోన్ డిస్కనెక్ట్ అయింది.
రావ్ రిసీవర్ పెట్టేస్తూ మహీధర్ వేపు చూసి నాలిక్కరుచుకున్నాడు.
కొంపదీసి తమ మాటలు వినలేదుగదా?
మహీధర్ వేపు పరీక్షగా చూశాడతను.
కానీ అతనుతనమాటలు పట్టించుకున్నట్టుకనబడలేదు. ఆటోఫోన్లోమాట్లాడుతున్నాడు.
"హలో! విశ్వనాథం! ఖాజీపేట డైరెక్షన్నుంచి వచ్చే ట్రెయిన్స్ వేటికీ లైన్క్లియర్ ఇవ్వకు! వాటన్నిటినీ వెనక్కు తిప్పిపంపించాల్సిందే! ఎందుకంటే మద్రాస్ డైరక్షన్, వైజాగ్ డైరెక్షన్ హెవీ రైన్స్ అని తెలుస్తోంది!......ఏమిటి? కొండపల్లి స్టేషన్‌కీ, రాయన్‌పాడ్‌కీమధ్య టోటల్ ఇంటిరప్షన్! మైగాడ్..."అంటూ ఖంగారుగా రావ్ వంక చూశాడు మహీధర్.
రావ్ ఉలిక్కి పడ్డాడు.
"వాట్? కొండపల్లితో కమ్యూనికేషన్స్ ఫెయిలయ్యాయా?" అడిగాడు ఆందోళనగా.
(కమ్యూనికేషన్స్ ఫెయిల్యూర్ అంటే టెలిఫోన్, టెలిగ్రాఫ్ సౌకర్యాలు విచ్ఛిన్నం అవడం).
"అవునండీ!"
"అంటే ఖాజీపేట డైరక్షన్‌నుంచి వచ్చే ట్రెయిన్స్‌ని ఆపటం మనవల్ల కాదన్న మాట!" తనలో తను గొణుక్కుంటున్నట్టు అన్నాడు రావ్. (కమ్యూనికేషన్స్ ఫెయిల్ అయినప్పుడు "లైన్ క్లియర్" అనే పద్ధతి లేకుండానే ట్రెయిన్స్‌ని అవతలి స్టేషన్‌కు పంపించే పద్ధతి అమలులోకొస్తుంది రూల్స్ ప్రకారం).
"మహీధర్!"
"యస్!"
"ఇప్పుడు మనం జనరల్ మేనేజర్ని కంట్రాక్ట్ చేయటం మంచిదనుకుంటాను. పరిస్థితి చేయిదాటి పోయేట్లుంది!"
మహీధర్ మొఖం పాలిపోయింది.
ఇప్పట్లో ఇక్కడినుంచి బయట పడటం కల్ల! మరి తులసి తనకోసం అలా ఎదురు చూస్తూ ఉండాల్సిందేనా? (సశేషం)

అద్దె ఇంటి కథ

వీరభద్రరావ్ పమ్మి



ఆనందరావు చిరాకుగా ఉన్నాడు. కోపంగా అసహనంగా ఉన్నాడు. ఆనందరావుకి హైద్రాబాదులో ఓ చిన్న గవర్నమెంటు ఆఫీసులో చిన్న ఉద్యోగం వుంది.

ఆనందరావుకి సుజాతనే అమ్మాయితో పెళ్ళయింది, ఆమె అందంగానే కాకుండా ఆప్యాయంగా కూడా వుంటుంది.

పెళ్ళయిన రెండేళ్ళ తర్వాత ఆనందరావుకి ఓ పిల్లాడు కలిగాడు. ఆ పిల్లవాడు ముద్దుగా' బొద్దుగా వుంటాడు. తండ్రి మీద గౌరవంకొద్దీ ఆ పిల్లవాడికి సూర్యకుమార్ అని పేరు పెట్టుకున్నాడు.

ఆనందరావు అద్దె కొంపలో ఉంటూ సిటీబస్సు మీద ఆఫీసుకెళ్ళి వళ్ళు దాచుకోకుండా పని చేస్తాడు. అతను రోజూ తెలుగు పేపరు చదువుతాడు. అతనికి రాజకీయమైన నమ్మకాలేవీ లేవుగాని- ఏమూల అన్యాయాలు జరిగినా బాధపడతాడు.

మరలాంటి 'గుడ్‌బోయ్' ఆనందరావుకి చిరాకు. కోపం అసహనం ఎందుకు కలిగాయి?

అసలు కథేవిటంటే....

సుజాత తన పెత్తండ్రి కూతురు పెళ్ళికి వెడతానంటే ఆనందరావు వద్దనలేదు- తనని రమ్మని బలవంత పెట్టకుండా ఉంటే బావుండునని మాత్రం అనుకున్నాడు.

భర్త ఆర్థిక పరిస్థితి తెల్సున్న సుజాత అతన్ని రమ్మని బలవంత పెట్టలేదు, పెళ్ళయ్యాక అట్నుంచటు పుట్టింటికెళ్ళి పది రోజులుండి వస్తానంటే ఆనందరావు వొద్దనలేదు. ఆడవాళ్ళకి పుట్టింటిమీద మమకారం ఉండటంసహజమని మాత్రం అనుకున్నాడు.

పది రోజుల్లో వస్తానన్న పెళ్ళాం పదిహేను రోజులయినా, నెలైనా రాక

పోయేసరికి ఆనందరావుకి కోపం'చిరాకు అసహనం.... కలిగాయి.
"ఏవిటో.... ఫెమిలీ లేక చాలా బోర్‌గా వుంది. పిల్లవాడు మరీ అలవాటై పోయాడు." అని స్నేహితులతో ఆనందరావు చాలా సార్లన్నాడు.
అలవాటైన పిల్లాడులేక బోర్‌గావున్న మాట వాస్తవమైనా అదొక్కటే కారణం కాదు.
పెళ్ళాం కూడా లేదు.
అలిసిపోయి ఇంటి కొచ్చేసరికి మంచి నీళ్ళిచ్చే చిన్న దిక్కులేదు. వేళకి అన్నం పెట్టే పెద్ద దిక్కులేదు.
సగటు మనిషికి.... సగం జీవితంలో దొరికే ఒకే ఒక్క చిన్న ఆనందం, అనుభూతి... అనుభవం....
అదే లేదు.
ఓ మావయ్య గారింటిలో పెళ్ళని, మరో పిన్ని గారమ్మాయి పెద్దమనిషైందని- ఏవో కారణాలుచెప్తూ తన ప్రయాణాన్ని వాయిదావేస్తున్నపుడల్లా సుజాత భర్తకి ఉత్తరం రాస్తూనే ఉంది.
ఆమెరాసే కారణాలన్నీ ఆనందరావుకి సబబుగానే అని పిస్తున్నాయి...
అయినా చిరాకు పడుతూనే ఉన్నాడు. చివరికి "ఫలానా రోజున, ఫలానా రైలుకు వస్తున్నాను, స్టేషన్‌కి రండి" అని పెళ్ళాం రాసిన ఉత్తరం వచ్చాక ఆనందరావుకి కోపం, చిరాకు, అసహనం తగ్గాయి.
ఫలానారోజున, ఫలానాటైముకి, ఫలానా రైలుకి పెళ్ళాన్ని రిసీవ్ చేసుకోడానికి అతను సికింద్రాబాద్ స్టేషన్‌కి వెళ్ళాడు కిటికీలోంచి తనకోసం కళ్ళతో వెతుకు తున్న పెళ్ళాన్ని చూడగానే ఆనంద రావు మొహం చాటంతయింది ఆమె కూర్చున్న కంపార్టుమెంటు దగ్గరకెళ్ళి లోపలికెక్కి గబగబా సామానుదింపాడు. పిల్లాడ్ని ఎత్తుకుని తను ప్లాట్‌ఫాంమీద కొచ్చాడు. పెళ్ళాంకూడా రైలు దిగగానే సామాన్లన్నీ ఉన్నాయోలేవో చూసు కున్నాడు. రష్ తగ్గాక బైటికివెడదామని అక్కడే నుంచోమన్నాడు-
అప్పుడే ఆనందరావు సుజాత వెనకాల బేగ్ భుజానికి తగిలించుకుని నుంచున్న ఇరవైఏళ్ళ కుర్రాడిని చూసాడు. చూశాక "ఇతనెవరు? అన్నట్టుగా పెళ్ళాంకేసి చూశాడు.
ఆమె భర్త మొహంలో ప్రశ్నని గమ నించింది.
"వీడు తెలియదా? మా పెద్దమామయ్య లేడూ! కాకపర్రు... ఆయన రెండో కొడుకు రామం. బిఏ పాసయి ఉద్యోగం కోసంవెతుక్కుంటున్నాడు. వీడికిఎల్లుండి ఇక్కడేదో టెస్టువుందట. ప్రయాణంలో నాకు తోడు ఉంటాడు కదాని నాన్న వీణ్ని నాతో పంపాడు" అంది సుజాత.
మనసులో కలిగిన చిరాకును మనసులోనే అణగ దొక్కేసి మొహాన చిర్నగవు వెలిగించుకున్నాడు ఆనందరావు.
"హలో" అని రామంతో చేయికలిపాడు.
ఆనందరావు మనసులో చిరాకు కలగ డానికి కారణం... రామంమీద కాని, అతని తండ్రిమీద కాని అతనికెటువంటి ద్వేషమూ, పగ, కోపమూ లేవు,
ఆనందరావుకి బంధు ప్రీతి లేకపోలేదు.
కాని.......
తను వుంటున్నది ఒక్క గదిలో...అదే

వాళ్ళకి వంటిల్లు, పడకగది, స్టోర్ రూం డయినింగ్ హాల్, డ్రాయింగ్ రూం గెస్టు రూం అన్నీ అదే....

అద్దె రెండువందల రూపాయలు.

నగరంలో బతుకుతున్న వాళ్ళు వచ్చిన జీతంలో నాలుగోవంతు ఇంటి అద్దెకే ఖర్చు చేస్తారు. అద్దె ఎక్కువని ఇల్లు మారితే- అదే గదికి ఎక్కువ పెట్టాలి'

నెలరోజులుగా భార్య వియోగం కలిగించిన మానసిక శారీరక సెగలపొగలవేడి భార్య వస్తోందని తెల్సినపుడు కలిగే ఆనందం....

రామాన్ని చూడగానే నిరాశ కలిగింది. భార్యతో వంటరితనం మరి కొన్నాళ్ళు దొరకదు,

ఆటోలో అందర్నీ ఇంటికి చేర్చాడు. తన మనసులో కలిసిన నిరాశకు ఆనందరావు సిగ్గుపడ్డాడు.

పాపం... ఆకుర్రాడు ఉద్యోగానికి సంబంధించిన పరీక్ష ఉంటే వచ్చాడు కదా- అనుకున్నాడు ఆనందరావు.

రామం వచ్చిన రోజు, మర్నాడు పరీక్షకి చదువుకోడంలో మునిగి పోయాడు తర్వాతరోజు ఆనందరావే దగ్గరుండి పరీక్షకి తీసికెళ్ళి పూర్తయ్యేదాకా బైట కూర్చుని తిరిగి తీసుకొచ్చాడు.

మరో రెండు రోజులు మామూలుగానే గడిచిపోయాయి కాని రామం తిరిగి ఊరెళ్ళే ఉద్దేశ్యంలో కనబడలేదు. చలి కాలం మూలంగా అతనికి ఆరుబైట పక్క వెయ్యడం కుదరదు. ముగ్గురూ ఒకే గదిలో పడుకోవాల్సిన పరిస్థితి. 'నీ పరీక్ష అయిపోయిందిగా- మీ ఊరెళ్ళిపో!' అని అతనికి ఆనందరావు కాని సుజాతకాని చెప్పలేదు.

"పోనీ సిటీ అంతా తిరిగేవయ్యా! ఇక్కడ చూడాల్సినవి చాలా ఉన్నాయి" అన్నాడు ఆనందరావు రామంతో. పోనీ ఆరెండు రోజులూ శెలవు పెట్టి తను ఇంటిలో ఉండొచ్చు కదాని....

"ఏబస్ ఎక్కి ఎక్కడ దిగాలో నాకు తెలియదు కదా! సిటీ చూడాలనే వుంది" అన్నాడు రామం.

అలా అని ఊరుకోలేదు

"రెండ్రోజులు శెలవు పెట్టి నాకు సిటీ చూపించండి." అని సతాయించడం మొదలెట్టాడు.

ఆనందరావుకి మొదటిలో ఇష్టంలేక పోయినా ఆలోచించిన మీదట రామానికి సిటీ చూపిస్తేనే మంచిదన్న ఆలోచన కలిగింది. సిటీ చూపించేస్తే అతను తిరిగి తన ఊరి కెళ్ళిపోతాడు.

ఆనందరావు వెంటనే రెండురోజులు శెలవుపెట్టి తనఖర్చు మీద రామానికి ఊరంతా చూపించాడు. తర్వాతకూడా రామం ఊరెళ్ళే ప్రయత్నంలో కనబడ లేదు. ఓరోజు ఉదయం రామం స్నానానికి వెళ్ళాక "ఇదెక్కడి తద్దినం? కదలడు, అసలు వాణ్ణెందుకు తీసుకు వచ్చావు?" అన పెళ్ళాంమీద కసురుకున్నాడు ఆనందరావు.

రామం కదలటంలేదని ఆమెకే బాధగా ఉంది. కాని ఏం చేస్తుంది?

"ఏదో పరీక్షఅంటే సరే అనుకున్నాను. వదలకుండా ఇలా జీళ్ళ పాకంలా కూర్చుంటా డనుకున్నానా?" అంది సుజాత...

మరోరోజు గడిచింది

"రామం నువ్వు రైల్లో వెళ్ళాలంటే ముందుగా రిజర్వు చేయించుకోవాలి మరి ముందుగా ఆవిషయం చూసుకో" అన్నాడు ఆనందరావు

ఆరకంగానయినా అతనెప్పుడు కదులు తాడో తెలుస్తుందని...


"ఎందుకండీ బస్‌లో వెళ్ళిపోతాను. అలా అయితే అదేరోజు టికెట్ కొనుక్కోవచ్చు కదా?" అన్నాడు రామం.

ఆనందరావుకి రామం తలబద్దలుకొట్టే ద్దామా అనుకున్నంత కోపం వచ్చింది. తమాయించుకున్నాడు.

రామం ఊరెళ్ళటం విషయం ఆలోచించ డం మానుకున్నాడు ఆనందరావు. వేళకి భోజనంచేసి, కదలకుండా ఇంట్లోనే కాల క్షేపం చేస్తున్నాడు రామం.

అలా మరో నాలుగు రోజులు గడిచింది. ఐదో రోజు రామానికి తండ్రి దగ్గర నుంచిఉత్తరం వచ్చింది. విశాఖపట్నంలో అతనికి మరో పరీక్ష వుందని వెంటనే బయల్దేరి రమ్మని ఉత్తరం సారాంశం. ఆరోజు రామాన్ని బస్ ఎక్కించి బైటికి వచ్చిన ఆనందరావు "పీడవిరగడైంది" అనుకున్నాడు.

మల్లెపూలు కొనుక్కొని ఇంటికి వెళ్ళాడు. వేణ్ణీళ్ళ స్నానంచేసి భోం చేసాడు.


దమయంతి
ఆర్ట్ పిక్చర్స్
VEEKAY
దేవాంతకుడు
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
ఎస్.ఎ.చంద్రశేఖర్
నిర్మాత
నారాయణరావు
Bhaskar

ఆనందరావు మొహంలో కోరిక స్పష్టంగా తెలుస్తోంది. సుజాత మనసు ఆనందంతో పరవళ్ళు తొక్కుతోంది.

ఆమె తెల్ల చీర కట్టుకుని తల దువ్వుకుని మల్లెపూలు పెట్టుకుంది; పిల్లాడికి పాలుపట్టి నిద్రపోగొట్టింది.

ఆనందరావు భార్యరాక కోసం ఎదురుచూస్తున్నాడు. ఆమె కుర్చీలో కూర్చుని పుస్తకం తిరగేస్తోంది. పిలిస్తే వెడదామనుకుంటోంది. పిలవకుండా తనంతట తనే వస్తుందని అతను ఎదురుచూస్తున్నాడు.

ఇద్దరి కళ్ళు కల్సుకున్నపుడు మాత్రం ఇద్దరూ చిన్నగా నవ్వుకుంటున్నారు.

గడియారం పది చూపిస్తోంది.

ఆనందరావు వత్తుగిలి పడుకుని మడిచిన కుడి చెయ్యిమీద తల ఆనించి సుజాత కేసి చూస్తున్నాడు.

మొత్తం ప్రపంచంలోని ఆనందం తన ముందు కుప్పలా పోసినట్టుగా భావిస్తున్నాడు.

ఎవరో తలుపు కొట్టారు.

ఆనందరావు వెళ్ళి తలుపు తీశాడు. ఎదురింటి భాస్కరం.... ఆనందరావు.... ఏవిటన్నట్టు చూశాడు.

"మర్చిపోయారా గురూగారూ! ఈ వేళ మీ డ్యూటీ..." అన్నాడు.

ఆనందరావు బిత్తరపోయాడు.

"మన వాళ్ళంతా వచ్చేశారు. బట్టలేసుకుని రండి" అని భాస్కరం వెళ్ళిపోయాడు.

సిటీలో బందిపోటు దొంగల భయం పెరిగిందని అన్ని కాలనీల్లోను జనం జట్లు జట్లుగా రాత్రిళ్ళు కాపలా కాస్తున్నారు. వంతు ప్రకారం ప్రతి మూడో రోజు ఆనందరావుకి డ్యూటీ పడుతుంది. అతనా విషయమే మర్చిపోయాడు.

విషయం తెలిసిన సుజాత జాలిగా మొహం పెట్టింది. గబగబా అసహనంగా బట్ట లేసుకుని 'తలుపేసుకో' అని పెళ్ళానికి చెప్పి-కర్ర, టార్చిలైటు చేత్తో పట్టుకుని ఇష్టంలేని డ్యూటీకి వెడుతున్న ముసలి కానిస్టేబుల్లా వెళ్ళిపోయాడు.

అర్ధరాత్రి రెండుగంటలకి అతని డ్యూటీ ముగిసింది. మరో జట్టువాళ్ళని నిద్ర లేపి ఇంటికి తిరిగి వచ్చాడు.

నీరసంగా ఉంది. కళ్లు మూసుకుపోతున్నాయి.

వచ్చి బట్టలు మార్చుకుని కాళ్లు కడుక్కొని మంచం మీద వాలిపోయాడు.

సుజాత వచ్చి "జరగండి" అని పక్కనే పడుకుంది. అతనామె వైపు తిరిగి ఆమెను దగ్గరకు తీసుకున్నాడు.

ఆమె తల్లో మల్లెలు మాడిన వాసన వేస్తున్నాయి. అతన్ని కోరిక లొంగదీసుకుంటోంది.

'కేర్' మని చంటిపిల్లాడు లేచాడు.

సుజాత లేచి లైటువేసి పిల్లాణ్ని ఎత్తుకుంది. వళ్లో పడుకో బెట్టుకుని జో కొట్టింది.

అయినా వాడు ఏడుపు ఆపలేదు.

లేచి పాలు కలిపి తెచ్చి పట్టించింది.

ఏ చీమైనా కుట్టిందేమోనని చొక్కా తీసి పిల్లాడు వళ్ళంతా చూసింది-ఏమీ కనబళ్ళేదు.

ఆనందరావు వెళ్ళి పిల్లాణ్ని ఎత్తుకుని బైటికి తీసికెళ్ళి గాలిలో తిప్పాడు. ఎంతసేపు తిప్పినా వాడు ఏడుపు ఆపలేదు.



ఆనందరావుకి కోపం తారస్థాయినందుకుంది. పిల్లాణ్ని ఛెళ్లుమని ఓ దెబ్బ వేశాడు.

వాడు గుక్కపట్టాడు.

"వాడికి కడుపు నొప్పి వచ్చి ఏడుస్తున్నాడేమో-వాణ్నెందుకు కొట్టారు?" అంది సుజాత బాధగా.

"ప్రాణాలు తీస్తున్నాడు వెధవ! రోజూ ఇంతే నిద్ర పోనివ్వడు" అన్నాడు ఆనందరావు.

అది నిజం కాదని సుజాతకే కాదు ఆనందరావుకీ తెలుసు,

పిల్లాడు కాసేపు గుక్కపట్టి ఏడ్చి నిద్రపోయాడు, నిద్రపోయిన పిల్లాణ్ని పక్కమీద పడుకోబెట్టి సుజాత లైటు ఆర్పేసింది.

ఆనందరావుకి నిద్ర రావడంలేదు.

ఆమె మెల్లిగా ఆనందరావు పక్కన పడుకుంది. కదలిక లేని ఆనందరావు మొహం తన వైపుకి తిప్పుకుంది.

అన్నిరోజుల, అన్నివారాల, అన్ని నెలల నిరీక్షణ ఫలించింది.

కాని...


సుజాతకి ఆనందరావు యాంత్రికంగా శవంలా ప్రవర్తించినట్టు అనిపించాడు.

ఆనందరావుకి సుజాత అలాగే అనిపించింది.

తెల్లగా తెల్లారిపోయింది. *

స్వామి భక్తి

చింతా దీక్షితులు



పందల కొద్ది సంవత్సరముల బట్టి ఆ వంశములో చదువులేదు, వందలకొద్ది సంవత్సరములబట్టి ఆ వంశములో ఉన్నది కూలి పని, బానిసత్వానికి సరి సమానమైన కూలిపని, ఆ కూలి పనిలో విధేయతా, ఆ కూలిపనిలో దాగివున్న సంఘము మీద కోపమూ, ఆకూలిపనిలో స్వామి భక్తి, ఆ కూలి పనిలో ఒదిగి వున్న ముష్కరత్వమూ ఆ వంశములో పందలకొద్ది సంవత్సరములబట్టి జీర్ణమైనవి. చదువుకు సంబంధించిన సంప్రదాయాలా వంశానికి తెలియవు.

అతడు ఆ వంశములో పుట్టాడు. కుల క్రమాగతి వృత్తి కొంతకాలం సాగించాడు. చదువుకొన్న వాళ్ళతో సహవాసంచేయడంవల్ల కాబోలు చదువుకుందామని బుద్ధి పుట్టింది అతనికి.

ప్రయత్నించగా ప్రయత్నింగా అతనికి కూలి పని లేకుండా ఖాళీగా వున్న సమయంలో పాఠము చెప్పడమునకు ఒక విద్వాంసుడు ఒప్పుకున్నాడు.

కూలివాని తలలో విద్యా బీజములు వెదజల్లుతున్నాడు విద్వాంసుడు. కొన్ని బీజములు మొలకెత్తడములేదు. మొలకలు కొన్ని పాలిపోతున్నవి. ఒకటి రెండు మొలకలు బలహీనంగా బతికి ఉన్నవి. ఒకటి రెండు సంవత్సరములలో విద్య పరిపూర్ణ స్థితికి వచ్చింది. నేర్చుకొన్న విద్యా పరిమితి వ్రాత, కూడిక ,తీసివేత లెక్కలు. అతడు గురువు వద్ద సెలవు పుచ్చుకున్నాడు. "గురుదక్షిణ ఏమియ్యమని సెలవు" అన్నాడు శిష్యుడు.

'ఇప్పుడు కాదు' అన్నాడు గురువు.

చదువు, వ్రాత, లెక్కలు వచ్చుననే కారణం చేతను, పుట్టుకవల్ల కూలివాడనే కారణంవల్లను అతనికి ఉద్యోగం దొరికింది. పోలీసు కానిస్టేబు ఉద్యోగం!

తన అధికారుల మెప్పు పొంది అతడు క్రమంగా వృద్ధిలోకి వస్తున్నాడు.

అవి తొందర రోజులు. ప్రజలు దొరతనము వారిపై తిరగబడ్డ రోజులు. దొరతనమువారు ప్రజలకు ఏవిధంగానైనా

శక్తి చూపి బుద్ధిచెప్పవలెనని సంకల్పించుకొన్నారు. దోషి, నిర్దోషి, తనవాడు, ఇతరుడు. సజ్జనుడు, దుర్జనుడు అనే విచక్షణము లేకుండా దొరతనము వారు తమ బలమును ప్రజలకు ప్రదర్శిస్తున్నారు.

అతడు దొరతనమే తాననుకొని భక్తితో పనిచేస్తున్నాడు. అతనికి కూడు గుడ్డ దొరతనమేగదా ఇస్తుంట! కూడు-అతని జీతము, గుడ్డ-వారిచ్చే లాగూ చొక్కా, టోపీ, తోలు పటకాలు, లాటి, తుపాకీ, తూటాలు, కూడు గుడ్డా ఇచ్చేవారి యెడల భక్తి కలిగిఉండడంసహజమనిఅతనిఊహ

విద్వాంసుడు ప్రజలలో ఒకడు.

కూలివాడు దొరతనములో ఒకడు.

గురువు ప్రజా పక్షము

శిష్యుడు స్వామి పక్షము

అతడు ప్రతిరోజూ చాకచక్యముతో తన లాటీ ప్రజల శరీరముమీద ప్రయోగించడం నేర్చుకున్నాడు. మద్యపానముతో పని లేకుండానే అతడు నైపుణ్యమునో లాటీ ఉపయోగించగలడు. ప్రతిరోజూ తన కూడు గుడ్డా సంగతి తలచుకుంటున్నాడు. ప్రతిరోజూ తనను తన అధికారులు మెచ్చుకొని కూడు గుడ్డా వృద్ధి చేస్తారని అనుకొంటున్నాడు.

ఒకనాడు లాటీలు ప్రజల శరీరములమీద ఈగలవల్లె వాలుతున్నవి. ప్రజల శరీరములువాటివల్లె ఉప్పొంగుతున్నవి.అందరి లాటీల కంటే అతని లాటీ ఆడుతున్నది. ఆ సమయాన అతడు ప్రజలలో తన గురువును చూశాడు. అలవాటు చొప్పున తన లాటీ ఎత్తి గురువు శరీరము మీద వాల్చాడు. గురువు చిరునవ్వు నవ్వి "ఈ రోజున నాకు గురు దక్షిణ ముట్టింది" అన్నాడు.

శిష్యుడు లాటి చేతులతో అతనికి నమస్కరించాడు యథా ప్రకారం తన విద్యుక్తకార్యం చేస్తూ.

♦ ♦ ♦

కొన్నాళ్ళు గడిచింది.

అతడు ప్రజలలో లాలూచీ అవుతున్నాడని అతని మీద కిట్టని వాళ్ళు సాటి ఉద్యోగులే అర్జీ ఇచ్చారు. పోలీసు అధికారి విచారణ చేసాడు.

'నువ్వు రాజద్రోహికి నమస్కారంచేశావా?'

"అతడు రాజద్రోహి అయినా నాకు"

"అదంతావద్దు, నమస్కారం చేశావా?"

"రాజద్రోహిని కొట్టాను. గురువుకు—"

"అనవసర ప్రసంగంవద్దు. రాజద్రోహికి నమస్కరించావా! లేదా?"

"నమస్కరించాను. కాని—"

"సరి నీవు వెళ్ళు"

అతనికి ఉద్యోగం పోయింది.

కూడు గుడ్డా పోయింది.

బాగా ఆలోచించి అతడు సలహా కోసం గురువు దగ్గరకు వెళ్ళాడు.

గురువు "ఎందుకొచ్చా" వన్నాడు.

"నా చదువు పూర్తి చేసుకోవడానికి" అన్నాడు శిష్యుడు.

"ఇంతవరకూ చదివినందువల్ల నీకు కలిగిన లాభం ఏమిటి"

"కూడూ గుడ్డా"

"ఆ లాభం నిలిచిందా"

"పోయింది"

"ఇప్పుడు ఏమి కావాలెమరి?"

"ఇంకా ఎక్కువ చదువుతా"

"ఎందుకు?"

"కూడూ, గుడ్డా పోకుండా నిలిచేమార్గం

కోసం"
"కానీ"
శిష్యుడి చేతిలో పోతనగారి భాగవతం పెట్టి ప్రతీరోజూ చదువమన్నాడు గురువు. నెలదాటిన తారువాత రమ్మన్నాడు.
నెల గడిచింది. శిష్యుడు వచ్చాడు.
"ఏమి నేర్చుకొన్నావు?"
"వాచకం బాగా వచ్చింది."
"అంతేనా?"
"కధ కొంత కొంత తెలుస్తోంది"
శిష్యుడు వెళ్ళి నెలపోయిన తరువాత మళ్ళీ వచ్చాడు.
"ఎందుకు చదువుతున్నావు?"
"కూడూ గుడ్డా కోసం"
కొన్ని నెలలపాటు శిష్యుడు భాగవతమే చదువుతున్నాడు ఎప్పటికైనా గురువును తృప్తి పరచాలని.
ఒక ఆ వృత్తి అయింది.
విద్యకు పరమావధి కూడూ గుడ్డా కాదేమో అనుకున్నాడు శిష్యుడు.
రెండవ ఆ వృత్తి అయింది.
విద్యకూ కూడు గుడ్డలకూ సంబంధం లేదేమోనని అనిపించింది శిష్యుడికి.
గురువు దగ్గరకి వెళ్ళాడు.
"ఉద్యోగం పోయిందిగదా! నీకెలా గడుస్తోంది!"
"పుట్టుక ఇచ్చినవాడే పెడుతున్నాడు బాబయ్యా" అన్నాడు శిష్యుడు.
"నీకు లోటు లేకుండా ఉంటుంది. ఉద్యోగం ఒకటిఖాళీగాఉంది.వెడతావా?"
"నా కెందుకండీ? కాడెద్దులను పెట్టుకొని భాగవతం చదువుకుంటూ కాలక్షేపము చేస్తాను."
"విద్యకుపరమావధి ఇప్పుడు తెలిసిందా"
"చిత్తం!"
"ఏమిటి?"
"ధర్మం, మోక్షం?"
"సరే, వెళ్ళు"
"చిత్తం. తమకు ఏమి గురుదక్షిణ ఇచ్చుకోమని సెలవు?"
"ఇప్పుడు కాదు" అన్నాడు గురువు.
రెండవమూరు దేశంలో కొందర రోజులు వచ్చాయి. పూర్వముకన్నా ఎక్కువగా దొరతనమువారు తమ శక్తి ప్రదర్శిస్తున్నారు. మళ్ళీ గురువు ప్రజాపక్షాన్ని నిలిచాడు.
శిష్యుడు గురువుకు నీడ అయ్యాడు.
ఒకనాటి అల్లరిలో తన గురువును లాఠీలతో దొరతనపు సేవకులు కొట్టదలుచుకొన్నారు. శిష్యుడు గురువే ధర్మమని మనస్సులో అనుకొన్నాడు. ఆ రోజున గురువు శరీరము మీద పడవలసిన దెబ్బలన్నీ శిష్యుడు దేహాన్ని అలంకరించాయి
శిష్యుడు ఒళ్ళు తెలియక పడిపోయాడు. గురువు శిష్యునిపక్క కూచుని ఒళ్ళు నిమురుతున్నాడు.
గురువు చేయి తగిలిన కొంతసేపటికి శిష్యుడు కళ్లు తెరచి గురువు కేసి చూచాడు.
గురువు వంగి అతని చెవిలో "నిజమైన గురుదక్షిణ ఈ రోజున నాకు ముట్టింది." అన్నాడు.
శిష్యుడు చిరునవ్వు నవ్వి మళ్ళీ నీరసం వల్ల కళ్లు మూశాడు.

ప్రణయవీచికలు

మూలం: బార్బరా కార్ట్‌లాండ్.
స్వేచ్ఛానువాదం: వాసిరెడ్డి సీతాదేవి.

"ఎక్కడ్నుంచి వచ్చాడు?"
"రష్యా నుంచి."
"రష్యా నుండా!"
"అవును!"
సీతకు తండ్రి ఒకసారి చెప్పిన విషయం గుర్తొచ్చింది. రష్యన్స్ ఇంగ్లీషు వాళ్లకు శత్రువులట! వాళ్లు ఇంగ్లీషు వాళ్లను ఇండియానుంచి వెళ్ళగొట్టి ఈ దేశాన్ని తమ అధికారంలో తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారట.
"ఏమిటి ఆలోచిస్తున్నావ్?" బర్నెస్ అడిగాడు.
"ఏమీ లేదు. ఇంకా ఏం తెలిసింది?" సీత కుతూహలంగా అడిగింది.
"ఆ వ్యక్తి - అంటే ఈ అల్లర్ల వెనక ఉన్న నాయకుడు మేము ఊహించినట్లు నార్త్ నుండి రాలేదట. షిప్‌లో వచ్చాడట."
సీత నిటారుగా అయింది.
"అతను అలగ్జాండ్రియాలో షిప్ ఎక్కి ఉండాలి. అతని ధ్యేయం ఒక్కటే అని మా అభిప్రాయం."
సీత కుతూహలంగా చూసింది.
"ముస్లిమ్స్‌కు హిందువులను వ్యతిరేకంగా రెచ్చగొట్టడం, ఇవ్వాళ నిజాం చనిపోయి ఉంటే అతని ధ్యేయం సార్థకం అయేది."

○ జరిగిన కథ ○

ప్రాణం కాపాడిన సీతని అభినందించి నిజాం వెళ్ళిపోయాడు. అంతా సీతని మెచ్చుకున్నారు. తన అజ్ఞాత మిత్రుడిని రక్షించబోయిన సీత నిజాంని రక్షించిందనుకున్నారు అంతా.

తన ప్రియుడిపై హత్యా ప్రయత్నం చేసిందెవరు? సందేహం మిగిలింది. అయితే హంతకుడు విదేశీయుడని తేలింది. అయినా కొన్ని అనుమానాలు తీరలేదు సీతకి.

"చాలా తెలివిగా పన్నిన కుట్ర!" అన్నది సీత.
"ఆ ఒక్క వ్యక్తి ఎవరో ఎవరూ చూడలేదు. కేవలం అనుకోవడం మాత్రమే!" మళ్లీ బర్నెస్ అన్నాడు.
"అతన్ని పట్టే అవకాశం లేదా?"
"ఇవ్వాళ అరస్టయినవాడి ద్వారానే చిన్నగా బయట పడాలి మరి!"
"తప్పక పడుతుంది." సీత ఉత్సాహంగా అన్నది.
బర్నెస్ ఆశ్చర్యంగా ఆమె ముఖంలోకి చూశాడు.
తన స్నేహితుడు ఈ కుట్ర పన్నేవాళ్లను పట్టుకొనే ప్రయత్నంలోనే మారు వేషంలో ఉన్నాడు. వాళ్లల్లో ఒకడు దొరికాడు. అసలు వాడు దొరుకుతాడు. ఆ తర్వాత అతను మారు రూపంలో ఉండనక్కర్లేదు."
"ఆ రష్యన్‌ను పట్టుకోవడానికి రహస్యంగా ప్రయత్నిస్తున్న వ్యక్తి పేరు మీరు చెప్ప గలరా"
సీత ప్రశ్నకు బర్నెస్ తృళ్ళిపడ్డాడు.
నిటారుగా అయ్యాడు.
"నాకు తెలియదు. అతను ఇండియనే అయివుండాలి. అయితే అతను గూఢచారి శాఖకు సంబంధించిన వాడై ఉంటాడని అభిప్రాయం."
"ఇండియనా" ఆశ్చర్యంగా అడిగింది సీత.
"ఇక నేను వస్తాను నేను చెప్పిన విషయాలు ఎవరితోనూ అనకు. ముఖ్యంగా బ్లంట్ దగ్గర జాగ్రత్తగా ఉండాలి".
"బ్లంట్ అంటే ఎందుకు ఎవరికీ నమ్మకం ఉన్నట్టు కన్పించదు?"
బర్నెస్ చిరునవ్వు నవ్వాడు.
"అతను ఏ సంఘటననైనా తనకు అనుకూలంగా మలచుకోగలడు చాలా స్వార్థ పరుడు. ఎలాగో లాగ పైకి పాకిపోవాలనే పేరాశ...
"అవును! ఇవ్వాళ అతనికి ఎవరూ ఇంపార్టెన్స్ ఇచ్చినట్టుగా లేదు. చాలా చిరాగ్గా కన్పించాడు." సీత మధ్యలోనే అందుకొని అన్నది.
బర్నెస్ వెళ్ళిపోయాడు.
సీత తన స్నేహితుడ్ని గురించి ఆలోచిస్తూ మళ్ళీ పడుకొన్నది.

9

సీత ఎంతో సేపు పడుకోలేకపోయింది.
చివ్వున లేచి కూర్చుంది.
ఆమెకు కిటికీ పరదా వెనకనుంచి ఏదో నీడ కదిలినట్టుగా అన్పించింది.
లేచి వెళ్ళి పరదా తొలగించి చూసింది.
ఎవరూ కన్పించలేదు.

"ఏమిటి మేడమ్ చూస్తున్నారు?" ఆమెకు అటెండెంటుగా ఉన్న యువతి అడిగింది.
ఆ యువతి ఆంగ్లో ఇండియన్.

సీతకు ఏమీ తోచడంలేదు. మనసులో ఎందుకో ఆందోళనగా ఉన్నది. ఉదయము జరిగిన సంఘటనలో తన ఫ్రెండు పాత్ర ఏమిటో ఆమెకు అర్థంకావడంలేదు

"మేరీ అలా కూర్చో!" అన్నది సీత ఆ ఆంగ్లో ఇండియన్ యువతితో.

"మీరు చాలా సాహసం చేశారని అందరూ అనుకొంటున్నారు." అన్నది మేరీ.

సీత నవ్వింది.

"అమ్మా! మీరు ఒంటరిగా టూంబ్స్‌కు ఎందుకు వెళ్ళారు?" మీకు భయం వెయ్యలేదూ వంటరిగా ఆ సమాధుల్లోకి వెళ్ళడానికి?"

"భయమెందుకూ?"

"అక్కడ ప్రేతాత్మలు తిరుగుతుంటాయట!"

"ఎవరు చెప్పారు?"

"అందరూ అంటారు. ముఖ్యంగా ఒక ప్రేతాత్మ మానవాకారంలో తిరుగుతూ ఉంటుందట. అది వయసులో ఉన్న ఆడపిల్లల్ని వెంటాడుతుందట."

సీత కళ్లు పెద్దవిచేసుకొని చూసింది.

"అందులో ఇంగ్లీషు వాళ్ళంటే ఆ ఆత్మలు అనేకవిధాల వేధిస్తాయట"

"ఎందుకూ?"

"ఎందుకేమిటి? తమ రాజ్యంలో ఇంగ్లీషు వాళ్ళ జోక్యం వాటికి ఇష్టం ఉండదు.

ఉదయం చూశారుగా?"

"ఏమిటి?"

"కొన్ని ప్రేతాత్మలు నిజాంను కనిపెట్టుకొని ఉంటాయట. అలాంటిదే ఒకటి ఇవ్వాళ నిజాంను హత్య చెయ్యాలనుకొన్నవాణ్ని కింద పడేసింది."

"ట్రాష్!" దాదాపు అరిచినట్టే అన్నది సీత.

"మరి అతను మళ్ళీ ఎవరికీ కన్పించకుండా క్షణంలో ఎలా మాయం అయ్యాడు?"

"ఇంకేం మాట్లాడకు వెళ్ళిపో ఇక్కడ్నుంచి?" అరిచింది సీత.

మేరీ ఆమె ముఖంలోకి ఓ క్షణం చూసి ముసిముసిగా నవ్వుకొంటూ వెళ్ళిపోయింది. ఆమె నవ్వుకోవడం సీత గమనించలేదు.

సీతకు బుర్ర పనిచెయ్యటంలేదు.

వళ్లు చమట్లు పట్టింది.

అది నిజమేనా?

అతన్ని గురించి తనకు మధ్యమధ్య అనుమానం వస్తూనే ఉన్నది. ఆత్మల గురించి తనూ విన్నది. కాని మీడియం లేకుండా అవి మానవాకారంలో ఎలా కన్పిస్తాయి? అతనే మీడియం కావచ్చును. మధ్యమధ్య ఆత్మ ఆవహిస్తుందేమో!

అతనికి అతీత శక్తులు ఉన్నాయి. అది తనకూ అర్థం అవుతూనే ఉంది. అతను తనకు టూంబ్స్‌లో ఎలా కనిపించాడు?

తనను ఎక్కడ బంధించింది ఎలా తెలుసుకొన్నాడు?

ఉదయం చూస్తుండగానే ఎలా మాయం అయ్యాడు?

వాకిలి కర్టెన్ కదిలింది.

సీత తెవ్వున అరిచింది.

కుర్చీలో బిగిసిపోయి కూర్చుంది.

"ఏమైంది మిస్ ఆరాన్?"

సీత కళ్ళు పెద్దవి చేసి చూడసాగింది.

"ఏమిటి అలా చూస్తారు? నేను బర్నెస్‌ను!" దగ్గరకు వచ్చి అన్నాడు.

సీత అతన్ని ఓ క్షణం చూసింది.

"అదేమిటి అంత భయపడ్డారు?" ఆశ్చర్యంగా అడిగాడు.

సీత సిగ్గుపడిపోయింది.


తనను అందరూ ఎంతో ధైర్యంగలదిగా భావిస్తున్నారు.

"ఏమైంది?" ఆతృతగా అడిగాడు బర్నెస్.

"ఏంలేదు. ఏదో ఆలోచిస్తూ ఉన్నాను. సడన్‌గా కర్టెన్ కదిలితే" నుదురుకు పట్టిన చమట తుడుచుకుంటూ అన్నది.

బర్నెస్ చిరునవ్వు నవ్వాడు.

"మీకు ఒక శుభవార్త చెప్పడానికి వచ్చాను" అన్నాడు.



సీత ప్రశ్నార్థకంగా చూసింది.

అతని చేతిలో దంతంతో చేసిన అందమైన పెట్టె ఉన్నది.

అతని వెనకే ఇద్దరు పెద్ద పెద్ద పూల మాలలు పట్టుకుని నిల్చుని ఉన్నారు.

"మీకు నిజాం బహుమతి పంపించారు. నిజాం ప్రతినిధే మీకు స్వయంగా అందించాలనుకున్నాడు. మీరు విశ్రాంతి తీసుకుంటున్నారని చెప్పి నేనే తెచ్చాను."

సీత అయోమయంగా చూసింది.

నిజాం తనకు బహుమతి పంపించాడా?

బంట్రోతులు మాలల్ని టేబుల్ మీద ఉంచి బయటికి వెళ్ళిపోయారు.

"నిజాం ప్రతినిధికి మీరు చెప్పవలసిన కృతజ్ఞతలు నేనే మీ తరపున చెప్పాను."

"థ్యాంక్యూ!" గొంతు పెగల్చుకొని అంది.

"ఏమైంది మిస్ ఆరాన్? ఎందుకలా ఉన్నారు?"

"ఏమీలేదు. బాగానే ఉన్నాను" తెచ్చి పెట్టుకున్న నవ్వుతో అన్నది. ఆ నవ్వు ఆమెకే పేలవంగా ఉన్నట్టుగా తోచింది.

ఓ క్షణం బర్నెస్ ఆమె ముఖంలోకి చూశాడు.

అతని చేతిలో ఉన్న పెట్టెను ఆమెకు అందించాడు.

ఆమె పెట్టె అందుకుని తెరిచింది. ఆమె ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేసి నోరు తెరిచింది. అందులో ఖరీదైన డైమెండ్ నెక్లెస్ ఉన్నది.

ఆ నగ ముస్లిమ్ స్త్రీలు ధరించే ప్రత్యేకమైనదిగా ఉన్నది. ఆమె కళ్ళు జిగేల్ మన్నాయి.

"ఇంత ఖరీదైన నగా? నేను తీసుకోలేను. తిప్పి పంపించెయ్యండి" అన్నది సీత.
బర్నెస్ ఆశ్చర్యంగా ఆమె ముఖంలోకి చూశాడు.
"వద్దు! నేను తీసుకోలేను."
'అలా తిరస్కరించడం నిజాంను అవమానించడమే అవుతుంది. ఆయన మనస్ఫూర్తిగా తన ప్రాణాలను కాపాడినందుకు కృతజ్ఞతలు ఈ విధంగా చెప్పుకొన్నాడు. నిజాం పంపిన బహుమతుల్ని ఎవరూ తిరస్కరించరు. అలా చెయ్యడం అపరాధంగా కూడా భావిస్తారు." అన్నాడు బర్నెస్.
"ఆయన్ను రక్షించింది నేను కాదు. మరో వ్యక్తి!"
"మీరు అరవడంవల్లనే నిజాం తృళ్ళిపడి పక్కకు తప్పుకొన్నారు. మీరు ఈ బహుమతిని స్వీకరించి తీరాలి."
"ఇది చాలా ఖరీదైనదిలా ఉంది."
"లా ఉండటం కాదు-చాలా ఖరీదైనదే! ఈ రత్నాలు నిజాం మైన్స్‌నుండి లభిస్తాయి. మీకు నిజాం సంస్థానంలో పాత నగలు చూపించాలనుకుంటున్నాను. చాలా గొప్పగా ఉంటాయి. కొన్ని కోట్ల ఖరీదు చేస్తాయి. మనం ఎప్పుడూ అలాంటివి మనదేశంలో చూడలేము."
"తప్పక చూస్తాను."
"ఆ ఏర్పాటు చేస్తాను. ముందు పర్మిషన్ తీసుకోవాలి."
"పర్మిషన్ ఇస్తారా?"
"మీకు తప్పక ఇస్తారు."
నిజాం దృష్టిలో తనొక ప్రముఖ వ్యక్తిగా నిల్చిపోయినందుకు సీతకు ఆనందం కలిగింది. గర్వంగా కూడా అన్పించింది.
"ఈ బహుమతి నేను తీసుకోవాల్సిందేనా?"
"తప్పదు"
సీత నగను చూస్తూ ఉండిపోయింది.
"ప్రస్తుతం రెసిడెన్సీలో మీరు ఒక ప్రముఖ వ్యక్తిగా గుర్తింపబడుతున్నారు."
సీత బుగ్గలు సిగ్గుతో ఎర్రబడ్డాయి. వెచ్చటి రక్తం చెక్కిళ్లలోకి చిమ్మింది.
"చాలావరకు ఈ రత్నాలన్నీ కుతుబ్‌షాహీ కైంలోవి?"
సీతకు వెంటనే టూంబ్స్ గుర్తొచ్చాయి.
"ఒకటి అడగాలని వుంది. నవ్వరు గదా?"
"అడగండి!"
"ఆ సమాధుల్లో ప్రేతాత్మలు తిరుగుతూ ఉంటాయటగా?"
"అంటారు.కాని నాకు నమ్మకం లేదు. ఎన్నో కట్టు కథలు ప్రచారంలో ఉన్నాయి."
"ప్రేతాత్మలు ఉండవనేగా మీ నమ్మకం!"
"కాదు!"

"మరి?"

"ఆ సమాధుల గురించి చెప్పే కట్టు కథలను నేను నమ్మను"

"ఉదాహరణకు ఒక కథ చెప్పగలరా?"

"కథలు చెప్పాలంటే చాలా టైం పడుతుంది. మరోసారి వీలు చిక్కినప్పుడు చెప్తాను."

"పోనీ ఒక్క విషయం చెప్పండి."

"ఏమిటి?"

"ఆ మూడవ టూంబ్‌లో ఆత్మ తిరుగుతుందా?"

"చెప్పేవాళ్ళు అన్నింటిలోనూ తిరుగుతున్నాయనే అంటారు"

"ఒక ఆత్మ మానవ రూపంలో తిరుగుతూ ఉంటుందటగా?"

బర్నెస్ ఆశ్చర్యంగా సీత ముఖంలోకి చూశాడు.

"ఆ ఆత్మ మానవాకారంలో నిజాంకు ఎలాంటి ఆపదా రాకుండా కాపాడుతుందట. ఉదయం నిజాంను కాపాడింది కూడా"

"ఆత్మనా?" పకపక నవ్వాడు బర్నెస్.

సీత తను చాలా తెలివి తక్కువగా మాట్లాడాననే భావం తోచి సిగ్గు పడింది.

"ఆత్మల్ని నమ్మేవాళ్ళు కూడా మీడియం లేకుండా అవి ఏ పనీ చేయలేవని చెప్తారు. ఆత్మ మనిషిగా మారడం, పిల్లిగా, కుక్కగా, వెంటాడటం లాంటి కథలు మరీ ఫూల్స్ క్రియేట్ చేసేవి. అవి నీలాంటి యువతి నమ్మడం......"

"నేను నమ్మలేదు. ఆ వ్యక్తి ఎవరో మీకు తెలుసా?"

"ఏ వ్యక్తి?"

"నిజాంను చంపబోయిన వాడిని ఎదుర్కొన్న వ్యక్తి"

"అసలు చూడందే? అతన్ని ఎవరూ చూడలేదు. అందరూ భయంతో బిగిసిపోయి ఉండటంవల్ల అతన్ని గురించి ఎవరూ పట్టించుకోలేదు." అన్నాడు బర్నెస్.

సీత రిలీఫ్‌గా గుండెల నిండుగా గాలి పీల్చుకొన్నది.

అతను తనకు తెలుసునని చెప్పాలనిపించింది. అంతలోనే అతనికి తను ఇచ్చిన వాగ్దానం గుర్తొచ్చింది.

"వస్తాను." అని బర్నెస్ వెళ్ళిపోయాడు.

సీత నగను తిప్పి తిప్పి చూసింది.

డైమెండ్స్ తాలూకు వెలుగులు సీత కళ్ళల్లో ప్రతిబింబించాయి.

డైమెండ్స్‌ను తాకి తాకి చూసింది. సీతకు సిండరిల్లా గుర్తొచ్చింది.

తను ఆ నగ ధరిస్తే సిండరిల్లాలా కన్పిస్తుందా? అతను ఆ నగతో తనను చూసి ఆనందిస్తాడా?

"నేస్తం! నువ్వు రావాలి! నిన్నెన్నో ప్రశ్నలు వెయ్యాలి! ఎన్నో విషయాలు తెలుసుకోవాలి. నాకు నిజాం నగ పంపించాడు పాపం! అంత సాహసం నేను తన కొరకే చేశానని అనుకొంటున్నాడు. అది నీ కోసం అని నీకు తెలుసు కదా? నా ఆలోచనలు నీకు చేరుతున్నాయా? నా పిలుపు నీకు విన్పిస్తోందా?"

ఎంతోసేపు ఆలోచిస్తూ కూర్చుంది సీత.

మిస్టర్ హార్వే సిట్టింగ్ రూంలోకి వచ్చాడు.

సీత గబగబా వెళ్ళి తనకు నిజాం పంపిన అమూల్యమైన బహుమతిని చూపించింది.

మిస్టర్ హార్వే పరిశీలనగా చూశాడు నగను.

"చాలా ఖరీదైనది. ఇలాంటి నగ నీకు అనవసరం. ఈ నగ పెట్టుకొనేవాళ్ళు ఎలాంటి జీవితాన్ని గడపాలో నీకు తెలుసా? రాణివాసపు స్త్రీలు పెట్టుకొనే నగ. దీన్ని ఇంగ్లండు వెళ్ళగానే అమ్మేస్తాను. ఆ డబ్బు నీ పేరుమీద బ్యాంకులో వేస్తాను. ఆ మాత్రం డబ్బు బ్యాంకులో ఉండటం అవసరమే" అన్నాడు హార్వే.

"ఈ నెక్‌లెస్ నాది. నా ఇష్టం! అమ్ముకోవాలనుకొన్నప్పుడు అమ్ముకొంటాను. నాకు మోజు తీరేంతవరకు పెట్టుకొంటాను. లేదా పెట్టెలో పెట్టుకుని పూజించుకొంటాను. నా నగ—నా ఇష్టం. మధ్యలో నీ బోడి పెత్తనం ఎవరికి కావాలి!"

సీతకు అరిచి అరిచి గొంతు బొంగురు పోయేంతవరకు అరిచి చెప్పాలనిపించింది.



కాని పెదవి కదపలేదు.

మౌనంగా తలవంచుకొని ఉండిపోయింది.

మిస్టర్ హార్వే బట్టలు మార్చుకోవడానికి తన గదిలోకి వెళ్ళాడు. డిన్నర్ సమయం అయింది.

అతన్ని చూస్తూ "నిజాంతో బాబాయి ఇంటర్వ్యూ అంత తృప్తి కరంగా జరిగినట్టు లేదు. మూడ్ బొత్తిగా బాగాలేదు" అనుకొన్నది.

సీత తిన్నగాలేచివెళ్ళి కిటికీ దగ్గర నిల్చుంది. కిటికీ చువ్వలు పట్టుకొని ఎదురుగా వెన్నెల్లో కన్పిస్తున్న చెట్లనూ, మొక్కల్నీ, పూలనూ చూస్తూ ఉండిపోయింది. కాదు ఆమెను చూసిన వాళ్ళకు అన్పిస్తుందే కాని ఆమె కళ్ళకు ఎదురుగా ఉన్న దేనినీ చూడడం లేదు.

దూరంగా, ఎక్కడ ఉన్నాడో కూడా తెలియని వ్యక్తిని మనో నేత్రంతో చూడటానికి ప్రయత్నిస్తున్నది.

"నేస్తం రావూ! నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నీ తలపులోనే రాత్రింబవళ్ళు గడిచి పోతున్నాయి. వస్తావు గదూ? త్వరగారా!" ఆమె చేతులు కిటికీ చువ్వల్ని బిగించి పట్టుకొన్నాయి.

ఆమె కళ్ళ ముందు అతను అకస్మాత్తుగా ప్రత్యక్షం అయినా ఆమెకు ఆశ్చర్యం కలగదు.

అతని అడుగుల సవ్వడి వినడానికి అన్నట్టు చెవులు రిక్కించి నిల్చుంది సీత.

గాలికి ఎండుటాకులు రాల్తున్న సవ్వడి—

దూరంగా పనివాళ్ళు చిన్నగా గుసగుసగా మాట్లాడు కొంటున్న శబ్దాలు...


అతను రాలేదు.
ఎంతసేపు ఆ కిటికిదగ్గర అతనికోసం ఎదురుచూస్తూ నిల్చుందో ఆమెకే తెలియదు.
డిన్నర్‌కు పిలుపు వచ్చింది.
తన గదిలోకి వెళ్ళింది.
చేతిలోవున్న నగ తాలుకు పెట్టెమూత తెరిచింది. నగ ధగధగ లాడింది.
ఆ నగను చూస్తుంటే ఆమెకు ఇప్పుడు అంత థ్రిల్లింగ్‌గా అన్పించలేదు.
ఈ నగ...అతనిచ్చిన ఆ ఒక్క ముద్దుకంటే విలువైనదా? కాదు! కాలేదు!

10

డిన్నర్ హాల్లో ప్రవేశించిన సీతను ఎంతో ఆదరంగా ఆహ్వానించారు,
రెసిడెంట్ తన కుడివైపున ఉన్న సీటులో సీతను కూర్చోవలసిందిగా కోరాడు. ఆమెకు రెండోవైపు ఒక ముస్లిం కూర్చున్నాడు. అతన్ని చూడగానే పెద్ద హోదాలో ఉన్నవాడిలా గుర్తించింది సీత.
సీతకు ఇదంతా నిజం అన్పించడం లేదు ఒక నాటకంలో తను ఒక ప్రముఖవ్యక్తి వేషం వేసుకొన్నట్టుగా అన్పించసాగింది.
తనకు ఇంత ప్రాముఖ్యతా? తన బాబాయికి కూడా లేని గౌరవం తనకు రెసిడెంట్ ఇస్తున్నాడు.
సీత డిన్నర్‌కు వస్తూ నిజాం పంపిన నెక్‌లెస్‌ను ధరించింది. అందువల్ల కూడా ఆమెకు, తను తనుగా కాక, ఒక నాటకంలోని పాత్రగా అన్పించసాగింది. గౌను అతి సాధారణమైనది వేసుకొన్నది. చాలా చౌకగా ఇంగ్లాండులో కొన్న గౌను. ఆ గౌనుకూ ఆ నగకూ ఎక్కడా పొంతన లేనట్టుగా ఆమెకే అన్పించి, తన అన్న బాబాయి మాటలు గుర్తు వచ్చాయి.
ఎదురుగా కూర్చుని ఉన్న మిసెస్ ఆనీ తన నగనే చూడటాన్ని గమనించింది సీత. గర్వంగా అన్పించింది. తనకు లభించిన ఆ ప్రత్యేకతకు ఆమె ఈర్ష్యపడుతున్నట్టుగా కూడా సీతకు అన్పించింది.
"ఒక చిన్న అరుపుకు చాలా పెద్ద బహుమతినే కొట్టేశావు!" మిసెస్ ఆనీ సీత మెడలోని నెక్‌లెస్‌ను చూస్తూ అన్నది. ఆమె కంఠంలో ఎంతదాచాలన్నా అసూయ దాగలేదు.
"అవును! నిజాం సాహెబ్ ఉదారత్వం చాలా గొప్పది." అన్నది సీత నిర్లిప్తంగా. ఆమె విల్‌ఫ్రెడ్ బ్లంట్‌కేసి చూడలేదు. అతనికి వీలైనంత దూరంగా ఉండటానికే ప్రయత్నించింది.
అయినా అతను ఆమె దగ్గరకు వచ్చాడు.
"నువు చాలా అందంగా ఉన్నావు. నీ కళ్ళు ఆ నెక్‌లెస్ డైమండ్స్ కంటే ఎక్కువగా మెరుస్తున్నాయి. దానిలో పొదిగిన పగడాల ఎరుపు కంటే నీ పెదవులే ఎర్రగా

ఉన్నాయి." అన్నాడు ఆమెకు మాత్రమే విన్పించేటంత చిన్నగా.
ఆమెకు సమాధానం ఇవ్వాలనిపించలేదు.
అక్కడ్నుంచి తప్పుకోవాలను కొన్నది.
కాని చుట్టూ ఉన్నవాళ్ళు తనను సంస్కారంలేని పిల్లగా భావిస్తారని భయపడింది.
"మీ పొగడ్తలకు నా కృతజ్ఞతలు" అన్నది.
అతని ఇంకేదో చెప్పబోయాడు.
"క్షమించండి మా బాబాయి నాతో ఏదో చెప్పాలనుకుంటున్నారు" మిస్టర్ హార్వే కేసి చూస్తూ అన్నది.
అతను తనను ఈ పిల్ల నిర్లక్ష్యం చేస్తున్నదని అనుకొంటాడని సీతకు తెలుసు. అతనికి కోపం వస్తుందని కూడా తెలుసు
"వస్తే రానియ్! అతని కోపం నన్నేం చేస్తుంది. అతనంటే నాకు అసహ్యం!" మనసులో అనుకొన్నది.
నిన్న ఉన్న భయం నేడు లేదు, అతను ఇప్పుడు తనను ఏమీ చెయ్యలేడు. ఆ విషయం అతనికి తెలుసు!
డిన్నర్ పూర్తి అయాక చాలామంది మగవాళ్ళు స్త్రీల దగ్గర కూర్చుని బాతాఖానీ కొడ్తున్నారు.
బ్లంట్ మాత్రం కావాలనే సీత పక్కన ఉన్న కూర్చిలో కూర్చున్నాడు.
"నేను నీ మీద ఒక కవిత రాశాను"
"నా మీదా?"
"అవును! మనం చనిపోయాక కూడా నీ పేరూ, నువ్వు ఇవ్వాళ చూపించిన సాహసం ముందు తరాలవారికి తెలుస్తుంది" అన్నాడు మిస్టర్ బ్లంట్
"అది విశాల హృదయాన్ని తెలుపుతుంది. చాలా చాలా కృతజ్ఞతలు" ఆమె కంఠంలో ఆర్ద్రత మాత్రం బొత్తిగా లేదు.
"నీకు ఆ కవిత్వం తర్వాత వినిపిస్తాను, దానికి ఇంకా మెరుగులు దిద్దాలి. ఇప్పుడు నేను నీకు చాలా కాలం క్రితం రాసిన కవిత్వం వినిపించాలనుకొంటున్నాను"
"నాకు వినాలనిలేదు" అనేసి అక్కడ్నుంచి లేచి వెళ్ళిపోవాలను కొన్నది.
కాని దూరం నుంచి అతని భార్య మిసెస్ ఆనీ ఇద్దర్నీ గమనిస్తుందని గ్రహించి సీత మౌనంగా ఉండిపోయింది.
విల్‌ఫ్రెడ్ బ్లంట్ ముందుకు వంగి ఆమె ముఖంలోకి చూస్తూ మంద్ర స్థాయిలో కవిత్వం వినిపించసాగాడు.

............ఈ నా అన్వేషణలో
కన్పించింది సదా నీ ముఖారవిందమే......
నీ ముఖమే నా రత్నాల గని.......
రెక్కల గుర్రం పై ఎక్కి......



ఆమె ముఖం తిప్పుకొన్నది.

"ఇక చాలు ఆపు!" అని అరవాలనిపించింది.

"నా అన్వేషణ నీ కోసమేనని నన్ను చూడగానే అన్పించింది. అంతే! అన్వేషించ డం మానేశాను. ఈ కవిత్వం నేను చాలా కాలం క్రితం రాశాను. కాని ఇప్పటికి నేను కలల్లో ఊహించుకొన్న ఆ అందాల రాణిని కనుగొన్నాను" అన్నాడు. అతని కంఠంలో ఆ మృదుత్వం ఆమెకు ఏవగింపును కలిగించింది.

"మీ అన్వేషణను కొనసాగించడం మంచిది. లేకపోతే మీకు నిరాశ తప్పదు" అన్నది సీత. ఆమె మాటల మీద అతనికి నమ్మకం కుదరలేదు.

అతనికి తన అందం మీద చాలా నమ్మకం. ఏ ఆడపిల్లయినా తను కోరితే కాదన గలదని అతను ఇప్పటి వరకూ ఊహించని విషయం.

"నేను మనసు విప్పి నీ ముందు పరుస్తున్నాను."

"చుట్టచుట్టి అవతల పారేస్తాను" అనాలనుకొన్నది. కానీ అనలేకపోయింది.

"సీతా నేను నిన్ను మనసారా ప్రేమిస్తున్నాను. ఇంతకాలం నేను కలల్లో ఊహిం చిన రాజకుమారివి నువ్వే"

"నేను వేరే వ్యక్తిని ప్రేమిస్తున్నాను. నామానానికి నన్ను వదిలేయండి" అన్నది సీత విసుగ్గా.

బ్లంట్ ఓ క్షణం ఆమె ముఖంలోకి చూశాడు. ఆమె మాటలు అతను నమ్మలేదు.

"ఎవర్ని ప్రేమిస్తున్నావా? మంచి జోక్!"

"జోక్ కాదు. నిజమే!"

"ఎవర్ని"

ఆమె సమాధానం ఇవ్వలేదు.
"ఇక్కడ ఎవరూ లేరని నాకు తెలుసు. మీ బాబాయి చెప్పాడు"
"ఏమని?"
"నువ్వు ఇంగ్లాండులో చాలా బుద్ధిగా ఉన్నావనీ ఎవరి ప్రలోభంలోనూ పడలేదని....—"
"మా బాబాయిని నా గురించి అడగాల్సిన అవసరం మీకెందుకు వచ్చింది?"
"చాలా తెలివి తక్కువ ప్రశ్న. నువ్వంటే నాకు ఇష్టం. నేను నిన్ను ప్రేమిస్తున్నాను. ఆ ప్రేమ క్షణక్షణం గాఢమౌతున్నది. ముందు నిముషం కంటే ఈ నిముషం నిన్ను......"
"మిస్టర్ బ్లన్ట్! ఇక చాలు! ఆపండి, మీరు చాలా మందిని ఇప్పటికి చాలా చాలా చాలా గాఢంగా ప్రేమించి ఉంటారు. స్త్రీ ఒక పురుషుడ్ని గాఢంగా ప్రేమిస్తే మరో పురుషుడు ఎంత గొప్పవాడైనా ఆమె దృష్టిలో మాత్రం అల్పుడే!" ఆ మాటలు అంటున్నప్పుడు సీత కళ్ళ ముందు ఆమె అజ్ఞాత మిత్రుడి రూపం నిలిచింది.
మిస్టర్ బ్లన్ట్ ఆమె ముఖంలోకి ఆశ్చర్యంగా చూశాడు.
"మిస్టర్ బ్లన్ట్! మీకు నమస్కరిస్తాను. నన్ను వదిలెయ్యండి. మీరు అలా మాట్లాడుతూ ఉంటే నాకు జుగుప్స కలుగుతున్నది." అనేసి చివ్వున లేచి నిల్చుంది సీత. గబగబా మిస్టర్ కార్డరీ (రెసిడెంట్) దగ్గరకు వెళ్ళింది. అతను ఓ అందమైన యువతితో నవ్వుతూ మాట్లాడుతున్నాడు,
"క్షమించండి. నాకు తల నొప్పిగా ఉంది. అనుమతిస్తే నేను వెళ్ళి పడుకొంటాను" అన్నది సీత.
"అలాగే! మీవల్ల మా గౌరవం నిలబడింది. నువ్వు లేకపోతే ఇప్పుడు ఈ విధంగా ఉండే వాళ్ళమా? ఎంత గందరగోళంలో పడిపోయేవాళ్ళం! కేవలం ఈ రాజ్యంలోనే కాదు-దేశమంతటా అలజడి రేగింది. మరోసారి నీకు నా కృతజ్ఞతలు" అన్నాడు రెసిడెంట్.
"మీ పొగడ్తలకు నేను అర్హురాలను కాదు. మీ మంచితనమే మీచేత అలా మాట్లాడిస్తోంది."
"గుడ్‌నైట్" చెప్పకుండానే సీత చరచర నడుస్తూ వెళ్ళిపోయింది.
గదిముందు ఒక నౌకరు ఎదురై ఆమెకు ఒక కవరు అందించాడు.
ఆమె అందుకున్నది.
ఎవరో కృతజ్ఞతలు తెలిపి ఉంటారు! అనుకొంటూ గదిలోకి వెళ్ళింది.
కవరు విప్పింది.
అందులో చిన్న కాగితం ముక్క ఉన్నది. అది నలిగిపోయిన కాగితం ముక్క.
(సశేషం)

ఉత్తరాళ్ల కథలు

పెమ్మరాజు సంధ్యారాణి


(కథా మాలిక-3)

విజయవాడ
1- 2- 84

నాన్నగారికి-

మీరు రాసిన వుత్తరం అందింది. కానీ ఇప్పుడు నా ఆర్థిక పరిస్థితి అంత బాగాలేదు అందుకనే మీరు ఇబ్బందిలో వున్నారని రాసినా ఆదుకోలేక పోతున్నాను. మీరు ఉత్తరం రాయడం వారం ఆలస్యమైతే నాదగ్గరనుంచే మీకు అటువంటి ఉత్తరం అంది వుండేది. వేరేగా భావించ వద్దని కోరుతూ-

మీ కుమారుడు



విజయవాడ

1-2-84

డియర్ శ్రీమతి-

నీ అంచనా సెంట్ పర్సెంట్ కరెక్ట్! ఇది మాకు బోనస్ వచ్చేనెల అని మా నాన్నగారికి కూడా తెలుసు. ఆయన అవసరం, అర్జంటుగా పంపమంటూ రాసారు. నువ్వు పుట్టింటికి వెళుతూ మరీ మరీ చెప్పినట్టు నేనే చాలా ఇబ్బందుల్లో వున్నా, నావల్లకాదు అంటూ ఇవాళే ఆయనకి రాస్తున్నాను. బోనస్ మొత్తాన్ని త్వరలోనే నీకు పంపుతాను. ఏం చేసుకుంటావో నీ ఇష్టం. త్వరలోనే నీ దగ్గరనుంచి శుభ వార్త వస్తుందని ఆశిస్తూ-

నీ బ్రహ్మం,

రాజమండ్రి

3-2-84

చిరంజీవి బ్రహ్మాన్ని ఆశీర్వదించి-

నువ్వు రాసిన వుత్తరం అందింది. కానీ అది నాకు రాసింది కాదు, బహుశా ఒకేసారి నాకూ మీ ఆవిడకీ కూడా ఉత్తరాలు రాసుంటావు. కాని పొరపాటున ఒకళ్ళ వుత్తరం మరొకరికి పంపావు. ఇదీ ఒకందుకు మంచిదే! మీ అభిప్రాయాలు నాకు పూర్తిగా తెలిసాయి. ఇకముందు మీకు నానుంచి ఎటువంటి ఆబ్లిగేషన్ వుండదని హామీ ఇస్తూ

మీ తండ్రి

సుందర రామయ్య.

వింత

మంచులో ముంచిన పూల రెమ్మని
చెంపకు ఆనిస్తే కలిగిన పులకింత
మనసులో విచ్చుకున్న పాలపుంత!
పరమాణు చలనంలో రేగిన ప్రజ్వలింత!

సౌభాగ్య



సూపర్ రిన్
చిమ్ముతూన్న మరింత తెల్లదనం
దీనికి సరిపడే డిటర్జంట్ బిళ్ళ మరొకటి లేదు.

సూపర్ రిన్ తెల్లదనం
మిరుమిట్లు గొల్పుతుంది:
దగ్గరగా వచ్చి చూడండిక.
ఆకర్షణీయమైన, కొత్త ర్యాపర్,
మరి దాంతోబాటే తాజాదనం
చిందే సరికొత్త సువాసన!



హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి


మీరేమంటారు?

మాలతీచందూర్

జ్యోతిలో క్రొత్తగానిర్వహించే ఈశీర్షిక చదివాను.ఇది పాఠకులకు పదును పెట్టేటు వంటిదే! ఎందుకంటే, చలం సాహిత్యం అనేక వాద, వివాదాలకు గురి అయింది కాబట్టి. చలం సాహిత్యాన్ని నేను ఇష్ట పడతాను.అఫ్‌కోర్స్,ఆయనసాహిత్యంలో లోపాలు కూడా వున్నాయి. సమాజంలో పేరుకుపోయిన అవలక్షణాలను, కుహనా సంస్కారాలలో, మిథ్యా గౌరవాలలో, కృత్రిమపు విలువలలో, ద్వంద్వ నీతులలో, హిపోక్రసీ ప్రదర్శించే నేటి సమాజపు అసలు స్వరూపాన్ని బయట పెట్టాడు చలం. ఆలోచనలలోను, భావాల లోను, ఆచరణలోను వాస్తవం కనిపించ నీయని ఈ బూటకపు మనిషిని మరమ్మత్తు చేయాదలిచాడు చలం. అయితే ఆ ప్రయత్నంలో కొన్ని పొరపాట్లు కూడా దొర్లి యుండవచ్చు.

ఇక "మైదానం" విషయాకొస్తే ఈ నవలద్వారా చలం చెప్పదలచుకున్న విషయం-ఒక స్త్రీకి ఒక పురుషుడు-ఒక పురుషునికి ఒక స్త్రీ ఉండటమే వాంఛనీయమని, వారి ప్రేమలో స్నేహంలో, ఆరాధనలో, నిజాయితీ లోపించకూడదు. అలాంటి మానసిక స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఈ వివాహ వ్యవస్థలో లేనప్పుడు దానిని ధిక్కరించటానికి ఎంతమాత్రమూ వెనుకంజ వెయకూడదు. నిజంగా, నిర్భయంగా, స్వేచ్ఛగా సంతోషగా ఉండ గలిగే విధంగా స్త్రీ పురుషుల సంబంధాలు ఉండాలని చలం కోరాడు.

"మైదానం"లో మీరు చెప్పిన మొదటి పాయింట్‌లో చలం-వివాహ వ్యవస్థలోని బూటకపు నీతులను మూర్ఖ సాంప్రదాయాలను మనకు ప్రత్యక్ష పరుస్తాడు. రాజేశ్వరి తనకు ఇష్టంకాని భర్తను, యాంత్రికమైన, నరకప్రాయమైన వివాహ బంధాన్ని ఛేదించుకొని, తనకు ఆనందం కలిగించే, స్వేచ్ఛగా ఉండ గలిగే సంతోషకరమైన జీవితాన్ని అందు కొన్నది. అంటే ఈవ్యవస్థలోని కుళ్ళును ఎత్తి చూపుతూ అభివృద్ధికరమైన మార్పును కోరుతూ ముందడుగు వేయటమే! ఈ వ్యవస్థను ధిక్కరించటం అంటే, అది ఈ వ్యవస్థలోని లోపకారణమే! నిజంగా వివాహంలో స్వేచ్ఛ వుండాలంటే పెట్టుబడిదారీ విధాము, దాని సంబంధంగా ఏర్పడ్డ ఆస్తి సంబంధాలూ రద్దయిపోవాలి. (ఏంగెల్సు చెప్పినట్టు) ధనంకోగాని, సామాజిక అధికారతోగాని కాకండా నిజమైన ప్రేమతో పురుషుడు స్త్రీని ప్రేమించ గలిగిననాడు, ఆర్థిక సంబంధాలు తొలగిపోయి నిజమైన ప్రేమ స్త్రీ పురుషుల మధ్య ఏర్పడుతుంది.



DARING
DASHING
DYNAMIC
HERO
చిరంజీవి
నటించిన
గీతా ఆర్ట్స్
అల్లు రామలింగయ్య
సమర్పించు
విజయబాపినీడు
అల్లు అరవింద్
లక్ష్మీ ఫిలింస్
AKSHMI PUBS

ఇక రెండో పాయింటులో స్త్రీగాని పురుషుడు గాని తాను ప్రేమించిన వ్యక్తిని మరొకరు పొందటం ఎంతమాత్రం సహించలేని విషయం. అయితే కొన్ని పరిస్థితులలో ఆ ప్రేమ మరింత గాఢతరం అయినప్పుడు, ఆ వ్యక్తి కొరకు (ప్రేమకొరకు) కొంత త్యాగం చెయ్యటానికి కూడా సిద్ధపడటం జరుగుతుంది. అదే జరిగింది ఇక్కడ అమీర్ విషయంలో రాజేశ్వరి ప్రవర్తించిన విధము.

మూడో భాగంలో... స్త్రీకి మాతృత్వం అనేది ప్రకృతి ప్రసాదించిన వరము. బిడ్డకు జన్మనిచ్చి, ఆ బిడ్డపై ప్రేమానురాగాలు చూపడం చాలా ప్రకృతి సహజమైన విషయం. వివాహ వ్యవస్థ పటిష్టంగా లేక, స్త్రీ పురుష సంబంధాలు విశృంఖలంగా ఉన్నప్పుడు కూడా స్త్రీ మాతృత్వాన్ని కాదనలేదు. అలాంటప్పుడు వివాహ వ్యవస్థ, కుటుంబ వ్యవస్థ పటిష్టంగా వున్న నేటి సమాజంలో ఎంతటి స్వేచ్ఛ కోరే స్త్రీ అయినా మాతృత్వాన్ని వదులుకోదు. అలా అమీర్‌లా గర్భ విచ్ఛిత్తి చేసుకోమని ఎంతగా ప్రేమించే భర్త అయినా కోరటం అసమంజసం. అలా రాజేశ్వరి ప్రవర్తించటం కూడా సమర్థించలేము.

నాలుగో భాగంలో స్త్రీ మనస్తత్వ చిత్రణ బాగా చూపారు చలంగారు. రాజేశ్వరి అమీర్‌ను, మీరాను సమానంగా ప్రేమించడం స్త్రీ లక్షణం. కాని రాజేశ్వరి తన సొంతం కావాలని మీరా, అమీర్‌లు భావించటం పురుష లక్షణం.

పి. రాజ్యలక్ష్మి
గుంటూరు-4



అట్లూరి దుర్గాప్రసాద్ M.com.,
శ్రీ వెంకటదుర్గా
ఈ చదువులు మాకొద్దు
GOLD MEDAL
1974
వేజెళ్ళ సత్యనారాయణ
నిర్మాత: అట్లూరి వెంకటేశ్వరరావు B.Tech.,
ధనేకుల ప్రసాదరావు
అట్లూరి రామారావు
BALAJI.S.
VEEKAY
నవయుగపిక్చర్సు



చలంగారి రచనలు అన్నీ చదవకున్నా, నేను కొన్ని చదివాను అని చెప్పగలను. ఆ రోజుల్లోనేకాదు. ఈ రోజుల్లో కూడా చలంగారి పుస్తకాలను చదువుతున్న స్త్రీలను 'ఓహో' అన్నట్లుగా చూస్తున్న పురుషులను నేను ఎరుగుదును, ఆయన జీవితంలో అందరికీ దూరంగా విడిగా ఏటి దగ్గర తోటలో నివసించి, ఆయన అనుభవించిన ఏకాంతం అంతా రాజేశ్వరి పాత్రలో చిత్రించినట్లు అనిపిస్తుంది. తనకు ఇష్టమైన వ్యక్తితో తనకు నచ్చిన ప్రదేశానికి వెళ్ళటానికి ఈ సమాజం పెట్టిన పేరు 'లేచిపోవటమే' కదా! అమీర్ కావాలనుకొన్న వ్యక్తి దగ్గరకు రాజేశ్వరి తనే తీసికెళ్ళింది, ఆతడు తృప్తి చెందినపుడు [illegible] సంతోషించింది. ఆఖరుకు గర్భవిచ్ఛిన్నమపుడు కూడా అతని తృప్తిలోనే, ఆమె ఎక్కువ సంతోషపడింది. అటువంటప్పుడు మరి మీరాని రాజేశ్వరి ప్రేమించినపుడు అమీర్‌కు కోపం రావలసిన అవసరంలేదు. పైగా ఆ సమయంలో నేను తురక బిడ్డను అనటం ప్రేమలో జాతిని తీసుకొని రావటమెందుకో తేలికగా అనిపిస్తుంది. ప్రేమ అనేది ఒక దివ్యమైన అనుభూతి, తీయటి బాధల కలయిక. దానిలో వుండే రసికతను [illegible] చలంగారు ఎక్కువగా చిత్రించారు. కాని చలంగారి రచనల్లో 'మైదానం' గొప్పది అనలేము. ఆయన ప్రతి రచనా స్త్రీలకోసం, హృదయాన్ని విప్పి చెప్పుకొని వచ్చిందా అనిపిస్తుంది.

సి. హెచ్. కిరణ్మయి
గొల్లపూడి

జ్యోతి

ఉతుకులో ఎంతో జాగ్రత్త...
అది సన్‌లైట్ సున్నితమైన తీరు.





శుద్ధమైన సన్‌లైట్, మీ బట్టల్ని ఎంతో
సున్నితమైన తీరులో ఉతుకుతుంది....అది కూడా
మీ చేతులకు హాని కలిగించకుండా. సన్‌లైట్‌తో
మీ తెల్ల బట్టలూ, రంగు బట్టలూ మరింత
కాంతివంతంగా, మీరు గర్వించేలా తయారౌతాయి.

బట్టలెంతో సురక్షితం,
అది సన్‌లైట్ ఉతుకులోని అద్భుతం.

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

LINTAS SUN 7 1811 B.

రాజేశ్వరి అమీర్, మీరాలనుజీవితంలో సమాన స్థాయిలో పంచుకోవాలనుకోవ డం సంభవమే! కాని చాలా మందికి ఇది సాధ్యం కాదు. ఎందుకంటే మన సమాజం ఎంత ఎదిగినా ఇద్దరితో ఒక ఆతదాన్ని ఉండనివ్వదు. అ౯ నేరం. ఈ కుళ్ళు సమాజం దృష్టిలో. (1) ఎదుటివారి స్వేచ్ఛని, తిరుగుబాటుని ఆమోదించక పోవడానికి కారణం, సంకుచిత మ స్తత్వమే- ముఖ్యంగా పురుషులలో ఇది కనిపిస్తుంది. (2) అదే విధంగా స్త్రీకి కూని స్వాతంత్ర్యం వచ్చిందంటే, కుటుంబ వ్యవస్థ తద్వారా ఈ సమాజం దెబ్బతింటుందని భయం అందుకేనేమో ఆడదికన్నె త్తి చూస్తే పౌర పాటు. అదేమగాడు చెయ్యేసిచూపినా అది తప్పకాదా! నాకు రాజేశ్వరి అంటే ఇష్టం. (నాదికూడా అలాంటి మనస్తత్వ మేమో) ఏస్త్రీ అయినా తనపై అధి కంగా ప్రేమ చూపగల వాళ్ళ దగ్గిరే ఉండగల్గుతు ది. కానీ అవసరానికి వాడు కొనే ఆటబొమ్మగా చూస్తే, వాడు మొగు డయినా సహించదు. కలకాలం కాకిలా కన్నా, హంసలా ఆర్నెల్లు బ్రతకడం మంచిది, అం.. వాసిసగా మొగుడి దగ్గర ఉండి చాకిరీ చేస్తూ పతివ్రతా శిరోమణి అ పిచుకొనే కన్నా, మన సున్న వ్యక్తితో 'లేచిపోయింది' అని- అనిపించుకోవడం-మిన్న-అని నా అభి ప్రాయం...పోతే అమీర్ ప్రేమమూర్తే. కాని తను వేరేదానితో ఉన్నపుడు రాజే శ్వరి అభ్యంతరం పెట్టలేదు సరిగదా, తనే దాన్ని తీసుకొచ్చి అప్పచెప్పింది- అంటే ఎంత త్యాగం చేసిందో కదా! అది గుర్తించకపోగా, నువ్వు మీరాతో ఉంటే నేను చూడలేను. నేను తురక బిడ్డను అన డం బాగాలేదు. అంటే అప్పుడూ ఇప్పుడూ, ఎప్పుడూ మగవాళ్ళు స్వార్థ పరులే అన్నమాట. మగాళ్ళకి ఒక నీతి, ఆడవాళ్ళకి ఒక నీతి ఎప్పుడూ ఉండే వన్నమాట. అందువల్లే అమీర్ అంటే ఒక విధమైన అసహ్యం ఏర్పడింది. ఎప్పుడూ కూడా స్త్రీలు త్యాగానికి ప్రతి రూపం అయితే, పురుషులు స్వార్థానికి అహంకారానికి ప్రతీకలు.

డి. యస్. కె.

Edited & Published by V. Leelavathy Raghavaiah at 1-8-519/11 Chikkadapalli, Hyd-20. & Printed by P. Ramakrishna at Raghava Printers 1-8-4/1/1, Chikkadapalli, Hyderabad-20.


LUX
PINK
"చూపుల్ని కట్టేసే సొగసైన రూపం...
లక్స్ కొత్త రూపం!"
—పూర్ణిమా జయరాం
"అలా, అలా చూస్తూనే ఉండి
పోవాలనిపించేదీ కొత్త రూపం.
లక్స్ కొత్త రూపంలోని ఆకర్షణ
అలాటిది మరి! నా చర్మ
సౌందర్యాన్ని కళకళలాడే
అందాలతో అన్నివేళలా
మృదువుగా ఉంచుతుంది
లక్స్! నా లక్స్!"
Poornima
శుద్ధమైన, సౌమ్యమైన లక్స్—
హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్
HTB-HLL-9270

JYOTI MAY 1984

Regd. No. H/S 73

